ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 124 పేజీలు: 12 వెల: 6.50

ఎన్నికల విధుల్లో 33 మంది సిబ్బంది మృతి 5లో

జాబిల్లికి ఆవలివైపు చాంగే-6 ల్యాండింగ్

# కౌంటింగ్‌లో అంతా అప్రమత్తం

ఎన్నికల ఫలితాలు త్వరితగతిన విడుదలకు చర్యలు

పటిష్టంగా మూడంచెల భద్రత

మార్గదర్శకాలకు అనుగుణంగానే పోస్టల్ బ్యాలట్ లెక్కింపు

- సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ నెల 4వ తేదిన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు, ఖచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారిగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లపై పోలీసు కమీషనర్లు,జిల్లా ఎస్పీలతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ఆదివారం తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు. ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపుకు. ఇవిఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వాహణ, రౌండ్ల వారిగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు పూర్తయిన తదుపరి ఇవిఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన.స్టేట్యూటరీ నివేదిక, రౌండ్ వైస్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. ఈ నెల8వ తేదీలోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానం,మూడు అంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు తదితరంశాలపై సిఇఒ ముఖేష్‌కుమార్ చర్చించారు.

పోలీసు కమీషనర్లు, జిల్లా ఎస్పీలను పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తం చేసామన్నారు. లెక్కింపు రోజున ఎటువంటి హింసాత్మక ఘటనలకు ఆస్కారం లేకుండా ఇప్పటికే ఆయా సున్నిత,అతి సున్నిత ప్రాంతాల్లో పోలీసులు బలగాలు దించామన్నారు.అల్లర్లు జరిగే అవకాశాలున్న చోట సాయుధ బలగాలుంటాయన్నారు.ఈ అంశంలో ఎటు వంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లు,మిగిలిన మూడు నియోజకవర్గాల్లో 25కు పైగా రౌండ్లులో ఓట్ల లెక్కింను ఉంటుందని మీనా తెలిపారు. 111 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు మిగతా మూడు నియోజకవర్గాల్లో సాయంత్రం 6గంటల్లోపు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ప్రతి అరగంటకు ఒక రౌండ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 10గంటల కల్లా ఫలితాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు.ఆ వెంటనే ఆ రౌండు ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

తొలుత సైనిక దళాల్లో పనిచేసే సర్వీసు ఓటర్లుకు సంబంధించిన ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలట్ సిస్టమ్‌లో వచ్చిన ఓట్లును లెక్కించి ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లోని ఓట్లును లెక్కిస్తారన్నారు.ఆ లెక్కింపునకు అర్ధగంట కంటే ఎక్కువ సమయం పడితే ఓ వైపు వాటిని లెక్కిస్తునే 8.30 గంటలకు ఇవిఎంలు లెక్కింపు ప్రారంభిస్తారు.ఓట్ల లెక్కింపు విధానంపై కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్ధులకు ముందుగానే అవగాహన కలిగిస్తామన్నారు. కౌంటింగ్ >>2



ఆదివారం విశాఖలో కురిసిన భారీ వర్షానికి కారుపై విరిగిపడిన వృక్షం

# ముంచెత్తిన వాన

## రాష్ట్రంలోకి ప్రవేశించిన నైరుతి పవనాలు

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపిలో నైరుతి పవనాలు ప్రవేశించాయి. వాతావరణశాఖ ప్రకటించినట్లుగా నైరుతి పవనాలు రాయలసీమ మీదుగా ఏపిలో ప్రవేశించాయి. మరో మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ అభిప్రాయపడ్డా ఆదివారం ఇవి రాయలసీమ మీదుగా ఏపిలో ప్రవేశించాయి. ఇప్పటికే నైరుతి పవనాలు కేరళలో ప్రవేశించాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ(ఏపీఎస్డీఎంఏ) ఎండి రోణంకి కూర్మనాథ్ ఈ ఉదయం తెలిపారు. మన రాష్ట్రంలోకి ఇవి వేగంగా ముందుగానే ఇవి వచ్చేసాయని వివరించారు.రాయలసీమలో ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలరీతిలో ఉన్నందున అటుగా ముందుగా ప్రవేశం >>2



ఆదివారం తీహార్ జైలుకు వెళ్లేముందు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న కేజ్రీవాల్

# తీహార్ జైలులో లొంగిపోయిన కేజ్రీవాల్

## ముగిసిన బెయిలు

## 5 దాకా జ్యుడీషియల్ కస్టడీలోనే


**న్యూఢిల్లీ, జూన్ 2:** ఎన్నికల ప్రచారానికి సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ముగియడంతో ఆదివారం తీహార్‌జైలులో లొంగిపోతానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్ల డించినట్లుగాన ఆయన మధ్యాహ్నం >>2

# అరుణాచల్‌లో బిజెపి తొలిగెలుపు

## సిక్కింలో ఎస్కేఎంకు భారీ మెజారిటీ



**న్యూఢిల్లీ, జూన్ 2:** ఈశాన్యరాష్ట్రాలనుంచే బిజెపి హవా ప్రారంభం అయింది. అత్యంత కీలక సరిహద్దు రాష్ట్రం అయిన అరుణాచల్‌ప్రదేశ్‌లో బిజెపి అతిపెద్దపార్టీగా అవతరించింది. మొత్తం 60 స్థానాలకుగాను నామినేషన్లముగింపు తర్వాతనే పదిసీట్లు పోటీలేకుండా గెలుచుకుంది. ఇపుడు 46 స్థానాలను గెలుచుకోగలిగింది. ఇక మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా పార్టీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఐదుస్థానాల్లో విజయం సాధించింది. అలాగే సిక్కింలో కూడా ప్రస్తుత ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తోంది. సిక్కిం క్రాంతికారి మోర్చా తిరిగి అధికారం చేపడుతోంది. మొత్తం 32 స్థానాల్లో 31 సీట్లు కైవసంచేసుకుంది. విపక్షంలోని సిక్కిమ్ డెమొక్రటిక్‌ఫ్రంట్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. విపక్ష నేత సుదీర్ఘకాలంపాటు సిక్కిం సీఎంగా పనిచేసిన పవన్ చామ్లింగ్ పోటీచేసిన రెండు స్థానాల్లోను పరాజయం పాలయ్యారు. సిక్కింలో ప్రస్తుత ముఖ్యమంత్రి >>2



# కూటమికి అఖండ విజయం



## కౌంటింగ్‌లో 3 పార్టీల నేతలు సమన్వయంతో ఉండాలి

## డిక్లరేషన్ తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ నుంచి బయటకు రావాలి

## సూచనలు ఇచ్చిన పురందేశ్వరి, అరుణ్ సింగ్, నాదెండ్ల తదితరులు

**అమరావతి, జూన్2, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల ఫలితాల్లో 'కూటమి' తిరుగులేని విజయం సాధిస్తుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారని అన్నారు. 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులతో చంద్రబాబు ఆదివారం జూమ్ కాల్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు పలు సూచనలు చేశారు. 'ఎగ్జిట్ పోల్స్' అన్నీ 'కూటమి' విజయం వైపే మొగ్గు చూపించాయని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని అన్నారు. ఓటమి భయంతో కౌంటింగ్‌పై వైఎస్సార్సీ అర్ధం లేని ఆరోపణలు చేస్తోందని అన్నారు. తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టిందన్నారు.

**ఇసి ఆదేశాలపై కోర్టుకు వెళ్లి వైఎస్సార్సీ హంగామా:** పోస్టల్ బ్యాలట్ డిక్లరేషన్‌పై ఇసి ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టు వెళ్లి హంగామా చేయాలని చూశారని చంద్రబాబు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజు కూడ అనేక అక్రమాలు,దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు.

'కూటమి' ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, అధికారులు నిబంధలను పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పనిచేయాలని అన్నారు. ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చేవరకూ ఎవరూ అశ్రద్ధ వహించొద్దని తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఏజెంట్ కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలని సూచించారు. ఆర్వో వద్ద డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ గది నుంచి బయటకు రావాలని తెలిపారు.

**రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న ఎన్డీయే: అరుణ్‌సింగ్**

బిజెపి జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ మాట్లాడుతూ, ఎపిలో ఎన్డీయేకు 21 వరకు ఎంపి సీట్లు వచ్చే అవకాశం ఉందని, ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడైందని తెలిపారు. రాష్ట్రంలోనూ 53శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని అన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడగాలని సూచించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైఎస్సార్సీ ,. కౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణలకు దిగే అవకాశం ఉందని, ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# పోస్టల్ బ్యాలట్ ఓట్లు ఎటువైపు?



## మార్గదర్శకాలపై సుప్రీంను ఆశ్రయించిన వైకాంగ్రెస్

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎగ్జిట్ పోల్ పర్వం ముగిసింది.అధికార పార్టీకి,ఎన్డీఏ కూటమికి ఆయా అంచనా సంస్థలు సమాంతరంగా గెలుపుపై తమ దీమాను కలిగించాయి.కచ్చితంగా రేపు ఉదయం 8గంటలకు ఓట్లు లెక్కింపు జరుగుతున్న దశలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఓటర్లు ఎటు మొగ్గు చూపిస్తారనే అంశంపై కీలక చర్చ జరుగుతుంది.అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పోస్టల్ బ్యాలట్ తమకు అనుకూలత ఉంటుందనే దీమాతో ఉన్నా,ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసారనే కథనాలను అనుసరించి ఈ ఓట్లు అధికంగా తమకే పడతాయని ఏన్డీఏ కూటమి పూర్తి నమ్మకంతో ఉంది.ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలట్‌కు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి సంతకం ఉంటే,చాలు ఆయన హోదాను, ఇతర వివరాలను తెలిపే సిల్/స్టాంప్ లేక పోయిన ఆ ఓటు చెల్లుబాటు అవుతుందని తెలిపింది.దీనిపై వైకాంగ్రెస్‌పార్టీ ఎపి హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఎన్నికల కమిషన్ నిబంధనలు వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని శనివారం రాత్రిసమయంలో తెల్చి చెప్పింది. దీనిపై వైకాంగ్రెస్ సుప్రీంను ఆశ్రయించింది.

అక్కడ ఈ కేసుపై ఎటువంటి తీర్పు ఉంటుందనే అంశాన్ని పక్కనపెడితే,ఆదివారం ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ పోస్టల్ బ్యాలట్‌కు తామిచ్చిన అంటే కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అమలవుతాయని స్పష్టం, ఈ క్రమంలో పోస్టల్ ఓట్లు ఎన్ని పోల్ అయ్యాయనేది గమనిస్తే ఉపాధ్యాయులు 1.60లక్షలు, పోలీసులు 1.30లక్షలు, రెవెన్యూ అధికారులు 60,000, పోలీసులు, ఇతరులు 1,30లక్షలు, సచివాలయ ఉద్యోగులు 50,000, ఇతర శాఖ ఉద్యోగులు 44,216 మందితోకలిపి మొత్తం పోస్టల్ బ్యాలట్‌లు ఉన్నట్లు సమాచారం. ఇవి మొత్తం పోస్టల్ బ్యాలట్లు 4,44,216 మంది పోస్టల్ బ్యాలట్ కోసం నమోదులో చేసుకున్నారు.వీరు కాక అదనపు పోస్టల్ బ్యాలట్ (ఇతరరాష్ట్రాలవిధుల్లో వుండి ఓటు హక్కును నిర్దేశితపద్ధతి వినియోగించుకున్నవారు). హోం ఓటింగ్ వివరాలును అనుసరించి వృద్దులు 13,1755 మంది, ఎమర్జెనీ కార్మికులు 27,100 మంది, వికలాంగులు 12,718 మంది,సర్వీస్ ఓటర్లు 41,398 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి దాఖలు చేసుకున్నారు.

మొత్తంగా 5.9లక్షలుమంది పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించే దిశలో ముందుకు వచ్చారు. వీరంతా దాదాపు ఓటు హక్కు విని యోగించుకుంటారని భావించినా, లభించిన సమాచారం మేరకు మాత్రమే 3.50లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నా దిశలో ఎటు మొగ్గు చూపారన్నదే ఇప్పుడు ప్రశ్న!.వైకాంగ్రెస్ ఈ పోలైన ఓట్లు సచివాలయం, ఇతర శాఖల ఉద్యోగులు తమకు అనుకూలరీతిలో ఓటు వేసారనే దిశలో ఉంది.అయితే ఉద్యోగులు దాదాపు వార్‌వన్‌సైడ్ అన్న దిశలో తమకే ఓటు వేసారని ఎన్డీఏకూటమి పక్షాలు దీమాతో ఉన్నారు.

# టెన్షన్.. టెన్షన్..



## ఇక కొన్ని గంటల్లోనే..

## నరాలు తెగే ఉత్కంఠ

## రేపటి కౌంటింగ్‌పైనే అందరి దృష్టి

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశవ్యాప్తంగా ఇపుడు అందరినోటా జరుగుతున్న చర్చ ఒక్కటే. అబ్‌కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదం వాస్తవరూపంలోకి వస్తుందా లేక విపక్ష కూటమికి సీట్లు కట్టబెడతారా అన్నదే తీవ్రస్థాయిలో నడుస్తున్న చర్చ. మరో 24 గంటల్లో ఫలితాల వెల్లడికి కసరత్తులు ముమ్మరం అయ్యాయి. ఉదయం నుంచి రాత్రి చివరిస్థానం ప్రకటించేంతవరకూ అటు రాజకీయ పార్టీల నాయకులు, ఇటు విభిన్న రంగాలప్రముఖులు, స్టాక్ మార్కెట్లట్రేడర్లు, ఇన్వెస్టర్లు అందరూ కూడా ఎంతో ఉత్కంఠగాచూసే రోజు రానే వచ్చేసింది. నాల్గవ తేదీ ఉదయంనుంచి వెలువడే ఫలితాలపైనే ఇపుడు అందరి దృష్టిపడింది. ఇప్పటికే ఎగ్జిట్‌పోల్స్‌లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి ఖచ్చితమైన మెజార్టీతో వస్తోందని అన్ని సర్వేలు తేల్చిచెప్పాయి. కనీసం 365 స్థానాలకుపైబడి గెలుస్తుందని కొన్ని చెపుతుంటే మరికొన్ని సంస్థలు 398 స్థానాలు అలా కాకుండా 400కిపైబడి ఎన్డీయే కూటమి గెలుస్తుందన్న అంచనాలు పెరిగిపోయాయి.

విపక్ష కూటమి సైతం తమకు 295 స్థానాలు వస్తాయని అంచనావేసింది. ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి బలమైన మద్దతు ఉండటంతో అక్కడే స్థానాలు ఎక్కువ గెలుచుకుం టుందన్న విశ్వాసంతో ఆపార్టీ ఉంది. దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెట్టిన బిజెపి ఈసారి దక్షిణా దిలో కూడా అడుగుపెడుతున్నట్లు సంకేతాలిచ్చింది. అదేవిధంగా నువ్వానేనా అన్నట్లుగా జరిగిన పోటీలో పశ్చిమబెంగాల్‌కూడా ఒకటి. ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాలు ఫోకస్ పెంచిన రాష్ట్రాల్లో బిజెపి పరంగా తెలంగాణ, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు ఎక్కువగా ఉన్నాయి. ఈరాష్ట్రాల్లోనే మోడీ, అమిత్‌షాలు విస్తృతంగా పర్యటించి ప్రచారంచేసారు. అనుకున్నట్లుగానే ఈ రాష్ట్రాల్లో బిజెపి తన బలం పెంచుకోబోతోందని సర్వేలు కూడా వెల్లడించాయి. >>2



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్

# పల్నాడు జిల్లాలో ప్రత్యేక భద్రత

## ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించిన కలెక్టర్

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు తెలిపారు. ఆదివారం జిల్లా ఎన్నికల అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు 4వ తేదీ 6 గంటలకల్లా >>2



# జాతీయ హదారిపై టోల్ ఫీ పెంపు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో జాతీయ రహదారులపై టోల్ ఫీలు భారీగా పెంచారు. సోమవారం ఉదయం తొలిగంట నుంచి టోల్‌రుసుములు పెరిగాయి. విజయవాడ-హైదారాబాద్ 65వ జాతీయ రహదారిపై కీసర (నందిగామ), చిల్లకల్లు. పంతంగి, కొర్లపహడ్ దగ్గర టోల్‌ప్లాజాలున్నాయి. కార్లు,జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.అయిదు,రెండు వైపుల ప్రయాణానికి రూ.10, తేలికపాటి వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరు వైపుల ప్రయాణానికి కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ. 25,ఇరు వైపులా కలిపి రూ.35,భారీ రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపుల కలిపి రూ.50 వరకు పెంచారు. 24గంటల లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు రుసుములో 25శాతం రాయితీ ఉంటుంది.ఈ విధానం కీసరటోల్‌ప్లాజా దగ్గర అమలులో లేదు. ఆయా టోల్ ప్లాజాల పరిధిలో స్థానికులకు నెలవారిపాస్‌లు అమలులో ఉంటే వాటి రుసుము రూ.330నుంచి రూ.340లకుపెంచారు. విజయవాడ -గుంటూరు.విజయవాడ- విశాఖ జాతీయ రహదారుల పరిధిలోని అన్ని టోల్‌ప్లాజ్‌ల వద్ద వాహనాలకు అమలులో ఉన్న టోల్ రుసుములు నేటి నుంచి పెరిగాయి.ప్రతి ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు పెంచుతున్నారు.ఈ ఏడాది ఎన్నికల జరుగుతున్న క్రమంలో టోల్‌రుసుము పెంచొద్దని ఎన్నికల సంఘం ఆదేశించింది.

03-6pg2exHMNWJQE.qxd:03-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1





ఆదివారం విశాఖలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రోడ్లు

## ముంచెత్తిన వాన

>> చాయన్నారు. కోస్తాంధ్ర జిల్లాల్లో ఈ ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. నేటి నుంచి చిత్తూరు, కడప, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, నంద్యాల, కడప, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. విజయనగరం, నెల్లూరు, శ్రీకాకుళం ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, పల్నాడు, పార్వతీపురం మన్యం, బాపట్ల, విశాఖ గుంటూరు, అనకాపల్లి, ఎన్టీఆర్, కాకినాడ, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఏపీలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ముసురు వాతావరణం నెలకొని ఉంది. ఇదే సమయంలో తీవ్ర ఉక్కపోత ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విశాఖలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఈ భారీవర్షం కురిసింది. వాన సామాన్యజీవనంపై తీవ్ర ప్రభావం చూపించింది. విజయవాడ నగర శివారు గ్రామాలు, పలు పట్టణాల్లో ఓ మోస్తరు వానలు పడ్డాయి. వానల నేపథ్యంలో చల్లటి వాతావరణానికి తోడు ఉక్కపోత కొనసాగడం విచిత్రమైన పరిస్థితిగా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితికి తెరదించుతూ నేటి సాయంత్రం పలు ప్రాంతాల్లో కుంభవృష్టి కురిసింది. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో 53.7 మి.మీలు కోనసీమలోని ముమ్మిడివరంలో 47.7 మిమీ, చిత్తూరుజిల్లా పుంగనూరులో 33మిమీ, కాకినాడజిల్లా గండేపల్లిలో 23.22 మిమీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అనంత గిరిలో 22మిమీలు, కాకినాడ జిల్లా పెద్దపురంలో 20.2 మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

# అంతా అప్రమత్తం

>> కేంద్రంలోకి అభ్యర్థులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సమస్యాత్మక జిల్లాల్లో లెక్కింపు రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. అక్కడ ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తామన్నారు. పోలింగ్ అనంతరం హింసాత్మక ఘటనలు జరిగిన జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో రాష్ట్ర డిజీపితో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించామన్నారు. ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఓటింగ్ సరళి, లెక్కింపు ప్రక్రియను అనుసరించి తుది ఫలితాలు కౌంటింగ్ రోజున రాత్రి 8-9గంటల సమయ విడుదల కావొచ్చునని వివరించారు. ఓట్లు లెక్కింపు కేంద్రాలు చాలా దూరంగా ఆయా పార్టీల అభిమానులు కార్య కర్తలను ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు అప్డేట్ సమాచారం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. ఓట్ల లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆ తదుపరి ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కింపు జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపుకు సుశిక్షతులైన సిబ్బందిని నియమించుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓట్లు లెక్కింపు ఎంపిక అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతించకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇవిఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. కౌంటింగ్ దృష్ట్యా జూన్ నెల 3,4,5 తేదిలలో మద్య విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన రీతిలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. బ్యాలెట్‌పై అటెస్టేషన్ అధికారి సంతకాన్ని పరిగణనలోకి తీసుకుంటామన్నారు, హైకోర్టు ఈ విషయంలో స్పష్టతను ఇచ్చిందన్నారు.



ఆదివారం మాచర్లలో ఆక్టోపస్ బలగాలు ప్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

# పటిష్ట బందోబస్తులో మాచర్ల

### దుకాణాలు మూసివేత, ప్రత్యేక బలగాలు మొహరింపు

**మాచర్ల, జూన్ 2 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్, తదుపరి రోజున జరిగిన హింసాత్మక సంఘటనలు పునరావృతం కాకూడదని ఉన్నతాధికారులు మాచర్లలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణానికి ఆక్టోపస్ బలగాలను దింపి ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. వజ్ర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సరైన కారణం లేకుంటే ఆ వాహనాలను వెనక్కు పంపుతున్నారు. పట్టణంలో 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉందని మైక్ అనౌన్స్‌మెంట్ చేస్తున్నారు. దుకాణాలను మూసివేయించారు. ప్రజలు గుంపులుగా ఉండకుండా చేస్తున్నారు. నిత్యావసరాలైన పాలు, కూరగాయల దుకాణాలను ఉదయం 9 గంటల వరకు ఉంచారు. దుకాణాలన్నీ మూతపడడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బలగాలు మోహరించాయి. కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట చర్యలను తీసుకుంటున్నారు.

## టెన్షన్.. టెన్షన్..

>> సర్వేల్లో ఫలితాలు ఎలా ఉన్నా వాస్తవ రూపంలో వస్తేనే వాటికి సార్థకత ఉంటుందని విపక్ష ఇండియా కూటమి నేతలు విశ్వసిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది, బీహార్‌లో లాలూప్రసాద్ ఆర్జేడీ, ఒడిశాలో బిజు జనతాదళ్, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ల పలుకుబడికి ఈ ఎన్నికలు నిదర్శనంగా నిలుస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. నరాలు తెగే ఉత్కంఠకు మరో 24 గంటల్లో తెరపడు తుండటంతో అందరు ఫలితాలకోసం ఆసక్తితో ఎదురు చూస్తు న్నారు. మెజార్టీ మార్కును దాటేస్తామని ఎవరికివారే ప్రకటిస్తున్నారు. ఇండియా కూటమి కూడా 295 అని చెపుతుంటే అబ్‌కీబార్ చార్ సౌపార్ అని ఎన్డీయే కూటమి ఢంకాబజాయిస్తుంది. దేశవ్యాప్తంగా వెలువడిన సర్వేల్లో అత్యధికశాతం మోడీ హ్యాట్రిక్ ఖాయమన్న అంచనాలే వచ్చాయి. ఈనేపథ్యంలో ఓట్లలెక్కింపుపై అధికార, విపక్షాలు ఎవరికివారు తమతమత అంచనాలను పెంచుకుంటూ పోతున్నారు. రాజకీయ పార్టీల సంగతి అలా ఉంచితే రియాల్టీ రంగం కూడా ఎన్నికల ఫలితాలకోసం ఎదురుచూస్తోంది ఎన్డీయే, లేదా ఇండియా ఏది అధికారంలోకి రావచ్చున్నది రియాల్టర్ల మధ్య ఎడతెగని చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు మారినపుడల్లా రియల్‌ఎస్టేట్ ధరలు చుక్కలనంటడం అనేది సహజపరిణామం. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఈ లెక్కలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈసారి పార్లమెంటు ఎన్నికలతో పాటు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లజోరు పెరిగిపోయింది. ఎన్డీయే కూటమికి ఎన్ని సీట్లు వస్తాయి, చంద్రబాబు, జగన్‌లకు వచ్చే మెజార్టీపైనా జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఎక్కడికక్కడ కట్టడిచేద్దామన్నా డిజిటల్ స్థాయిలోనే పందేలు జోరుగా కొనసాగుతున్నాయి.

## గన్‌ఫైరింగ్‌లో మహిళా కానిస్టేబుల్ మృతి



వేదవతి (ఫైల్)

**పుంగనూరు, జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలోని భీమగానిపల్లికు చెందిన వేదవతి 26 అనే మహిళా కానిస్టేబుల్ అన్నమయ్యజిల్లా రాయచోటిలో గన్ ఫైరింగ్‌లో మృతి చెందినట్లు తెలిసింది. భీమగానిపల్లికు చెందిన వేదవతి మహిళా కానిస్టేబుల్‌గా ప్రస్తుతం అన్నమయ్యజిల్లా రాయచోటి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిసో _ంది. ఈక్రమంలో ఆదివారం ఆమె గన్ ఫైరింగ్‌లో మృతిచెందినట్లు సమాచారం అందింది. అయితే, ఆమె తనవద్ద ఉన్న గన్‌తో కాల్చుకున్నట్లు కొందరు చెబుతున్నా, ఈసంఘటన ఎలా జరిగిందనే విషయం ఇంకా వెల్లడికాలేదు. పుంగనూరు పోలీస్ కోచింగ్ అకాడమీలో పని చేస్తున్న మదనపల్లికు చెందిన దస్తగిరి అనే వ్యక్తిని 2016లో వివాహంచేసుకుంది. చిత్తూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏడాది క్రితం బదలీపై అన్నమయ్యజిల్లా రాయచోటికి వెళ్ళింది. భార్యాభర్తలిద్దరూ రాయచోటిలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సెంట్రీ డ్యూటీలో ఉన్న వేదవతి గన్‌పేలుడులో మృతి చెందింది. ఆమె ఆత్మహత్య చేసుకుందా..లేదా గన్ మిస్‌ఫైర్ అయిందా అన్న విషయం తెలియ లేదు. రాయచోటి డిఎస్పీ రామచంద్రరావు, సిఐ సుధాకర్‌రెడ్డిలు ఆమె మృతదేహాన్ని రాయచోటి ఏరియా వైద్యశాలకు తరలించారు. భీమగాని పల్లికు చెందిన వేదవతి మరణం విషయం తెలియగానే పెద్దఎత్తున స్థానికులు రాయచోటికి తరలి వెళ్లారు.

# పల్నాడు జిల్లాలో ప్రత్యేక భద్రత

>> జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్స్ ఓపెన్ చేస్తామన్నారు. సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లకు ఇప్పటికే ఓట్ల లెక్కి ంపుకు శిక్షణ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా అందించిన మీడియా పాసుల ద్వారా మీడియా ప్రతినిధులను అనుమతిస్తామన్నారు.
మీడియా ప్రతినిధులకు కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదన్నారు. హింసాత్మక సంఘటనలకు దిగితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలు, ఓట్ల లెక్కింపు, అవసరమైన శిక్షణను అధికారులకు, సిబ్బందికి ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో మోడల్ కోడ్‌ఆఫ్ కాండెక్ట్ ప్రకారం నడుచుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి విడివిడిగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత ప్రతిష్ఠమైన బందోబస్తును, సి.సి.కెమేరాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు తెలియజేశారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్‌ఓ వినాయకం పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:02/06/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 723971
2nd Prize Rs.7000/- 00240
3rd Prize Rs.3500/-
02875 20601 38364 44709 49937
52160 57109 89646 91237 94217
4th Prize Rs.200/-
2172 2458 2495 2543 4869 5011 6862
7188 8175 9649
5th Prize Rs.100/-
0649 1708 3259 3658 6183 6625 7443
7834 9575 9783
6th Prize Rs.50/-
0141 1680 2523 4493 5993 7409 8478
0317 1767 2637 4571 6192 7419 8513
0344 1805 2914 4658 6415 7440 8788
0433 1815 2962 4672 6459 7549 8919
0467 1888 3282 4683 6568 7589 8969
0691 1964 3324 4783 6691 7641 9052
0736 1993 3405 4864 6705 7688 9278
0888 2087 3503 4988 6714 7807 9340
1067 2113 3548 5232 6793 7809 9458
1073 2145 3563 5319 6811 7889 9494
1174 2244 3773 5439 6844 8070
1212 2267 3912 5469 6867 8245
1230 2311 4094 5684 6941 8342
1278 2326 4110 5688 7118 8374
1368 2349 4276 5916 7235 8401

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 221340
2nd Prize Rs.7000/- 67668
3rd Prize Rs.3500/-
03933 05871 13848 15451 17450
18523 54738 74180 86682 95331
4th Prize Rs.200/-
0354 0655 1373 1657 3386 6350 7413
8022 8825 9684
5th Prize Rs.100/-
0734 0810 1059 5648 5967 6091 6182
6482 7109 8397
6th Prize Rs.50/-
0302 1470 2819 4048 6208 7738 9248
0379 1548 3043 4219 6226 7844 9392
0399 1655 3201 4515 6340 7989 9403
0518 1688 3288 4546 6360 8139 9423
0676 1702 3326 4688 6470 8348 9439
0730 1757 3375 4691 6511 8382 9444
0778 1799 3419 4746 6615 8405 9604
0790 2106 3504 4938 6685 8468 9714
0799 2264 3620 5140 6836 8569 9894
0835 2298 3628 5260 6851 8796 9984
0922 2348 3636 5317 7265 9016
1125 2405 3660 5497 7412 9035
1317 2409 3700 5557 7541 9084
1325 2537 3949 5621 7575 9121
1395 2558 3966 5925 7685 9204

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:02/06/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 584521
2nd Prize Rs.7000/- 98900
3rd Prize Rs.3500/-
02286 08215 26045 38408 53062
80618 83964 94894 97486 98564
4th Prize Rs.200/-
0591 1267 1801 2676 3794 4402 5391
8073 8251 8402
5th Prize Rs.100/-
2882 3033 3905 4318 4731 5525 5827
6056 8690 9636
6th Prize Rs.50/-
0001 1440 2986 5199 5568 7418 9076
0238 1536 3063 5203 5601 7452 9377
0259 1654 3149 5213 5684 7689 9400
0285 1882 3211 5218 6127 7734 9548
0347 1918 3345 5316 6134 7764 9564
0539 2067 3610 5332 6149 7770 9645
0556 2078 3738 5342 6531 7931 9743
0722 2157 4059 5376 6573 7991 9747
0914 2353 4257 5384 6882 8319 9840
0954 2385 4279 5390 6937 8487 9844
0970 2438 4427 5399 7052 8685
1085 2446 4439 5420 7131 8806
1211 2525 4622 5517 7235 8917
1248 2585 4882 5532 7400 8970
1281 2597 4887 5541 7417 9001

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 676679
2nd Prize Rs.7000/- 35516
3rd Prize Rs.3500/-
11182 43280 63125 80577 86948
88619 89819 92265 93819 96366
4th Prize Rs.200/-
2238 2451 3002 3554 5289 5999 6278
8184 9145 9988
5th Prize Rs.100/-
1387 2042 2805 5116 6683 6968 7104
7175 8172 8629
6th Prize Rs.50/-
0050 0936 2775 4211 6214 7254 9129
0200 1056 2917 4494 6219 7327 9385
0251 1257 2950 4538 6220 7516 9407
0305 1287 2964 4704 6265 7617 9462
0350 1602 3066 4759 6427 7873 9487
0438 1632 3083 5072 6563 7890 9550
0448 1666 3231 5136 6642 8125 9571
0590 1797 3331 5259 6650 8357 9581
0601 1804 3449 5266 6681 8375 9611
0628 2076 3457 5308 6733 8586 9899
0777 2212 3521 5505 6828 8900
0782 2262 3653 5549 6979 9022
0799 2356 3715 5691 7000 9025
0876 2600 3901 5711 7105 9027
0893 2664 3946 6115 7204 9053

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:02/06/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 756890
2nd Prize Rs.7000/- 05051
3rd Prize Rs.3500/-
05236 18271 29170 48468 49573
49719 56926 64003 83755 94011
4th Prize Rs.200/-
1674 2467 4066 5255 5535 7444 7523
9323 9721 9992
5th Prize Rs.100/-
1127 1651 1713 2292 3036 4733 7759
9095 9681 9888
6th Prize Rs.50/-
0025 1072 3147 4724 6140 7778 9056
0102 1195 3178 4873 6177 8000 9215
0155 1370 3185 4907 6231 8129 9258
0245 1403 3246 5182 6285 8176 9553
0288 1609 3418 5187 6420 8215 9557
0313 1685 3507 5229 6650 8252 9640
0361 1898 3543 5235 6833 8255 9770
0437 2400 3629 5364 6919 8428 9867
0448 2433 3797 5419 6922 8450 9868
0488 2606 3843 5558 7063 8575 9954
0677 2644 4164 5810 7120 8667
0717 2657 4475 5969 7203 8676
0861 2960 4585 6082 7207 8695
0952 2979 4611 6106 7611 8786
1065 3062 4636 6138 7651 8845

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 292794
2nd Prize Rs.7000/- 93296
3rd Prize Rs.3500/-
04799 27663 30756 56332 74776
74879 78060 79185 80838 82512
4th Prize Rs.200/-
0297 3513 5485 6045 6740 7479 7529
7706 7883 9973
5th Prize Rs.100/-
3619 4348 5101 6316 6369 6964 7805
7824 8600 9748
6th Prize Rs.50/-
0013 1610 3012 4528 6307 7265 8467
0114 1642 3046 4662 6407 7269 8659
0130 1813 3109 4936 6490 7441 8732
0215 1889 3133 5061 6499 7454 8813
0286 1944 3385 5122 6507 7533 8962
0421 2138 3466 5267 6519 7751 9129
0470 2161 3532 5333 6560 7884 9180
0513 2199 3562 5345 6643 7904 9425
0793 2331 3771 5444 6716 7963 9937
0832 2335 3868 5597 6798 7998 9958
0932 2365 3890 5883 6875 8043
1216 2526 4127 5984 7011 8051
1325 2564 4214 6028 7172 8120
1502 2678 4228 6084 7247 8210
1519 2844 4230 6166 7249 8407

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:02/06/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 855743
2nd Prize Rs.7000/- 38551
3rd Prize Rs.3500/-
00362 02197 14795 19114 31531
33390 71268 76617 83725 89031
4th Prize Rs.200/-
0319 1295 2993 4605 5487 5868 6388
6608 8628 9087
5th Prize Rs.100/-
0724 0923 2094 2391 2850 3771 4459
4579 5053 5838
6th Prize Rs.50/-
0013 1476 3056 4902 6406 7960 9507
0046 1488 3331 5017 6600 8022 9513
0076 1551 3339 5164 6772 8132 9529
0243 1769 3343 5203 6799 8157 9547
0271 2056 3660 5246 7132 8256 9568
0294 2260 4033 5566 7145 8430 9602
0407 2328 4086 5581 7277 8626 9815
0506 2367 4375 5611 7302 8712 9818
0594 2372 4425 5644 7424 8854 9924
0659 2396 4447 5657 7425 8911 9936
0874 2468 4563 5857 7438 8952
0894 2767 4568 5869 7439 9092
1144 2801 4679 6103 7528 9144
1397 2818 4739 6227 7585 9325
1449 2958 4890 6352 7745 9352

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 187619
2nd Prize Rs.7000/- 56458
3rd Prize Rs.3500/-
00401 06525 13708 20717 23940
24581 53137 53380 75843 98908
4th Prize Rs.200/-
0193 0351 1410 1575 2634 5085 5592
6337 6808 7625
5th Prize Rs.100/-
0292 0578 3115 5065 5402 5696 7220
7676 8286 9710
6th Prize Rs.50/-
0031 1474 3378 5014 6276 7653 8880
0101 1828 3410 5122 6348 7731 9262
0126 1865 3507 5206 6462 7741 9301
0713 1900 3545 5426 6508 7828 9354
0715 1965 3762 5535 6568 7887 9359
0754 2090 3801 5709 6596 7907 9398
0781 2117 3830 5825 6691 8036 9677
0788 2149 4314 5830 6735 8214 9857
0891 2316 4352 5894 6978 8327 9971
0973 2347 4372 5913 7055 8400 9972
0990 2361 4751 5955 7103 8416
1102 2484 4858 5988 7156 8460
1124 3017 4867 6126 7269 8521
1168 3099 4876 6156 7338 8778
1412 3205 5013 6249 7348 8855

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:02/06/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 164645
2nd Prize Rs.7000/- 84339
3rd Prize Rs.3500/-
13320 32265 38032 52577 53468
54503 63426 64056 71283 73436
4th Prize Rs.200/-
0289 1360 4023 4617 4678 5274 6065
6846 8023 9750
5th Prize Rs.100/-
1001 1621 4244 5597 5870 6319 6764
6893 8018 9844
6th Prize Rs.50/-
0066 1816 2666 3704 5357 7727 9317
0085 1818 2803 3983 5382 7835 9388
0091 1821 2942 4204 5808 7901 9413
0136 1863 2946 4292 5847 8236 9475
0297 1882 3066 4299 6225 8290 9535
0463 1924 3079 4462 6453 8372 9593
0553 1937 3104 4594 6638 8424 9618
0616 1945 3129 4769 6857 8684 9748
0640 2254 3224 4848 6930 8732 9795
0730 2282 3351 4869 7057 8835 9910
1207 2299 3464 5025 7105 8937
1453 2584 3477 5046 7303 9071
1469 2621 3511 5056 7564 9118
1587 2638 3531 5322 7602 9137
1806 2642 3652 5337 7621 9220

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 468222
2nd Prize Rs.7000/- 74932
3rd Prize Rs.3500/-
08172 09652 20017 38165 44057
54846 55593 60488 78126 78128
4th Prize Rs.200/-
3122 3256 4016 5008 5123 5411 5722
6921 8013 9763
5th Prize Rs.100/-
0124 0546 0550 1886 2379 2535 5312
6735 7390 8789
6th Prize Rs.50/-
0059 1531 3180 4512 5724 7486 9486
0097 1620 3227 4531 5762 7561 9489
0174 1626 3266 4657 5781 7663 9504
0215 1884 3428 4702 5846 7712 9548
0216 2126 3447 4878 5888 8080 9559
0569 2219 3618 4906 5902 8254 9609
0580 2277 3635 5044 6148 8650 9658
0902 2382 3683 5056 6321 8685 9793
0963 2509 3731 5113 6559 8966 9833
1083 2694 3769 5140 6630 8970 9985
1091 2792 3985 5178 6911 9012
1289 2818 4085 5223 6930 9028
1313 3081 4208 5236 7145 9177
1386 3142 4223 5302 7339 9367
1512 3179 4230 5551 7454 9404

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:02/06/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 258249
2nd Prize Rs.7000/- 71646
3rd Prize Rs.3500/-
14652 25928 36532 36948 47405
58610 69693 71111 82527 93286
4th Prize Rs.200/-
0943 1216 4313 5286 7488 8435 9154
9193 9384 9435
5th Prize Rs.100/-
0074 1237 1360 1579 1838 3950 5607
5729 5894 8574
6th Prize Rs.50/-
0348 1161 2615 3879 5211 6826 8613
0373 1174 2713 4253 5262 6845 8908
0405 1431 2795 4275 5717 6942 8954
0413 1485 2900 4283 5718 6956 9127
0510 1590 2994 4322 5852 6980 9235
0583 1633 3119 4358 6054 7014 9462
0607 1752 3138 4392 6063 7285 9473
0621 1762 3329 4427 6095 7287 9503
0664 1957 3346 4502 6132 7713 9740
0733 1958 3391 4607 6161 7799 9861
0810 1983 3498 4707 6241 7905
0884 2044 3529 4717 6362 7959
0951 2216 3826 4803 6473 8116
1120 2350 3847 4928 6602 8264
1150 2569 3876 5091 6813 8546

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 135744
2nd Prize Rs.7000/- 68825
3rd Prize Rs.3500/-
13288 24586 35507 46628 57329
68606 79220 81180 81586 92353
4th Prize Rs.200/-
0502 1318 1324 2081 4843 6148 6525
7485 8026 8536
5th Prize Rs.100/-
0135 1087 2364 2834 4467 6473 6883
7330 8101 9016
6th Prize Rs.50/-
0111 1552 2699 4044 5435 6789 8820
0112 1564 2741 4243 5441 6831 8849
0278 1577 2895 4245 5500 7270 8856
0289 1702 3059 4253 5525 7507 8940
0301 1705 3292 4337 5688 7544 9025
0469 1800 3311 4540 5908 7646 9042
0514 1891 3407 4806 5970 7795 9332
0658 1903 3462 4893 6005 8053 9367
0729 1977 3503 5178 6174 8197 9504
1015 1997 3520 5194 6279 8317 9970
1036 2170 3554 5250 6290 8404
1208 2205 3634 5252 6572 8497
1311 2228 3774 5282 6585 8580
1382 2423 3864 5341 6596 8588
1413 2634 3920 5407 6642 8647

# తెలంగాణ అభివృద్ధే లక్ష్యం

### ఆరు గ్యారెంటీలు విధిగా అమలు : ఆవిర్భావ వేడుకల సందేశంలో సోనియా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ మేరకు సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు వీడియో సందేశం పంపారు.
ఈ వీడియోను రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో సోనియా గాంధీ పాల్గొనాల్సి ఉంది, సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియాను ఆహ్వానించనున్నారు. ఆ ఆహ్వానాన్ని మన్నించిన సోనియా... తర్వాత వైద్యుల సూచనతో హైదరాబాద్ ప్రయాణం రద్దు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఓ వీడియో సందేశం రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని నెరవేరుస్తామని 2004లో కరీంనగర్ సభలో హామీ ఇచ్చాం. గడిచిన పదేళ్లుగా ప్రజలు మా పార్టీ పట్ల అత్యంత ప్రేమ,అభిమానాలు చూపారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా మా పార్టీ పనిచేస్తుందని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని సోనియాగాంధీ తెలిపారు.

# బిజెపి తొలిగెలుపు

>> ప్రేమ్‌సింగ్ తమాంగ్ విజయంపై మాట్లాడుతూ ప్రజలకోసమే పనిచేసామని అందువల్లనే వారి మనసులు గెలుచుకోగలిగామని అన్నారు. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌లో అయితే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానం గెలిచింది. ఎన్సీపీ మూడుస్థానాల్లోను, పీపుల్స్‌పార్టీ ఆఫ్ అరుణాచల్ రెండుస్థానాల్లోను గెలిచింది. మరో మూడుస్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. పోటీలేకుండా ఎన్నికైన వారిలో అరుణాచల్ ముఖ్యమంత్రి పెమాఖండు, డిప్యూటి సిఎం చౌనా మైయిన్‌లు కూడా ఉన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనతాదళ్ యునైటెడ్, ఏడుస్థానాలు గెలిచింది. నేషనల్ పీపుల్స్ పార్టీ ఐదు, కాంగ్రెస్ నాలుగు పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ఒకస్థానం గెలిస్తే ఇద్దరు స్వతంత్రులు గెలిచారు. అదేవిధంగా సిక్కింపరంగాచూస్తే 2019 ఎన్నికల్లో 25 ఏళ్ల సిక్కిం డెమొక్రటిక్‌ఫ్రంట్‌ను గద్దెదించి ఎస్కేఎం మొదటిసారి పాలన చేపట్టింది. 2019లో ఎస్కేఎం 17 స్థానాలు, ఎస్డీఎఫ్ 15 స్థానాలు గెలుచుకున్నాయి. ఎస్‌డిఎఫ్‌ను అధికారంనుంచి దించి ఎస్కేఎం పాలన పగ్గాలుచేపట్టింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోకూడా మళ్లీ ఎస్కేఎం అధికారానికి వస్తోంది. ఈసారి ఎన్నికల్లో సిక్కిమ్‌లో 79శాతం పోలింగ్ కాగా, అరుణాచల్‌ప్రదేశ్‌లో 82.7శాతం పోలింగ్ జరిగింది. అసెంబ్లీ స్థానాల ఓట్లలెక్కింపు ముగిసిన ఈ రెండు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల స్థానాలకు మాత్రం యధావిధిగా జూన్ 4వ తేదీనే జరుగుతుంది.

# లొంగిపోయిన కేజ్రీవాల్

>> తర్వాత తీహార్ జైలుకువెళ్లి లొంగిపోయారు. ఈనెల 5వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంటారు. లొంగిపోయే ముందు రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ స్మారకాన్ని, కన్నాట్‌ప్లేస్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ విషయంపై ఆదివారం ఉదయం కేజ్రీవాల్ సోషల్‌మీడియాలో తన పార్టీ కార్యకర్తలకు ప్రజలకు సందేశం ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు నేను 21 రోజులపాటు ఎన్నికల ప్రచారానికి వచ్చాను. ఈ అవకాశం ఇచ్చినందుకు సర్వోన్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు. ఈరోజు తిరిగి లొంగిపోతాను. మధ్యాహ్నం 3 గంటలకు ఇంటినుండి బయలుదేరి రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తాను. అక్కడినుంచి హనుమాన్ ఆలయానికి వెళ్లి హనుమంతుని ఆశీర్వాదం తీసుకుంటాను. అనంతరం పార్టీ ఆఫీస్‌కి వెళ్లి నేతలను, కార్యకర్తలను కలిసి అటునుంచి తీహార్ జైలుకు వెళతాను. మీరు ఇక్కడ సంతోషంగా ఉంటేనే మీ ముఖ్యమంత్రి సంతోషంగా జైల్లో ఉండగలుగుతాడు. అంటూ పోస్టులోవెల్లడించారు. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయిన ఢిల్లీముఖ్యమంత్రి లోక్‌సభ ఎన్నికల ప్రచారంకోసం సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌పై మే 10న జైలునుంచి విడుదలయ్యారు. కోర్టు ఆయనకు 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరుచేస్తూ జూన్2న తిరిగి లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్యపరీక్షలు చేయించుకోడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడురోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై శనివారం కోర్టు విచారణచేసింది.
విచారణ సమయంలో కేజ్రీవాల్‌కు బెయిల్‌ను ఇడి వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపట్టి తన ఆరోగ్యంతో సహా పలు అంశాల్లో తప్పుడు ప్రకటనలుచేసారని దర్యాప్తుసంస్థ తరపున ఆయవాది కోర్టుకువెల్లడించారు. ఆరోగ్యకారణాలతో బెయిల్ ఇవ్వాలని సిఎం తరపు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టుతీర్పును జూన్ 5కు వాయిదావేసింది.

## వారం - వర్జ్యం

తేది : 03-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.12.19
అశ్విని రా.12.04,
వర్జ్యం రా.8.20-9.50,
దు.ము.12.40, 1.32,
2) మ.3.17-4.09,
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి. ఇంటాబయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** విందు, వినోదాలలో చురుకుగా సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** పనులు, విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

**సింహం :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**తుల :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార దశకు చేరు కుంటాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్థివృద్ధి చెందుతుంది.

**మకరం:**కుటుంబ సభ్యులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం..

**కుంభం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## గోవిందా..నీ దర్శనమెప్పుడయ్యా!

### 30గంటలు నిరీక్షణతో భక్తుల అసహనం

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపునకువస్తుండటం.. వారాంతం, వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత వారంరోజులుగా రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా వేచుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30 గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది.



## బాలాంజనేయునికి నాగవల్లి దళార్చన

### అంజనాద్రికి పోటెత్తుతున్న భక్తులు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ అంజనాద్రిలోని బాలాంజనేయస్వామి ఆలయంలో జయంతి ఉత్సవాల్లో రెండవరోజు ఆదివారం స్వామివారికి నాగవల్లి దళార్చన సేవ నిర్వహించారు. హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు ఆదివారం ఏకాదశి సందర్భంగా తమలపాకులతో ఆలయ అర్చకులు విశేష సహస్రనామార్చన జరిపించారు. టిటిడి వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు హనుమంతుని విశిష్టత, ఆకాశగంగలోని బాల ఆంజనేయస్వామి విశిష్టతను వివరించారు. అనంతరం స్వామివారికి పంచామృత స్నపన తిరుమంజనం చేశారు. తమలపాకులతో సహస్రనామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి దంపతులు, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వేదవిజ్ఞానపీఠం పండితులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాల్లో కూటమిదే అధికారం

### గంటాశ్రీనివాసరావు, నారాయణ

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్న నేపథ్యంలో కూటమిదే అధికారం రాబోతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, నారాయణ అన్నారు. ప్రజలు మంచికోసం టిడిపి,జనసేన,బిజెపి కూటమికి ఓట్లేశారని తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సు లందుకున్నారు.



## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలి

### మాజీ సిజెఐ జస్టీస్ రమణ



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని,మంచి జరగాలని వేడుకున్నట్లు మాజీ సిజెఐ జస్టీస్ ఎన్‌వి రమణ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టిమొక్కులు చెల్లించుకున్నారు.

## ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి

### సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో బాపట్ల జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా

**బాపట్ల,జూన్ 2,ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత,ఖచ్చితత్వం,అప్రమత్తత ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక అచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అడిటోరియంలో అదివారం కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రంజిత్‌బాష మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు విధి నిర్వహణలో అధికారులు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు పై ఎన్నికల కమీషన్ నిబంధనలను తప్పని సరిగా అనుసరించాలన్నారు. సమస్యలు తలెత్తకుండా సమర్ధతతో లెక్కింపులో సమయపాలన పాటించాలన్నారు. పొరబాట్లు చేయవద్దన్నారు. గుర్తింపు కార్డులు,విదులకు నియమిస్తూ జారీ చేసిన ఆర్డర్ కాపీ ఉన్నవారినే కౌంటింగ్ కేంద్రంలో కి అనుమతి ఉంటుందన్నారు. కళాశాల వద్ద 100 మీటర్ల పరిదిలోపు వాహనాలకు అనుమతి లేనందున అధికారులు,సిబ్బంది ముందస్తుగా అక్కడకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్ధంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. విది నిర్వహణలో అదికారులు మరింత చురుగ్గా పనిచేయాలని అదేశించారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కింపు సమయంలో పక్కాగా




ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాష

విదులు నిర్వహించాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాలపై అవగాహన పొందాలన్నారు. నిర్ధేశించిన సమయానికి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంబించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు.విదులు నిర్వహించే అదికారులు,సిబ్బంది వారి వారి పరిదిని గుర్తించుకోవాలాన్నరు. ఏసమస్య వచ్చినా తక్షణమే ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్,పోస్టల్ బ్యాలెట్ పరిశీలించాలన్నారు.

కౌంటింగ్ కేంద్రాల విదులలో చాలా అప్రమత్తత అవసరమన్నారు. నాలుగో తేదిన లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు చేపట్టాల్సిన విది వినా లపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్‌ఓలు, శిక్షణ నోడల్ అధికారి ఏపిఎంఐపి పిడి బీవి రమణ,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి జగన్ సిఎం కావడం ఖాయం

### ఎగ్జిట్‌పోల్స్‌పేరుతో కథలు వండుతున్నారు: మంత్రి రోజా



**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎవరెన్ని చెప్పినా...ఎక్కడ ఏం మాట్లాడినా వైఎస్ జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యంఅని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా జోస్యం చెప్పారు. ప్రజలకు మేలుచేయాలన్న చిత్తశుద్ధి, పాలనలో పారదర్శకత ఉంది కాబట్టే విజయంపై ఇంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేయగలుగుతున్నామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారు. కావునే మహి ళలు, వృద్దులు కూడా రాత్రి 9గంటలైనా సరే ఓపిగ్గా క్యూలైన్లలోఉండి ఓటేశారని వివ రించారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్ద ఎత్తున సంక్షేమాన్ని,అభి వృద్ధిని ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని రోజా కీర్తించారు. రాష్ట్రం విడిపోయి కష్టనష్టాల్లో ఉన్నా కూడా ప్రజలకు మంచి చేయాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉంది అని జగన్ గుర్తించారన్నారు. అందుకే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ చిత్తశుద్ధితో పాలన అందించారని ఆమె వివరించారు. ఎగ్జిట్‌పోల్స్ పేరుతో ఎవరికి కావాల్సిన కథలు వాళ్ళు వండుతున్నారని రోజా వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి రోజా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 'కెవిపి'కి విమానాశ్రయంలో ఘనస్వాగతం

### పలికిన ముంద్రు పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ కెవిపి రామచంద్రరావుకు మధురపూడి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఆయన హైదరాబాద్ నుంచి ఇండిగో విమానంలో రాజమండ్రి విచ్చేశారు.ఆయనతో పాటు రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రివర్యులు ఎంఎం పల్లంరాజులు కూడా ఉన్నారు. వారికి రాజానగరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముంద్రు వెంకట శ్రీనివాస్ ( పెదబాబు) సారధ్యంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయంకి తరలివచ్చి స్వాగతం పలికారు. కాగా రాజమండ్రి మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్ కూడా ఎయిర్పోర్ట్‌లో కేవిపిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెదబాబు) కేవిపిని, గిడుగును సాలువాలు కప్పి పూలమాలలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎన్ రాజా, శ్రీమతి అరుణ, పాకా సురేష్ , ఐల శేషగిరి రావు, కర్రి వీర గణేష్, దోసపాటి సత్తిబాబు, అబ్బులు,, అడ్డాల ముత్యాలరావు, శ్రీను, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైల్వే ట్రాఫిక్ పనులు: పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేగుంటూరు, విజయవాడ డివిజన్లలో జరుగుతున్న రైల్వే ట్రాఫిక్ పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరికొన్ని సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ మధ్య 07464/65 మెమో ప్రత్యేక పాసింజర్‌రైలుతోపాటు గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07976 డెమో ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 14 వరకు రద్దు చేశారు. అలాగే రాయలసీమ జిల్లాల మీదుగా హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17329/30 ఎక్స్‌ప్రెస్‌ను జులై 01 నుంచి 14 వరకు, రాజమండ్రి-విజయవాడ-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07767/07459 మెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 30 వరకు రద్దు చేశారు. అలాగే చెన్నై నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12077 జన శతాబ్ది ఎక్స్‌ప్రెస్, చెన్నై నుంచి కత్రా వెళ్లే నెంబర్ 16031 ఎక్స్‌ప్రెస్, చెన్నై నుంచి లక్నో వెళ్లే నెంబర్ 16093 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 01 నుంచి జులై 14 వరకు తెనాలి, దుగ్గిరాల, క్రిష్ణ కెనాల్ స్టేషన్ మీదుగా మళ్లించినట్లు తెలిపారు.

## సిఎం జగన్ పై దాడి కేసులో సతీష్ విడుదల

**నెల్లూరు క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై గులక రాయి దాడి కేసులో నిందితుడిగా ఉన్న విజయవాడకు చెందిన వేముల సతీష్ ఆదివారం నెల్లూరు కేంద్ర కారాగారం నుండి బెయిల్ పై విడుదలయ్యారు. కోర్టు ఆదేశాలు మేరకు సతీష్‌కు రెగ్యులర్ బెయిల్ వచ్చిన విషయాన్ని ఆయన తరపు న్యాయవాదులు జైలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంతో ఆదివారం జైలు నుండి విడుదలయ్యారు. ఈ సందర్భంగా సతీష్ తరపు న్యాయవాది సలీం మాట్లాడుతూ ఏప్రిల్ 14న తన క్లైంట్ సతీష్ పుట్టిన రోజు సందర్భంగా వేడుకల్లో ఉన్నాడని, కానీ అన్యాయంగా సిఎం జగన్ మోహన్ రెడ్డిపై గులకరాయతో దాడి చేశాడంటూ అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తీసుకు బెయిల్ రాకుండా అధికార పార్టీ నేతలు రకరకాలుగా అడ్డుకున్నారని, చివరకు హైకోర్టు తమ వాదనలకు సానుకూలంగా స్పందించి బెయిల్ ఇవ్వడం జరిగిందన్నారు. సతీష్ అరెస్టు వెనుక రాజకీయ కుట్ర కోణం దాగి ఉందని ఆరోపించారు. కోడి కత్తి కేసుమలె ఇది కూడా జరిగేదని, చివరకు న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాలు రెండైనా తెలుగు ప్రజలంతా ఒక్కటే

### పేదరికం లేని సమాజం దిశంగా ప్రయాణం సాగాలి: చంద్రబాబు



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రెండురాష్ట్రాలు ఏర్పడి నేటి 10 యేళ్ల అయ్యిం దని, రాష్ట్రాలు రెండైనా తెలుగు ప్రజలంతా ఒక్కటే అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేరొకన్నారు. 10కోట్ల తెలుగు జాతి మేటిగా వెలగాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. నాటి ఆర్థిక సంస్కరణలు తర్వాత సంపద సృష్టికి బీజం పడిందని తెలిపారు. ప్రభుత్వ విధానాల ద్వారా సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో మార్పులు మొదలయ్యాయని పేర్కొన్నారు. నాలెడ్జ్ ఎకానమీతో అవకాశాలను అందిపుచ్చుకుని, భారతీయులు, ముఖ్యంగా తెలుగుప్రజలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పేదరికంలేని సమాజం దిశగా రెండు రాష్ట్రాల ప్రయాణం సాగాలన్నారు. రానున్న రోజుల్లో ఆర్థిక అసమానతలను నిర్మూలించి, సమగ్ర సాధికారత సాధించాలని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఏర్పడి 10 యేళ్ల అవుతున్న నేటి ఈసందర్భంగా తెలుగు ప్రజల విజయాలు, కీర్తి ప్రపంచవ్యాప్తం కావాలన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 యేళ్ల పూర్తి అయ్యే 2047 నాటికి ప్రపంచంలో భారతీయులు అంతా అగ్రస్థానంలో ఉండాలని, అందులో తెలుగు జాతి నెం.1 అవ్వాలని ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## 'సజ్జల'ను పట్టిపీడిస్తున్న అరెస్టు భయం

### టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు అయినకారణంగా ఆయనకు అరెస్టు భయం పట్టుకుందని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. అసలు రెచ్చగొట్టింది సజ్జలే అని అన్నారు. వైఎస్సార్సీ ఏజెంట్లు రూల్స్ పాటించాల్సిన అవసరం లేదని, వైఎస్సార్సీ ఏజెంట్లు పోట్లాడాలని, మెతకవారు ఏజెంట్లుగా కూర్చోవద్దని, దౌర్జన్యాలు చేసేవారు మాత్రమే రండని సజ్జల పేర్కొనటం పట్ల టిడిపి తరపున న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఆధారాలతో ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఈమేరకు సజ్జలపై పోలీసులు కేసు నమోదుచేశారని గుర్తుచేశారు. విచారణ కూడా ప్రారంభమైందన్నారు. దీంతో సజ్జలకు, వైఎస్సార్సీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. రూల్స్ పాటించవద్దనటం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించటమే అవుతుందన్నారు. ఈనెల 4వ తేదీన ప్రభుత్వంమారబోతోందని అన్నారు. ఈ ఐదేళ్లలో వైఎస్సార్సీ నేతల దౌర్జన్యాలు, దాడులు, హత్యలు అన్నీఇన్నీకావని, ఇప్పటికే చాలా మంది విశాఖ, విజయనగరం వైఎస్సార్సీ నాయకులు కోల్‌కతా, భువనేశ్వర్‌కు పారిపోతున్నారని అన్నారు. విజయవాడ, గుంటూరు వైఎస్సార్సీ నేతలు హైదరాబాద్‌కు సర్దుకుంటున్నారని అన్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-24) గుడివాడ; P563SGL6282590, 7116319, 7147727, 7147100, 7147186, 7146845, 7294990, 7384548, 7384360. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7060060, 7094540, 7315375, 7409225. మార్కాపూర్; PW03SGL6776358, 6777362, 7183347, 7209681, 7209360, 7268576. నెల్లూరు; P468SGL6794889, 7065946, 7065774, 7116058, 7115019, 7145292, 7157539, 7257399, 7295092, 7353654, 7353410, 7401747. తణుకు; P6I4SGL7129625, 7259701, 7290970, 7291168. తిరుపతి; P442GOL5790638, 6722219, 7118016, 7118257, 7117610, 7117936, 7118144, 7117175, 7117818, 7118415, 7117672, 7117311, 7114816, 7117467, 7118807, 7205140, 7204156, 7205664, 7205411. (12-06-24) నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL6850436, 6850170, 6974920, 6968841, 7144851, 7268196, 7290175, 7374955, 7375653, 7374718, 7375222, 7371765, 7371977, 7375990, 7386477, 7397085. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7048179, 7061118, 7184844, 7183358, 7182842, 7227806, 7227637, 7234705, 7252586, 7288958, 7315887, 7316006, 7315432, 7316151, 7316294, 7315731, 7316803, 7330471, 7359384, 7395752. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7066248, 7078694, 7106003, 7146627, 7156803, 7178958, 7194466, 7228250, 7278641, 7293827, 7353637, 7403546, 7398646. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7247066, 7316501, 7342265, 7368083, 7383346. వైజాగ్ - పాత గాజువాక; PB47GOL6878817, 7087134, 7103041, 7149128, 7161243, 7197617, 7197175, 7198957, 7250535, 7246048, 7250213, 7341313, 7360463, 7414536, 7412665. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7050177, 7043128, 7415937. (13-06-24) GUDUR; P5N7SGL7060673, 7412159. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7075529, 7132291, 7180879, 7225214, 7258817, 7281217, 7280611, 7280486, 7328421, 7417061, 7414516, 7415229. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7220486, 7249016, 7304367, 7383119, 7382573, 7382865, 7400461. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7089321, 7205113, 7399894. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7047252, 7049062, 7049146, 7049591, 7062238, 7074057, 7087713, 7095774, 7093460, 7101391, 7104369, 7103094, 7119028, 7131616, 7161113, 7181025, 7183926, 7204189, 7225555, 7250244, 7270135, 7288786, 7309406, 7317350, 7316232, 7314185, 7316455, 7346201, 7375220, 7386660, 7399200, 7399450, 7401436, 7411982. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL7082107, 7093461, 7162759, 7193902, 7193745, 7235712, 7235429, 7247646, 7296671, 7304939, 7304573, 7374200, 7384873, 7411723. వైజాగ్ - పెందుర్తి; PI92SGL7090903, 7104177, 7119582, 7114139, 7127935, 7149720, 7267789, 7288061, 7297147, 7305152, 7328416, 7327836, 7368430, 7374625, 7389404, 7387200, 7385385. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7046601, 7091034, 7106253, 7192961, 7221104, 7236296, 7271048, 7271384, 7278290. (14-06-24) తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL5600906, 6896013, 7106812, 7302172, 7319478, 7367903. విజయవాడ - భవానీపురం; PMB1SGL7062354, 7163223, 7345465. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7043233, 7096449, 7095892, 7096279, 7267082, 7320728, 7321149, 7320985, 7321303. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7204885, 7227843, 7398291. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7082099, 7081897, 7182636, 7203478, 7240494, 7250005, 7250399, 7258866, 7261691, 7259008, 7281463, 7281154, 7280726, 7281311, 7357098, 7395121, 7395365, 7411126. వైజాగ్ - మధురవాడ; PI93SGL7043093, 7118083, 7292822, 7292942, 7317171. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7149011, 7158234, 7157970, 7238749, 7313935, 7358232, 7384424, 7409895, 7415550. (15-06-24): అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL7049704. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7101162, 7106737, 7333212, 7360399. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL7091041, 7145334, 7181305, 7334267, 7375410, 7375502, 7367562. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7368782, 7376390, 7390338. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7195574, 7320559, 7315391. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL7289347, 7390117. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7060568, 7228040, 7237015, 7251886, 7251712, 7321063. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7271128, 7315205. (17-06-24) రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7046177, 7128741, 7146968, 7203673, 7203552, 7304200, 7301452, 7318367, 7318824, 7342178, 7342468, 7372241, 7370823, 7382847, 7388338, 7402647, 7413179. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL7063006, 7107047, 7101953, 7101745, 7158409, 7198370, 7287138, 7287772, 7288662, 7386872, 7386424, 7384128, 7395832, 7394731, 7396063, 7414576, 7417315. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7126795, 7157017, 7157152, 7382641, 7394860. శృంగవరపు - కోట; P25WSGL7192929. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL7149034, 7179570, 7221598, 7320175, 7398869. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7104191, 7102531, 7194526, 7239412, 7241346, 7241688, 7241599, 7240669, 7239029, 7241254, 7239983, 7239286, 7241444, 7239688, 7241127, 7240144, 7249915, 7249439, 7331589, 7344137, 7344462, 7386124, 7395820, 7417458, 7417290. తుణి - సినిమా రోడ్; P6I3SGL7146397, 7181084, 7388020. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7067899, 7359614. (18-06-24) భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL7155948, 7225285, 7332551. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; P566SGL7066211, 7220352, 7279480. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; P4J6SGL7313157, 7315903, 7347990, 7416354. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7046968, 7064452, 7251365, 7251152, 7250299, 7251489, 7321026, 7332105, 7329207. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7044607, 7132796, 7132097, 7146929, 7179640, 7206836, 7244838, 7287102, 7328196, 7357873, 7386787, 7410236. పీలేరు - కడప రోడ్; P6U9SGL7224441, 7286743, 7334114, 7349367, 7376879. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7066304, 7081055, 7151429, 7160161, 7373360. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7108080, 7115888, 7380831. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470GOL5683405, 5754598, 5754711, 7048840, 7065726, 7117576, 7117842, 7129187, 7148871, 7151025, 7223184, 7234105, 7235742, 7235105, 7291360, 7287983, 7321975, 7316846, 7359789, 7413016. (19-06-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7063613, 7114933, 7133940, 7162897, 7194798, 7283534, 7388234, 7384652, 7396164. అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL7046987, 7210385. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7347353. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL7116773, 7273374, 7273153, 7282562, 7360561, 7360629, 7360847, 7361090, 7360417. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL6752944, 7095291, 7095179, 7117197, 7132074, 7132204, 7147283, 7158604, 7198461, 7228280, 7372992, 7372361, 7373634, 7380625. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7090325, 7101321, 7182458, 7182696, 7205656, 7389651, 7386006, 7390030, 7385707. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7246380, 7287492, 7384429, 7395564, 7395316, 7411331. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7160409, 7220204. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7143987, 7196108, 7223322, 7402415. విజయవాడ - మోఘల్‌రాజ్‌పురం; P409SGL7126330, 7161448, 7161549, 7161260, 7345833. (20-06-24) చీరాల - సంత బజార్; P6R9SGL7064504, 7074121, 7150281, 7158803, 7183893, 7184090, 7205294, 7221518, 7246832, 7267622, 7280123, 7300775, 7301338, 7312935, 7331116, 7343909, 7343711, 7383639, 7381430, 7384218. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7089807, 7089582, 7100585, 7179996, 7203932, 7206163, 7225459, 7246322, 7347370, 7366846, 7365947, 7396676, 7398579, 7409774, 7414509. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7116557, 7147937, 7246013, 7274075, 7302905, 7315212, 7335170, 7327215. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7129865, 7143851, 7211351, 7411994, 7410707. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7064843, 7152713, 7152615, 7261003, 7272186. వైజాగ్; P408SGL6710708, 6711176, 6860437, 6860365, 6860913, 6860751, 6883821, 6909644, 6937845, 6949047, 6948100, 7046520, 7067110, 7067042, 7063210, 7065074, 7092036, 7088750, 7087391, 7104884, 7107281, 7121460, 7127842, 7144961, 7144321, 7183631, 7183437, 7181558, 7183863, 7183219, 7207576, 7207289, 7207467, 7209757, 7205722, 7233469, 7237315, 7237419, 7238147, 7250176, 7249077, 7251203, 7261238, 7273399, 7279087, 7296606, 7295127, 7306264, 7304636, 7305074, 7315400, 7318320, 7315967, 7327690, 7327535, 7333920, 7357819, 7358730, 7354182, 7373751, 7402624, 7402256, 7402473, 7397595, 7402755, 7416812, 7412944.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.

-ఫ్రాన్సిస్ బేకన్

# 'హద్దులు' మీరుతున్న చైనా!

చైనా మరోసారి మన సరిహద్దుల్లోకి వస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. రైలు రోడ్డు మార్గాలు విస్తృతంగా నిర్మించిన డ్రాగన్ దేశం పదేపదే భారత్‌పై కవ్విస్తూ చొరబాట్లకు యత్నిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని చొరబాట్లను తీవ్రంగా ప్రతిఘటించిన తర్వాత బుద్ధి తెచ్చుకుందని భావించినప్పటికీ ఆసియాలో అతిపెద్ద దేశంగా చెపుతున్న చైనా ధోరణిలో ఎక్కడా మార్పురాలేదు. డోక్లాం ట్రైజంక్షన్‌లో భారత్ చైనా సైనికుల మధ్య 72 రోజులపాటు ప్రతిష్టంభన నుంచి తూర్పులడక్‌లో ఇరుదేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణ భారత సైనికులకు జరిగిన నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో భారత్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ రక్షణ చర్యలను పటిష్టం చేసింది. ఈ చర్యలు ఎంతమాత్రం జీర్ణించుకోలేని చైనా మరింతగా నిరంతర కవ్వింపులకు దిగుతూనే ఉంది. సరిహద్దుల పరంగా చర్చించుకుంటే భారత్ చైనాల మధ్య ఉన్న సరిహద్దు 4056 కిలోమీటర్లుగా మన దేశ చరిత్ర చెపుతోంది. ఈసంఘటనలు ఎలా ఉన్నా ఓపక్క సిక్కిం, భూటాన్, అరుణాచల్‌ప్రదేశ్‌లు చైనాలో అంతర్భాగమేనని చెప్పుకుంటూ అంతర్జాతీయ వేదికలపై ఘోషించే చైనా పాలకులు ఏ చిన్న అవకాశం వచ్చినా భారత్‌ను ఇరుకున పెట్టాలనే విఫల యత్నాలు చేస్తున్నారు. అటు శ్రీలంకను మచ్చికచేసుకుని నిఘా నౌకను సముద్రజలాల్లోకి ప్రవేశపెట్టింది. మాల్దీవులను మచ్చిక చేసుకుని రక్షణార్థం అక్కడ ఉన్న భారత సైనిక స్థావరాలను ఖాళీచేయించింది. వెనువెంటనే ఇరుదేశాల సముద్ర జలాల్లోకి చైనా విన్యాసాలు ప్రారంభించి తన పెత్తనం పెంచుకునే కుట్రలు చేసింది. చైనాతోనే సంబంధాలకు మొగ్గుచూపించే కొత్త అధ్యక్షుడు మొయిజ్జు రావడం చైనాకు కలిసొచ్చింది. అందువల్లనే ఇప్పుడు దోస్తీకోసం తహతహలాడింది. చిన్నదేశాలను మచ్చిక చేసుకుంటూ నయాన్నో భయాన్నో లొంగదీసుకోవడం అనేది ఈ ఆసియా అగ్రరాజ్యం విస్తరణ కాంక్షలో భాగం. ఇవన్నీ పక్కనపెడితే ఇప్పుడు ఏకంగా సిక్కింకు కేవలం 150 కిలోమీటర్ల దూరంలోనే అత్యంత శక్తివంతమైన ఆరు జె20 యుద్ధవిమానాలను దించింది. ఈ వైమానిక సంపత్తి ప్రదర్శన దేనికి? చైనా అప్రకటిత యుద్ధానికి దిగుతోందా? ఓపక్క 20దఫాలుగా అంతర్జాతీయ సరిహద్దులోనే చర్యలు జరిపిన చైనా ఇప్పటికీ దౌత్యమార్గంలో సుముఖమేనని చెపుతూ ఇలాంటి చర్యలకు దిగడం యుద్ధోన్మాద ధోరణిని స్పష్టం చేస్తోందనే చెప్పాలి. సముద్ర మట్టానికి 12వేల అడుగులకుపైగా ఎత్తులో నిర్మించిన షిగాట్సే వైమానిక స్థావరంలో ఒకటికాదు ఏకంగా ఆరు జె20 యుద్ధవిమానాలను మొహరించింది. ఈపరిణామాలు కేవలం భారత్‌పై కాలుదువ్వేందుకేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇలా యుద్ధవిమానాలను దించడం చైనాకు కొత్తేమీ కాదు. మూడేళ్లలో ఎక్కువ సార్లు వీటిని సరిహద్దుల్లో ప్రవేశపెట్టిన రికార్డులున్నాయి. మైటీడ్రాగన్‌గా పిలుచుకునే ఈ యుద్ధవిమానం ఒక్కసారి ప్రయోగిస్తే 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలు ఛేదిస్తుంది. చైనా తన వైమానిక సంపదను పెంచుకోవచ్చు. అది ఆ దేశ రక్షణరంగ చర్యల్లో అంతర్భాగం. ఒకదేశ రక్షణకు సంపత్తిని పెంచుకోవడాన్ని ఎవ్వరూ కాదనరు. మరెవ్వరూ ప్రశ్నించలేరు కూడా. అయితే పదేపదే ఒకదేశ సరిహద్దుల్లో పనిగట్టుకుని అత్యంత సమీపంలో ఇలా యుద్ధవిమానాలను దించడం అంటే ఆలోచించాల్సిన అంశమే. అదేమని ప్రశ్నిస్తే ఇది కేవలం మా వార్షిక చర్యల్లో భాగమేనని నమ్మబలికే చైనా లోలోపల మాత్రం సామ్రాజ్య విస్తరణ కాంక్షతో రగిలిపోతూనే ఉంటుంది. నిజానికి చైనా తన వైమానిక శక్తి సామర్థ్యాన్ని భారత్‌కు సరిహద్దుల్లోనే ఉన్న టిబెట్ ఇతర కీలక స్థావరాల్లో పెంచుకుంటూ వస్తోంది. గత ఐదేళ్లలో ఈ చర్యలు మరింతగా పెరిగాయి. జె20 విమానాలేకాదు అణుసామర్థ్యం ఉన్న బాంబర్లను కూడా సరిహద్దుప్రాంతాలకు తీసుకువచ్చింది. ఇవన్నీ కేవలం తాత్కాలిక చర్యలేనని పైపైకిచెపుతున్నా ఇదంతా డ్రాగన్ యుద్ధతంత్రమేనన్న అనుమానాలు బలపడుతున్నాయి. తనసొంత క్షిపణి వ్యవస్థలతోపాటు రష్యా నుంచి కొనుగోలు చేసిన క్షిపణులను కూడా ఈప్రాంతాలకు తరలించిందంటే ఆలోచించాల్సిన అంశమే. ఎంతమనం రాఫెల్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసినా అందుకు ధీటుగా తన వైమానిక సంపదను పెంచుకుంటూనే వస్తోంది. పెంచుకుంటే సరిపోలేదు. ఎకాఎకీన సరిహద్దుల్లోకే తెస్తోంది. తన రక్షణరంగ సామర్థ్యాన్ని, సంపదను ప్రపంచ దేశాలకు చాటిచెప్పే లక్ష్యం అయితే పట్టించుకోనవసరంలేదు. అయితే సరిహద్దుపరంగా భారత్‌తో కొనసాగుతున్న వివాదాల కారణంగా ప్రస్తుతం ఆ దేశం అనుసరిస్తున్న వైఖరిని నిశితంగా పరిశీలన చేయాల్సి వస్తోంది. ఉభయ దేశాల మధ్య సరిహద్దు వివాదం స్వాతంత్య్రం సిద్ధించినప్పటి నుంచి కొనసాగుతోంది. ఇప్పటికీ పరిష్కారం జరగలేదు. అందువల్లనే వీలుచిక్కినప్పుడల్లా చైనా సరిహద్దుల్లోకి వచ్చి భారత్‌ను వెక్కిరించే విఫల యత్నాలు చేస్తోంది. చైనా దూకుడు వ్యవహారానికి కళ్లెం వేయకపోతే భారత్‌కు చైనా వెంబడి ఉన్న సరిహద్దులనుంచి ఎప్పటికైనాముప్పు తప్పదని భారత్ గుర్తించాలి. సరిహద్దుల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచిన భారత్ ఇప్పుడు సరిహద్దులకు సమీపంలో ఏర్పడుతున్న చైనా స్థావరాలపై గట్టి నిఘా వేయకపోతే ఎప్పటికైనా ప్రమాదమే. ఇందుకు సంబంధించి గడచిన పదేళ్లలో మనకు ఎదురైన అనుభవాలే ఉదాహరణ. రక్షణరంగ సామర్థ్యాలను రెట్టింపు చేసిన ప్రస్తుత పాలకులకు చైనా వైఖరి కూడా తొలినాళ్లలోనే కట్టడి చేయకపోతే మొక్కై వంగనివాడు మ్రానై వంగునా? అన్న సామెతను గుర్తుచేసినట్లవుతుంది.

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియట్

# ప్రజాపంపిణీ పథకానికి ఇక పాతరేనా!

**దేశ జనాభా 140 కోట్లు కాగా 90 కోట్ల మంది కటిక దరిద్రంలో ఉన్నారని, వారందరికి ఉచిత బియ్యం ఇస్తున్నామంటే భారతదేశం ఎంత దరిద్రంలోఉందో ఆలోచించాలి. మిగిలిన 50కోట్ల జనాభాలో కోటీశ్వర్లు, లక్ష లాధికారులు, పారిశ్రామికవేత్తలు, బడావ్యాపారస్తులు, భూస్వాముల కుటుంబాలవారు ఉన్నారని ప్రభుత్వం చెప్ప కనే చెబుతుంది. ఈ ఎటిఆర్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా పెట్టి జూన్ నెలలో మొత్తం దేశవ్యాప్తంగా విస్తరించేందుకు చురుకుగా పావులు కదుపుతుంది. రేషను డీలర్లను రోడ్డుపాలు చేస్తుంది. ప్రజాపంపిణీ పథకాన్ని ఎటిఆర్ సెంటర్ల ద్వారా పంపిణీ చేసిన 90కోట్ల ప్రజానీ కంలో నగం కంటే ఎక్కువ మందికి సాంకేతిక అవగాహన లేని నిరక్షరాస్యులు ఎక్కువ ఎటిఆర్ సెంటర్ల ద్వారా అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నా ప్రభుత్వం తన మొండి విధానాలను కొనసాగిస్తున్నది.**

ఎస్.బాల్‌రాజ్

దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 1955లో ప్రజాపంపిణీ పథకం కొనసాగించుటకై చట్టం చేసి నాటి నుండి నేటి వరకు కొనసాగించడంలో అనేక మార్పులు చేసి పథకాన్ని కొనసాగిస్తుంటే చివరకు ప్రజాపంపిణీ పథకం చట్టాన్ని రద్దు చేసి 90కోట్ల పేదల నోట్లో మట్టికొట్టే కేంద్ర ప్రభుత్వం పథకాలను రచించింది. ప్రజాపంపిణీ పథకం అమలులో భాగంగా దేశ ప్రజలలో ఏ ఒక్కరు తిండిలేక పస్తులుండరాదని చట్టంచేసి బియ్యం, గోధుమలు, చక్కెర, కిరోసిన్, మంచినూనె, పప్పులు ఉప్పులు లాంటి అనేక నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించిన గత ప్రభుత్వాలు, నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ పథకాన్ని రద్దు చేసి నిర్వీర్యం చేస్తూ నిత్యావసర వస్తువులను కేవలం బియ్యం, గోధుమలు, చక్కెరను పరిమితంగా పంపిణీ చేస్తూ ఆ కుటుంబానికి సరిపోని విధంగా 'అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నకపెట్టినట్టు' పంపిణీ చేస్తున్నారు. ప్రజాపంపిణీ పథకం నిర్విరామంగా కొనసాగేందుకు దేశంలోని రైతులు తమ రెక్కలను ముక్కలుగా చేసుకొని, చెమటను చిందిస్తూ అహర్నిశలు పనిచేస్తూ పండించిన పంటల ఉత్పత్తులే ప్రజాపంపిణీ పథకం ద్వారా దేశంలోని 90కోట్ల పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం తన విధానాలలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలను, తెగనమ్మి, కొన్నింటిని కార్పొరేట్‌శక్తులకు, పెట్టుబడిదారులకు లీజుకు ఇచ్చి వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేసింది. కేంద్రప్రభుత్వం ప్రజాపంపిణీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు, మరో పేరుతో మోడీ గరీబ్ కల్యాణ్ యోజన పథకం అనేపేరుతో ప్రజాపంపిణీ పథకంలో ఐదు సంవత్సరాల కాలంపాటు ఉచితంగా ఐదు కేజీల బియ్యంఉచితంగా ఐదు లక్షల రేషన్ షాపుల ద్వారా 90 కోట్ల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది. మోడీ ప్రభుత్వం ప్రజాపంపిణీ పథకాన్ని పాతర వేసేందుకు ఎటిఆర్ (ఎనీ టైం రేషన్)అనే పేరుతో ఐదులక్షల రేషన్ డీలర్ల భవిష్యత్తును అగాధాలలోకి నెట్టుతూ, బడా వ్యాపారస్తులు ధనవంతులు, కోటీశ్వరులు ఎటిఆర్ అనే సెంటర్లను ఏర్పాటుచేసి ప్రజాపంపిణీ పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం ఇప్పటికే దేశవ్యాప్తంగా తమకు అనుకూలురైన కొంతమందికి శిక్షణ ఇచ్చి ఎటిఆర్‌లను ఏర్పాటు చేసి రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్‌ను బడా వ్యాపారస్తులకు చెల్లించి 'కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు' ప్రజాపంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతుంది. కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ (సన్నబియ్యం) పంపిణీలోని కిలోకు రూ.29ల చొప్పున చెల్లించి 10 కిలోల బస్తాను ఆధార్ కార్డు కలిగిన వారికి కార్పొరేట్ రైస్ మిల్లుల్లో పెట్టి భారత్ రైస్‌ను అమ్మటం కూడా ప్రజాపంపిణీ వ్యవస్థను లేకుండా చేయడమే. ఎవరైనా వినియోగదారులు భారత్ రైస్ కొనాలంటే రైస్ మిల్లు దగ్గరకెళ్లి 10 కేజీల బియ్యం బస్తాను 290 రూపాయలు చెల్లించి కొనెలా రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేయకుండా కేంద్రప్రభుత్వం కుట్రబుద్ధి తేటతెల్లమవుతుంది. ప్రభుత్వానికి ప్రజాపంపిణీ వ్యవస్థను కొనసాగించాలనే చిత్తశుద్ధి ఉంటే భారత్ రైస్‌ను షాపులలో పెట్టి ఎందుకు అమ్ముతలేరని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారంటే ప్రభుత్వ విధానం కార్పొరేట్ విధానం పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దేశ జనాభా 140 కోట్లు కాగా 90 కోట్ల మంది కటిక దరిద్రంలో ఉన్నారని, వారందరికి ఉచిత బియ్యం ఇస్తున్నామంటే భారతదేశం ఎంత దరిద్రంలోఉందో ఆలోచించాలి. మిగిలిన 50కోట్ల జనాభాలో కోటీశ్వర్లు, లక్ష లాధికారులు, పారిశ్రామికవేత్తలు, బడావ్యాపారస్తులు, భూస్వాముల కుటుంబాలవారు ఉన్నారని ప్రభుత్వం చెప్ప కనే చెబుతుంది. ఈ ఎటిఆర్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా పెట్టి జూన్ నెలలో మొత్తం దేశవ్యాప్తంగా



విస్తరించేందుకు చురుకుగా పావులు కదుపుతుంది. రేషను డీలర్లను రోడ్డుపాలు చేస్తుంది. ప్రజాపంపిణీ పథకాన్ని ఎటిఆర్ సెంటర్ల ద్వారా పంపిణీ చేసిన 90కోట్ల ప్రజానీకంలో సగం కంటే ఎక్కువ మందికి సాంకేతిక అవగాహన లేని నిరక్షరాస్యులు ఎక్కువ ఎటిఆర్ సెంటర్ల ద్వారా అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నా ప్రభుత్వం తన మొండి విధానాలను కొనసాగిస్తున్నది. అదేవిధంగా దాదాపుగా గత 70సంవత్సరాల నుండి రేషన్ డీలర్లుగా కొనసాగుతున్నవారు చదువు సంధ్యలుండి రేషన్ డీలర్లుగా పనిచేస్తున్నవారు రోడ్లపై పడతారని తెలిసి కూడా ఆ డీలర్ల సంక్షేమాన్ని వారిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం తన కుటిలబుద్ధి బయట పెట్టుకుంది. ఇంతకాలం పనిచేసిన రేషన్ డీలర్లకు కనీసం బతకడానికి కావాల్సిన కమిషన్ కూడా రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో వారంతా ఆందోళన చెందుతున్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. డీలర్లకు ఏ విధమైన సౌకర్యాలను కల్పించకుండా కనీసం వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపకుండా కేంద్రప్రభుత్వం ఈ వ్యవస్థను లేకుండా చేస్తుందంటే కార్పొరేట్‌లకు, పెట్టుబడిదారులకు మేలు చేసేందుకే అని తెలుస్తుంది. భవిష్యత్తులో దశలవారీగా ప్రజాపంపిణీ పథకాన్ని రద్దు చేస్తుంది. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అన్నిరాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ప్రజా అభిప్రాయాలను స్వీకరించకుండా ఏకపక్షంగా ఎటిఆర్‌లు కార్పొరేట్, బడా వ్యాపారస్తుల చేతుల్లో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాల్సి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాన్ని ఎటిఆర్‌లకు వ్యతిరేకంగా స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఎటిఆర్‌లను ఏర్పాటు చేయడానికి వ్యతిరేకించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని మధ్యాహ్నభోజన పథకానికి, గురుకులాల్లో విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. తన ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ రేషన్ అర్హులైన వినియోగదారులకు, కొత్త రేషన్‌కార్డులు ఇస్తూ రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని ప్రకటించినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీకి కూడా ఒక సవాలుగా మారే అవకాశం ఉంది. తెలంగాణలో రైతుల మెజార్టీగా దొడ్డుబియ్యాన్ని పండిస్తున్నారు. ఈ బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా రేషన్ వినియోగదారులకు ఉచితంగా పంపిణీ జరుగుతున్నది. రాష్ట్రంలో రైతులు మెజార్టీగా దొడ్డుబియ్యం పంటల్ని పండిస్తున్నందున మార్కెట్‌లలో సన్నబియ్యం కిలో రూ.70లు పైగానే ఉన్నదంటే సన్న బియ్యానికి ఉన్న ప్రాధాన్యత వినియోగదారులు సన్నబియ్యం వైపు మొగ్గుచూపడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం ఇస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఎటిఆర్ వల్ల రాష్ట్రప్రభుత్వం ఈ పథకం పుట్టుకలోనే పతనమైనట్టు భావించాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ఎటిఆర్ కేంద్రాల వల్ల రాష్ట్రంలో 187 మండల పాయింట్ల గోడౌన్లలందులో పనిచేసే హమాలీ ఇతర సిబ్బంది, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, హమాలీలు, డిపోలలో, కార్యాలయాలలో ఐదులక్షల రేషన్ డీలర్లు రోడ్డునపడే ప్రమాదం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎటిఆర్ పథకాన్ని పూర్తిగా వ్యతిరేకించి తెలంగాణలో ప్రజాపంపిణీ పథకాన్ని కొనసాగించాలి. రేషన్ షాపుల ద్వారా పంపిణీకై సిఎంఆర్ రైస్ యేడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే సన్న బియ్యానికి అలవాటు పడ్డ వినియోగదారులు దొడ్డుబియ్యాన్ని అమ్ముకుంటున్న విషయం అందరికి తెలిసిన విషయమే. కానీ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేసి దొడ్డు బియ్యమే ఆరోగ్యానికి మంచిదని చెప్పలేని దుస్థితిలో ఉన్నది. ఎందుకంటే దొడ్డు బియ్యం దంచిన బియ్యానికి ఉన్నతవుడే బలం. బియ్యంలో లేదు బలం. చాలామంది అమ్ముకుంటున్న దొడ్డు బియ్యాన్ని రైస్ మిల్లర్స్ కొనుక్కొని రీసైకిలింగ్ చేసి ఆ బియ్యంపైఉన్న తవుడు తొలగించడంతో బ్రిటానియా బిస్కెట్లు తయారు చేసి అమ్ముకుంటున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎన్నికల ప్రచారంలో ఎక్కడ ఎటిఆర్ కార్పొరేట్‌శక్తుల గురించి చెప్పకుండా ఎన్నికలఫలితాలు రాకముందే కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొ రేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు మేలుచేస్తూ 90కోట్ల మంది ప్రజలకు ప్రజాపంపిణీ పథకాన్ని దూరంచేయడం ఎంతమాత్రం సరికాదు. కావున ప్రజలు రేషన్‌వినియోగదారులు సహజ సేవకులు, కార్మికులు రాష్ట్రప్రభుత్వ అధినేతలు కేంద్రం ప్రజాపంపిణీ పథకాన్ని రద్దుచేసే ఆలోచనను తిప్పికొట్టాలి. •

# వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని అధిగమించలేరా?


చిలగాని జనార్ధన్

బతుకమ్మ చీరల ఆర్డర్ రద్దుతో కార్మికులకు ఉపాధి లేకుండాపోయింది. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకపోవడంతో కార్మికులు మృతి చెందుతున్నారు. ఈ మూడు మాసాల్లో ఐదుగురు మృతి చెందిన సంఘటన బాధాకరం. ఎన్నికల నేపథ్యంలో 50కోట్ల బకాయిలు విడుదల చేసినా, కార్మికులకు పెద్దగా ఉపయోగం లేకుండాపోయింది. ఎందుకంటే ప్రభుత్వం విడుదల చేసే బకాయిలు పెట్టుబడిదారుల జేబుల్లోకి వెళ్లడంతో మళ్లీ సమస్య మొదటికే వచ్చింది. నిరంతరం పనిలేకపోవడం వల్ల కుటుంబాల పోషణ భారమై ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలతోపాటు ఉపాధికల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది. రాజన్న సిరిసిల్లా కేంద్రంలోని 138 మ్యాక్స్ సొసైటీలు, ఎస్ఎస్ఐ యూనిట్లలో సుమారు 15వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా బతుకమ్మ చీరల ఉత్పత్తితో యేటా ఐదు నెలల వరకు ఉపాధి పొందేవారు. మరో రెండు నెలలు ఆర్వీఎం, ఇతర వస్త్రోత్పత్తితో కాలం వెల్లదీసేవారు. అయితే ప్రభుత్వం బతుకమ్మ చీరెల ఆర్డర్ నిలిపివేయడం, ప్రత్యామ్నాయ ఉపాధిచూపకపోవడంతో కార్మికులకు ఉపాధి లేక కుటుంబాల పోషణ భారంగా మారి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు వస్త్రపరిశ్రమ సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసు కోవడంతో, పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడంలేదు. మహారాష్ట్రలోని మాలేగాం నుండి హైదరాబాద్ తదితర బడా వ్యాపార వేత్తలు వస్త్రాలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35కోట్లకు పైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. దీంతో ఆసాములు వారి వద్ద పనిచేసే కార్మికులకు పనిలేకుండా పోయింది. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ సంక్షోభానికి చెక్‌పెట్టేందుకు ఓ ప్రత్యేక పాలసీని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంవత్సరం పొడవునా కార్మికులకు చేతినిండా పని, గిట్టుబాటు కూలితోపాటు సంక్షేమాలు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం పని కల్పించాలంటే ఎంత మేరకు ఆర్డర్స్ ఇవ్వాల్సి ఉంటుంది? ఇందుకు ఆర్టీసీ, సింగరేణి సంస్థలు, సంక్షేమ శాఖలతోపాటు ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలతో చర్చించి పవర్‌లూమ్ కార్మికులకు ఆర్డర్స్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. టెక్స్‌టైల్ అధికారుల పర్యవేక్షణలో వస్త్రోత్పత్తి, సరఫరా పారదర్శకంగా జరగాలి. దీంతోపాటు కార్మికుల పిల్లలకు విద్య, వైద్య సేవల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే ఆయాకార్మిక కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా ఉంటుంది. పవర్‌లూమ్ కార్మికులకు త్రిఫ్ట్‌ఫండ్, నూలు రాయితీ, హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించడం వల్ల ఆయా కుటుంబాలకు భరోసా కలుగుతుంది. ఈ వ్యవస్థ మారాలంటే సొసైటీలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ కంట్రోల్‌లో సొసై టీలు నడిచేలా కార్యాచరణ చేపట్టాలి. చేనేత సహకార సంఘాలకు ఇస్తున్న తరహాలోనే బ్యాంకు ద్వారా క్యాష్ క్రెడిట్ ఇప్పించి, వడ్డీని ప్రభుత్వం భరించాలి. దీంతో నూలు, రంగు, రసాయనాల కొనుగోలుతో పాటు కార్మికులకు కూలీ ఎప్పటికప్పుడు అందుతుంది. ఉత్పత్తి చేసిన వస్త్రాని పవర్‌లూమ్ కార్పొరేషన్ ద్వారా ఆయా సంస్థలకు చేరవేసి సొసైటీ కార్మికులకు ఎప్పటికప్పుడు పేమెంట్ అందేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ఇలా నిరంతరం పని ఉండేలా టెక్స్‌టైల్ కార్పొరేషన్ ద్వారా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల ప్రభుత్వంపై కేవలం వడ్డీ భారం మాత్రమే పడుతుంది. గతంలో బతుకమ్మ చీరల బకాయిలు సుమారు రూ.300 కోట్లలో రూ.50కోట్లు ఇటీవల విడుదల చేసింది సర్కారు. మరో రూ.250 కోట్ల బకాయిలు చెల్లించా ల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ శాఖకు బడ్జెట్‌లో రూ.1300 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా ఇందులో 25 శాతం మేర కూడా ఖర్చు చేయలేదు. దీంతో సంక్షేమం అటకెక్కింది. కాంగ్రెసప్రభుత్వం చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయింపు, ఖర్చు పూర్తిస్థాయిలో చేపడితే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. •

# అధ్యాపకుల కొరత తీరేదెన్నడు?

మోటె చిరంజీవి

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత వల్లే విద్యార్థులు బడికి దూరమవుతున్నారని, నాణ్యమైన విద్య అందడం లేదని గతంలో అనేక అధ్యయనాలు చాటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మౌలిక వసతులతో పాటు మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన విద్యానివేదిక 2021 చాటుతోంది. ఆ నివేదిక ప్రకారం దేశంలో మొత్తం 15.51 లక్షల పాఠశాలలు ఉండగా, వాటిలో 21.83 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. 91.30 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అందులో ఏడుశాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య యేటా పాఠశాలల్లో తగ్గుతూ ఉంది. పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 26:1 క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో గణితం, సైన్స్, సోషల్, భాషా సబ్జెక్టులను బోధించేందుకు తప్పనిసరిగా అధ్యాపకులు ఉండాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నీతి ఆయోగ్ 2019లో విడుదల చేసిన పాఠశాల విద్యా నాణ్యత సూచీ ప్రకారం దేశంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో కేవలం 30 శాతానికే గణితంలో ప్రావీణ్యం ఉందని తేలడం వంటి ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం విద్యావ్యవస్థపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2021 లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో 21077, ఉత్తరప్రదేశ్‌లో 17,683 బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా పనిచేస్తున్నాయి. దేశంలోని పాఠశాలల్లో ఇప్పుడున్న విద్యార్థుల నిష్పత్తికి సుమారుగా 11.16 లక్షల మంది ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని యునెస్కో స్పష్టం చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3.23లక్షలు, బీహార్‌లో 2.22 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 87,630, పశ్చిమ బెంగాల్‌లో 84,912 మంది ఉపాధ్యాయుల కొరతఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 27,398 మంది, తెలంగాణలో ఉపాధ్యాయుల కొరత వేదిస్తోంది. గత దశాబ్దకాలంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ నియామకాలను విస్మరించాయి. అనేక పాఠశాలల్లో విద్యా వలంటీర్లతో సరిపెడుతూ ఉన్నారు. మిజోరం, ఒడిశా, మధ్యప్రదేశ్, పంజా



బ్, జార్ఖండ్ వంటిరాష్ట్రాల్లో ప్రత్యక్ష నియామకాలుచేపట్టడం లేదు. యేళ్ల తరబడి ఒప్పంద ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లతో సరిపెడుతుండడంతో విద్యావ్యవస్థ గాడితప్పుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాథమిక, ప్రాథమికోన్నత జిల్లా సెకండరీ పాఠశాలల్లో టీచర్ల నియామకాన్ని పక్కకు పెట్టారు. గురుకులాలకు ప్రాధాన్యమిస్తూ అనేక బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలను ప్రవేశపెట్టి కొన్ని లక్షలమందికి విద్యను అందిస్తున్నారు. అయితే అందులో ఎక్కువ శాతం మాత్రం గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నటువంటి వారు ఉండడం గమనార్హం. ఈ క్రమంలో సర్కారీ విద్యా వ్యవస్థను బలహీనపరుస్తూ పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల విశృంఖల విద్యావ్యాపారానికి ప్రభుత్వాలే కారణమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో ఈ వృత్తిలోకి రావడానికి ఆసక్తి సన్నగిల్లుతోంది. కొన్ని విద్యా సంవత్సరాల్లో ఉపాధ్యాయ వృత్తి విద్యాకోర్సు అయిన బిఎడ్‌లో భారీగా సీట్లు మిగిలిపోవడమే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరోమార్గం లేక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు. హరియానాలో 2020వ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల విద్యార్థులుండగా, ఈయేడాది వారి సంఖ్య 25లక్షలకు పెరిగింది. అయిదు లక్షల విద్యార్థులు అదనంగా చేరారు. ఈయేడాది తెలంగాణలో సుమారు రెండు లక్షలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి అదనంగా వచ్చి చేరారు. రాష్ట్రంలో ఇప్పటికి 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో విద్యార్థులు ఉపాధ్యాయనిష్పత్తి 22:1గా ఉన్నప్పటికీ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మరింత భారంపడే అవకాశం ఉంది. విద్యాశాఖ యంత్రాంగం ముందుగానే స్పందించిప్రణాళికబద్ధమైన కార్యాచరణతో, ఉపాధ్యాయుల కొరత తలెత్తకుండా జాగ్రత్తపడాల్సిన అవసరంఉంది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మూతపడిన సర్కారీబడులు మళ్లీ తెరుచుకుంటున్న తీరు ప్రభుత్వపాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయనేందుకు సూచికగా కనిపిస్తోంది. ఈక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాల విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక విద్యావలంటీర్లతో కాలం గడపకుండా తక్షణమే ఉపాధ్యాయపోస్టులను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. •

# ప్రజావాక్కు



## మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకుమాతృభాషా మాధ్యమాన్నే అమలుచేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవతరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎం.రామ్‌ప్రసాద్, కర్నూలు

## పిల్లలకు దూరంగా సెల్‌ఫోన్‌లు

పిల్లలు విసిగించకుండా ఉంటారనికొంతమంది పిల్లల చేతికి ఫోన్‌ఇస్తున్నారు. సాంకేతికత అబ్బుతుందని, చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని పిల్లలు ఎంతసేపు ఫోన్ చూస్తున్నా మరి కొంతమంది ఏంపట్టించుకోకుండా ఊరుకుంటున్నారు. అతి ఏదైనా ప్రమాదమే అని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల చేతికి ఫోన్‌ఇస్తేవాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంది. చెడుప్రభావం కలిగిస్తుంది. కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు వస్తాయి. చుట్టూ ఉన్న వాళ్లతో గడపటానికి ఇష్టపడకుండా తయారవుతారు.

- కె.రామరాజు, కర్నూలు జిల్లా

## రక్షణ ఏదీ?

నేడు ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది. దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలుముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు. వరకట్న వేధింపులకు గురి చేసి ఎంతోమంది మహిళల చావులను, ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్ని వస్తే మాత్రం ఏమి లాభం? రాజకీయనాయకులు కొమ్మకాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు.

–టి. రమణారావు, అక్కరాపల్లి

## సామాన్యులకు అందని రైల్వే సేవలు

వేలకోట్ల రూపాయలతో వందల రైల్వేస్టేషన్లు ఆధునీకరించి ప్రయాణీకులకు అద్వితీయ సేవలందించేందుకు పూనుకున్నట్లు రైల్వేశాఖ తెలియచేస్తుంది. ఇప్పటికే పలుస్టేషన్లు మూసివేశారు. మధ్యతరగతి ప్రయాణికులు పయనించే పలు ప్యాసింజర్ రైళ్లు రద్దు చేశారు. ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలు కేవలం రెండు, లేదా మూడు మాత్రమే ఉండటంతో సుదూర ప్రాంతాలకూ నిలబడి, వ్రేలాడుతూ ఉన్నారు. గంటల కొద్దీ ప్రయాణించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. అరవైఏళ్లు నిండిన వృద్ధులకు టికెట్ ధరలో నలభైశాతం రద్దు చేశారు. ఇలా అన్ని రకాలుగా ప్రయాణికులను దూరం చేస్తూ రైల్వేస్టేషన్లు ఆధునీకరించడం ఎవరికొరకు? సామాన్యులకు ఆమడదూరంలో ఉన్నాయనేదది వాస్తవం. పాసింజర్ రైళ్ల జనరల్ బోగీలు పెంపు, వృద్ధులకు రాయితీ పునరుద్ధరణ తదితర సేవలు పెంచితే ప్రయాణీకులు ఆకర్షితులవుతారు.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

## బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీ బస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. అయితే ఈ బస్సు షెల్టర్లకు ప్రదేశం ప్రాంతం సూచించే పేరు పెట్టకపోవడం వలన సిటీ బస్సులో ప్రయాణం చేసే వారికే కాకుండా ప్రజలకు కూడా ఇబ్బంది కలుగుతున్నది. ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. నగర ప్రజలకే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు కూడా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్న ప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తే చేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమేకాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-డి. రాంచందర్ రావు, పాతబోయినపల్లి

## అడుగంటుతున్న భూగర్భజలాలు

రాష్ట్రవ్యాప్తంగా ఎండు మండిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో మళ్లీ బావుల పూడికతీత ద్వారా ఊట కుంటల నిర్మాణం ద్వారా మళ్లీ భూగర్భజలాలు పెంచేట్టు చర్యలు చేపట్టాలి. దానికి ఉపాధి హామీ మంచి స్వావలంబనగా నిలుస్తుంది. అలాగే రైతుల పొలాలకు నీటిని కూడా అందించే చర్యగానిలుస్తుంది. కావున ప్రభుత్వం ఆదిశగాచర్యలు చేపట్టాలి.

-సి. రాజేందర్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జాబిల్లికి ఆవలివైపు చాంగే-6 ల్యాండింగ్

## చంద్రునిపై ప్రయోగాల్లో చైనా ముందంజ



**బీజింగ్, జూన్ 2:** ఖగోళ పరిశోధనల్లో రాటుదేలిన డ్రాగన్ దేశం తాను ప్రవేశపెట్టిన లూనార్ ల్యాండర్ చాంగే-6 జాబిల్లి ఆవలివైపు విజయవంతంగా ల్యాండ్ అయింది. ఈ విషయాన్ని చైనా నేషనల్‌స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. బీజింగ్ కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం అయిట్కిన్ బేసిన్‌పేరిట ఉన్న ప్రదేశంలో సురక్షితంగా ఉపరితాలాన్ని తాకినట్లు వెల్లడించింది. చైనా అంతరిక్షప్రయోగాల్లో ఇదొక కీలకముందడుగు. ఇప్పటివరకూ ప్రయోగించిన వాటిల్లోకల్లా ఇదే అత్యాధునికమైనది. అక్కడి నమూనాలను సేకరించిన తర్వాత ఇది తిరిగి భూమికి బయలుదేరనుంది. గతంలో 2019లో కూడా చైనా చాంగే-4ను చంద్రుడి ఆవలివైపునకు ప్రయోగించింది. తాజాగా పంపిన ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్ రీఎంట్రీ మాడ్యూల్ అనే నాలుగు రకాల పరికరాలను అమర్చారు. గతనెల 3వ తేదీ చాంగే-6 నింగికెగిరి సుమారు 53 రోజులపాటుప్రయాణించి జాబిల్లిని చేరింది. అక్కడ రోబోల సాయంతో తవ్వకాలు జరిపి రెండుకిలోల మట్టిని ఇది భూమిపైకి తీసుకురానుంది. ఇందుకోసం సుమారు 14 గంటల సమయం పడుతుంది. ఆ తర్వాత అసెండర్ మాడ్యూల్ చందమామ ఉపరితలం పైనుంచి దూసుకువెళుతుంది. చంద్రుడి కక్ష్యలోని ఆర్బిటర్‌తో అనుసంధానం అవుతుంది. తర్వాత ఈ శాంపిళ్లు ఆర్బిటర్‌లోని రీఎంట్రీ మాడ్యూల్ లోకి చేరిపోతాయి. ఆర్బిటర్ భూమి దిశగా పయనాన్ని ఆరంభిస్తుంది. పుడమికి చేరువయ్యాక రీ ఎంట్రీ మాడ్యూల్ ఆర్బిటర్ నుంచి విడిపోతుంది. భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. చైనాలోని ఇన్నర్ మంగోలియా అటానమస్ ప్రాంతంలో రీ ఎంట్రీ మాడ్యూల్ దిగుతుంది. చాంగే-6తో కమ్యూనికేషన్లు సాగించడానికి ప్రత్యేక ఉపగ్రహాన్ని చంద్రుడి కక్ష్యలోకి చైనా ఇప్పటికే పంపింది. ఈప్రయోగం విజయవంతం అయి 2030న అక్కడికి వ్యోమగాములను పంపేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది. చంద్రుడికి సంబంధించినంతవరకూ ఎప్పుడూ కనిపించే ఈవలిభాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి భూమికి తీసుకొచ్చింది. ఆవలి భాగంనుంచి వీటిని తీసుకురావడం సంక్లిష్టమైన ప్రక్రియ. ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. తాజా యాత్ర ద్వారా అక్కడి వాతావరణంతో పాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. చంద్రుడి రెండుప్రాంతాలు పూర్తిగా భిన్నమని రిమోట్‌సెన్సింగ్ పరిశీలనలో వెల్లడయింది. ఈవలిభాగం ఒకింత చదునుగా ఉంటుంది. ఆవలివైపు అంతరిక్ష శిలలు ఢీకొనడంవల్ల ఏర్పడిన బిలాలతో నిండిపోయి ఉంటుంది. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో భిన్న రీతుల్లో ఉందని ఇప్పటికే డ్రాగన్ స్పష్టం చేసింది.

# ఐస్‌ల్యాండ్‌కు రెండో మహిళా అధ్యక్షురాలుగా టోమాస్ డోట్టిర్ ఎన్నిక

**రేక్జావిక్(ఐస్‌ల్యాండ్), జూన్ 2:** వ్యాపారవేత్త, ఇన్వెస్టర్‌గా కొనసాగుతున్న హల్లా టోమాస్‌డోట్టిర్ ఐస్‌ల్యాండ్ కొత్త ప్రధానిగా విజయం సాధించారు. టోమాస్‌డోట్టిర్‌కు 34.6శాతం ఓట్లు లభించాయి. నార్డిక్ దేశంలో రెండో మహిళా అధ్యక్షురాలిగా ఇపుడు హల్లా టోమాస్డోట్టిర్ కసరత్తులుచేయనున్నారు. విచిత్రం ఏమిటంటే ఈసారి ఎన్నికల్లో టాప్ మూడుస్థానాల్లోకూడా మహిళలే నిలిచారు. 55 ఏళ్ల టోమాస్‌డోట్టిర్ 34.3శాతం ఓట్లతో అంతరికంటే ఎక్కువ ఓట్లు సాధించిన వనితగా నిలిచారు. మాజీ ప్రధాని కాట్రిన్ జాకోబ్స్‌డోట్టిర్‌ను సైతం ఆమె పోలింగ్‌లో వెనక్కి నెట్టేసారు. కాట్రిన్‌కు 25.2 శాతం ఓట్లు రాగా హల్లా హ్రాండ్ లోగాడోట్టిర్‌కు 15.5శాతం ఓట్లు వచ్చినట్లు ఆదేశ ప్రధాన టీవి ప్రకటించింది. ప్రస్తుతం టోమాస్‌డోట్టిర్ బిటీమ్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉంటూనే శెలవులో వచ్చి పోటీచేసారు. యుకె బిజినెస్ దిగ్గజం రిచర్డ్ బ్రాన్సన్ లాభాపేక్షలేని సంస్థగా స్థాపించారు. రాజ్యాంగానికి గ్యారంటార్‌గాను, జాతీయ సమైక్యతకు ప్రతినిధిగాను నిలుస్తారు. పురుషుడు అయినా మహిళానేత అయినాసరే వీటో అధికారాలు ఉంటాయి. ఒకచట్టాన్ని కాదనాలన్నా లేదా రిఫరెండమ్‌కు పంపాలన్నా కూడా అధ్యక్షుడికి అధికారాలుంటాయి. ఇప్పటివరకూ అధ్యక్షుడుగా ఉన్న గుడ్నిటిహెచ్ జోనాస్సెన్‌స్థానంలో ఆమె పదవులు చేపడతారు. ఇప్పటికే ఆయన రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగారు. మరోసారి పోటీకి ఆయన ఆసక్తిచూపించక పోవడంతో ఎన్నికల్లో కూడా పోటీచేయలేదు. కొత్త అధ్యక్షురాలు టోమాస్డోట్టిర్ ఆగస్టు ఒకటవ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారు. నార్డిక్ ద్వీపకల్ప



దేశంగా ఉత్తర అట్లాంటిక్ సముద్ర భాగంలో ఉన్న ఈ చిన్న దేశంలో మహిళలను అత్యున్నత స్థాయి పదవులకు సైతం ఎన్నుకునే సాంప్రదాయం ఉంది. 1980 ప్రాంతాల్లో ఐస్‌ల్యాండ్‌కు విగ్డిస్ ఫిన్‌బోగాడోట్టిర్ మొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ప్రధాని పదవిలో కూడా ఇద్దరు మహిళలు కొనసాగారు. 2009 నుంచి 2013 వరకూ జోన్నా సిగుర్డార్‌డోట్టిర్ ప్రధానిగా కొనసాగారు. 2017లో జాకోబ్స్‌డోట్టిర్ మహిళా ప్రధానిగా వచ్చారు. అయితే ఆమె ఏప్రిల్‌లో రాజీనామాచేసి అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధం అయ్యారు. 3.80 లక్షలమంది మాత్రమే జనాభా ఉన్న ఈ చిన్నదేశంలో ఏ వ్యక్తి అయినా సరే 1500 సంతకాలు సేకరిస్తే అద్యక్షపదవికి, ప్రధాని పదవి వంటి వాటికి పోటీచేసే వీలుంది. ఇక అధ్యక్ష ఎన్నికల్లో ఫ్రంట్ రన్నర్లు కాగా మొత్తం 13 మందిలో రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్, కమెడియన్, ఆర్కిటిక్, ఎనర్జీ స్కాలర్ వంటి వారున్నారు.



## మరణవాంగ్మూలాన్ని విశ్వసిస్తే శిక్ష వేయొచ్చు
### సుప్రీం కోర్టు సమర్థన

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఒక వ్యక్తి ఇచ్చిన మరణ వాంగ్మూలం నిజమైనదని కోర్టు విశ్వసిస్తే నిందితుడికి శిక్షవేయడానికి అదొక్కటే చాలని దానికి వేరెవరి ధృవీకరణ అక్కర్లేదని సుప్రీంకోర్టు మే 15వ తేదీ స్పష్టం చేసింది. 22 ఏళ్లక్రితం మహారాష్ట్రలోని బీడ్‌జిల్లాలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను హతమార్చిన ఆమె భర్తకు దిగువకోర్టు విధించిన యావజ్జీవఖైదును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. హంతకుడయిన భర్త మాజీ సైనికోద్యోగి. హతురాలిని భర్త,మరిది ఇతర బంధువులు నిత్యం వేధించేవారని ప్రాసిక్యూషన్ తెలిపింది. ఒకరోజుభర్త, మరిది హతురాలి కాళ్లుచేతులు తువ్వాలుతో కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కారని తర్వాత మరిది కిరోసిన్ సీసా అగ్గిపెట్ట తీసుకురాగా భర్త ఆమెపై కిరోసిన పోసి నిప్పంటించాడని వివరించింది. పూర్తిగా ఒళ్లుకాలిన స్థితిలో ఆమెను ఆసుపత్రిలో చేర్చగా తన భర్తే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడంటూ ఆమె తన మరణ వాంగ్మూలంలో పేర్కొంది. దాని ఆధారంగా 2008లో దిగువకోర్టు భర్తకు యావజ్జీవ కారాగారశిక్ష 25వేల రూపాయలు జరిమానా విధించింది. ఆ తీర్పును తర్వాత బాంబే హైకోర్టు నిర్ధారించింది. నిందితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఆతడు ఇప్పటికే తొమ్మిదేళ్ల జైలుశిక్ష అనుభవించి ఉన్నందున 2016లో బెయిల్ ఇచ్చింది. ఈ నెల 15న అతడిని రెండు వారాల్లో దిగువ కోర్టులో హాజరై శిక్షా కాలాన్ని పూర్తి చేయాలని సుప్రీం ఆదేశించింది.

## విమానాశ్రయంలో కస్టమ్స్ స్పెషల్ డ్రైవ్..
# రూ. 6.75 కోట్ల విలువైన బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం

**ముంబై, జూన్ 2:** విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రూ. 6.75 కోట్ల విలువైన బంగారం, ఎలక్ట్రానిక్స్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 88 లక్షల విలువైన విదేశీ కరెన్సీని పట్టుకున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రమంలో మే 27 నుంచి మే 30 వరకు నాలుగు రోజులపాటు స్పెషల్ డ్రైవ్‌ను కస్టమ్స్ అధికారులు నిర్వహించారు. స్మగ్లింగ్‌కు సంబంధించి 20 కేసులు నమోదు చేశారు. పలువురు వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, షార్జా, మస్కట్ నుంచి ముంబైకి విమానంలో ప్రయాణించిన ఇద్దరు విదేశీయులు బంగారం పౌడర్ కలిగి ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ప్రార్థన చేసే చాపల్లోని రబ్బరు షీట్ల మధ్య దాచిన గోల్డ్ డస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బ్యాంకాక్ వెళుతున్న భారతీయుడు రెండు షాంపూ బాటిళ్లలో దాచిన రూ. 88.6 లక్షల విలువైన విదేశీ కరెన్సీతో ముంబై విమానాశ్రయంలో పట్టుబడ్డాడు. అలాగే దుబాయ్ నుంచి ప్రయాణించిన భారత పౌరుడు శానిటరీ ప్యాడ్‌లో దాచిన బంగారం పౌడర్‌ను కస్టమ్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కాగా, కొలంబో, దుబాయ్ నుంచి ముంబైకి ప్రయాణించిన ఐదుగురు విదేశీయులు తమ లోదుస్తుల్లో దాచిన బంగారాన్ని కస్టమ్స్



అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే దుబాయ్, మస్కట్, జెడ్డా నుంచి ప్రయాణించిన 11 మంది భారతీయులు దాచిన బంగారం, మొబైల్ ఫోన్స్‌ను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# బుల్లితెరపై మాలాలా ప్రత్యక్షం



**న్యూయార్క్, జూన్ 2:** పాకిస్థాన్‌లో బాలికల విద్యకోసం పోరాడుతున్న నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ వెండితెరపై మెరిసింది. బ్రిటిష్‌షో వి ఆర్ లేడీ పార్ట్స్ రెండో సీజన్‌లో అతిథి పాత్రలో తెరపై అలరించింది. ఆమెకు సంబంధించిన ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. టివి సిరీస్‌లో మలాలా నటించిన టివిషో సీజన్ రెండు అమెరికాలోని ఎన్బీసీ యూనివర్సల్ స్ట్రీమర్ బ్రిటన్‌లోని చానల్4లో ప్రారంభం కానుంది. విడియోలో బ్యాండ్ లోపాట పాడే ఒ మహిళ కుమార్తె తన గురువుపై గుడ్లు విసురుతుంది. దీంతో ఎందుకలా చేశావని ఆమె తల్లిప్రశ్నించగా మలాలా ఏమి చేస్తుందో అదే చేస్తున్నానంటూ ఆమె బదులిస్తుంది. మలాలా ప్రతిరోజూ బాలికల విద్యకోసం పోరాడుతుంది. ఇలా గుడ్లు విసరదని చెపుతున్న సమయంలో బ్యాండ్ మలాలా మేడ్‌మీ డు ఇట్ పాటను ప్రదర్శిస్తుంది. ఈ పాటలోని ఒక ఫాంటసీ సీక్వెన్స్‌లో మలాలా యూసఫ్‌జాయ్ కౌబాయ్‌టోపీని ధరించి గుర్రపు స్వారీచేస్తూ కనిపిస్తుంది.ప్రస్తుతం ఈ చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

బ్రిటన్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలో సీక్వెన్స్ గురించి మలాలా మాట్లా డుతూ తాను తెరపై కనిపిస్తానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. ఈ రెండునిమిషాల క్లిప్‌కోసం ఎన్ని టేక్‌లు తీసుకున్నానో కూడా నాకు గుర్తు లేదు. ఇందులో నాకు డైలాగులు లేనందున ఎక్కువ కష్టపడాల్సిన అవసరం రాలేదు.

# ఫతేపూర్‌సాహిబ్‌లో రెండు గూడ్స్‌రైళ్లు ఢీ



**అమృత్‌సర్, జూన్ 2:** పంజాబ్‌లోని ఫతేఘర్ సాహిబ్‌లో రైలు ప్రమాదం సంభవించింది. సిర్హింద్ రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోని మాధోపూర్‌చౌకి సమీపంలో ఆదివారం తెల్లజాజామున జరిగినప్రమాదంలో ముందు రెండు గూడ్స్ రైళ్లు ఢీకొన్నాయి. ఒక గూడ్స్‌రైలుకు చెందిన ఇంజన్ బోల్తాపడి ప్యాసింజర్ రైలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లోకో పైలట్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను యూపిలోని సహా రాన్ పూర్‌కు చెందిన వికాస్‌కుమార్(37), హిమాన్షు కుమార్ (31) గా గుర్తించారు. వారిని 108 అంబులెన్స్‌లో ఫతే ఘర్ సాహిబ్ లోని ఆసుపత్రి కి తరలించారు. వికాస్ కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆత డిని రాజింద్ర ఆసుపత్రికి తరలించారు. వికాస్‌కు మార్ తలకు బలమైన గాయమైందని డాక్టర్ ఈవెన్‌ప్రీత్‌కౌర్ తెలిపారు. హిమాన్షు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో పెద్దగా ప్రాణనష్టం జరక్కపోవ డంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గూడ్స్ రైళ్లకోసం నిర్మించిన న్యూ సిర్హింద్‌స్టేషన్ సమీపంలోని డిఎఫ్‌సిసి ట్రాక్‌వద్ద ఈ ప్రమాదం జరిగింది. అప్పటికే బొగ్గు లోడుతో కూడిన రెండు గూడ్స్ రైళ్లను నిలిపి ఉంచారు. అయితే ఒక గూడ్స్ రైలుకు చెందిన ఇంజన్ విడిపోయి మరో గూడ్స్‌ను ఢీకొంది. తర్వాత అంబాల నుంచి జమ్ముతావికి వెళుతున్న సమ్మర్‌స్పెషల్ ప్యాసింజర్‌ను ఢీకొంది. దీనితో ఆరైలులోని ప్రయాణీకులు ఆందోళనతో కేకలు వేసారు. వెంటనే రైలు నిలిచిపోవడంతో ఎవరికీ ఎటు వంటి అపాయం కలగలేదు. ఈ ప్రమాదంతో అంబాలానుంచి లూథియానా వైపువెళ్లే రైళ్లరాకపోకలను నిలిపివేసారు. అంబాలా డివిజన్ డిఆర్‌ఎం, రైల్వే జిఆర్‌పి, ఆర్పీఎఫ్‌సీనియర్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# ఎగ్జిట్‌పోల్‌లో దిగ్విజయ్‌కు ప్రతికూలం..

**భోపాల్, జూన్ 2:** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్‌పోల్స్ పలువురు సీనియర్ నాయకుల అంచనాలను తల్లకిందులు చేస్తున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జాతీయ ప్రధానకార్యదర్శి మాజీ సీఎం దిగ్విజయ్‌సింగ్ తనకు ఇవే చివరి ఎన్నికలంటూ మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గడ్‌లోక్‌సభ స్థానం నుంచి పోటీకి దిగారు. భవిష్యత్తులో తాను పోటీచేయబోనని యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తానని రాజ్‌నాథ్ తెలిపారు. పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ సంయుక్తంగా నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ డేటా దిగ్విజయ్‌సింగ్‌కు చేదు అనుభవం ఎదురు కానున్నదని చెపుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఒక్కసీటు కూడా రాదని పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ ఎగ్జిట్‌పోల్స్ సంస్థలు స్పష్టంచేసాయి. మధ్యప్రదేశ్‌లో 2019లో కాంగ్రెస్‌కు ఒక్కసీటు మాత్రమే వచ్చిందని, రాజ్‌గడ్‌సీటు బిజెపి ఖాతాలో పడింది. ఎగ్జిట్ పోల్స్‌ప్రకారం ఈసారి కూడా ఈసీటు బిజెపి పరం అవుతుందని అంచనావేసాయి. దిగ్విజయ్ సింగ్‌పై బిజెపి రోడ్మల్ నాగర్‌ను పోటీకి దించింది. 2014, 2019లలో రాజ్‌గడ్ లోక్‌సభ ఎన్నికల్లో రోడ్మల్ విజయం



సాధించారు. ఎగ్జిట్‌పోల్ ఫలితాలు ఈసారి కూడా రోడ్మల్‌కే విజయ సంకేతాలు చూపిస్తున్నాయి.

## తోటి ఖైదీల చేతిలో ముంబయి పేలుళ్ల దోషి హత్య



**ముంబయి, జూన్ 2:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసు దోషిని ఖైదీలు జైలులో హత్యచేసారు. ఒక ఇనుపపైపుతో ఆతడి తలపై కొట్టి చంపారు. కొల్హాపూర్‌లోని కొలాబా సెంట్రల్ జైలులో ఈసంఘటన జరిగింది. 1993 మార్చి 12న ముంబయిలో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో 257 మంది మరణించగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఈ కేసులో దోషి అయిన 59 ఏళ్ల మున్నా అలియాస్ మహ్మద్ ఆలీఖాన్‌అలియాస్ మనోజ్‌కుమార్‌భవర్‌లాల్ గుప్తా జైలులో జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఆదివారం జైలులోని బాత్‌రూమ్‌ప్రాంతంలో స్నానం చేయడంపై ఆలీఖాన్ ఇతరఖైదీలమధ్య వాగ్వాదంజరిగింది. దీనితో కొంతమంది ఖైదీలు డ్రైనేజికి చెందిన ఇనుప పైప్‌తో ఆతడి తలపై కొట్టారని జైలు అదికారులు తెలిపారు. తలపగిలి తీవ్రంగా గాయపడిన ఖాన్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారని జైలు అదికారులు తెలిపారు. మరోవైపు జైలులో దాడిచేసి మహ్మద్ అలీఖాన్ ను హత్యచేసిన నిందితులను ప్రతీక్ అలియాస్ పిల్యా సురేష్‌పాటిల్, దీపక్ నేతాజీ ఖోట్, సందీప్ శంకర్‌చవాన్, రీతురాజ్ వినాయక్ ఇనామ్‌దార్, సౌరభ్ వికాస్‌లుగా గుర్తించామని కొల్హాపూర్ పోలీసులు తెలిపారు. ఈ ఐదుగురిపై హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 'పోల్' పదనిసలు



ఆదివారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపిన ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ తదితరులు

## లోక్‌సభ ఎన్నికల విధుల్లో 33 మంది సిబ్బంది మృతి

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఎండల వేడిమిని తట్టుకోలేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొన్న 33 మంది సిబ్బంది శనివారం ఎండల కారణంగా మృతి చెందారు. వీరిలో హోంగార్డులు, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల తుది దశ పోలింగ్ శనివారంతో ముగిసింది. ఏడో విడత పోలింగ్‌లో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని 13 నియోజకవర్గాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. అత్యధిక వేడి కారణంగా 33 మంది ఎన్నికల సిబ్బంది మరణించారని ఉత్తరప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా తెలిపారు. బల్లియా లోక్‌సభ నియోజకవర్గంలోని సికందర్‌పూర్ ప్రాంతంలోని ఓ బూత్‌లో ఓటరు కూడా మృతి చెందాడని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద నిలబడి ఉన్న ఓటరు రామ్‌బదన్ చౌహాన్ స్పృహతప్పి పడిపోయాడని వెంటనే ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఆయన చని



పోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. వివిధ నియోజకవర్గాల్లో పోలింగ్ సిబ్బంది మృతి చెందడంపై సమగ్ర నివేదిక సమర్పించాలని అన్నిజిల్లాల కలెక్టర్లను సిఇఒ రిన్వా ఆదేశించారు.

**మృతుల కుటుంబసభ్యులకు పరిహారం:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధినిర్వహణలో మృతి చెందిన ఎన్నికల సిబ్బంది కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల పరిహారం అందజేస్తామని ఉత్తరప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా తెలిపారు.

## ఎగ్జిట్‌పోల్స్ కాదు మోడీ మీడియా పోల్స్
### రాహుల్ సెటైర్లు

**న్యూఢిల్లీ, జూన్ 2:** కేంద్రంలో బిజెపి రికార్డు స్థాయిలో మూడోసారి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనావేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఇవి ఎగ్జిట్ పోల్స్ కావని మోడీ మీడియా పోల్స్ అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై చర్చించడానికి ఇండియా కూటమి నేతలు శనివారం సమావేశం అయ్యారు. ఈభేటీ అనంతరం రాహుల్‌గాంధీ మీడియాతోమాట్లాడారు. ఎన్నికల్లోప్రతిపక్ష ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుందని



ధీమా వ్యక్తంచేసారు. కానీ శనివారం విడుదలయిన వివిధ సంస్థల ఎగ్జిట్‌పోల్స్ కేంద్రంలో ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని వెల్లడించాయి. ఇండియా కూటమి ప్రతిపక్ష హోదాతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని చెప్పాయి.

## కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్‌కు ఎన్నికల సంఘం తాఖీదు




**న్యూఢిల్లీ, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికలకు ఓట్లలెక్కింపు ఈనెల 4వ తేదీ జరగనుండగా 150 మంది జిల్లా మేజిస్ట్రేట్లు కలెక్టర్లతో హోంమంత్రి అమిత్‌షా ఫోన్‌లో మాట్లాడారంటూ కాంగ్రెస్ అధికారప్రతినిది జైరామ్ రమేష్ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. ఇందుకు సంబంధించిన వాస్తవ సమాచారాన్ని తమకు అందచేయాలని జైరామ్ రమేష్‌ను కోరింది. ఎన్నికల సంఘం ఆయనకు ఒక లేఖను పంపించింది. ఓట్ల లెక్కింపు అనేది ప్రతి రిటర్నింగ్ అధికారి పవిత్రబాధ్యత. బాధ్యతకలిగిన అనుభవజ్ఞుడైన సీనియర్‌నేత చేసిన వ్యాఖ్యలు అనుమానాలు లేవనెత్తేలా ఉన్నాయి. విస్తృత ప్రజాప్రయోజనాల రీత్యా దీన్ని ఈసీ తక్షణమే పరిష్క రించాలి. డిఎంలపై ఎలాంటి ప్రభావం పడినట్లు మా వద్ద సమాచారం లేనప్పటికీ రమేష్ అంత బలంగా ఆరోపణలుచేసినందున ఆ వివరాలు అందించాల్సిందిగా ఈసీ కోరుతోందని రమేష్‌కు రాసిన లేఖలో స్పష్టంచేసింది. నిజానికి జైరామ్‌రమేష్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇప్పటివరకూ 150 మంది డిఎంలు కలెక్టర్లతో మాట్లాడారని బిజెపి ఎంత నిరాశానిస్పృహల్లో ఉందో దీనిని బట్టే తెలుస్తోందని జైరామ్‌రమేష్ అన్నారు. ఈనెల 4న ప్రజల మనోభీష్టం వెల్లడి కానుందని, మోడీ, షా, బిజెపికి ఉద్వాసన, ఇండియా జనబంధన్ విజయం సాధిస్తుందని అన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకూడదని, రాజ్యాంగాన్ని తప్పనిసరిగా పరిరక్షించాల్సి ఉంటుందని పోస్టుచేసారు.

## మూడోసారి మోడీ ప్రధాని అయితే గుండు గీయించుకుంటా..
### ఢిల్లీ ఆప్ అభ్యర్థి సోమ్‌నాథ్ భర్తీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుంది, బిజెపి సార్థ్యంలోని ఎన్డీయే గెలవబోదని ఆమ్ ఆద్మీపార్టీ సీనియర్ నాయకుడు ఇండియా కూటమి అభ్యర్థి సోమనాథ్ భర్తీ అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌పై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నరేంద్రమోడీమూడోసారి ప్రధానమంత్రి అయితే తాను గుండు గీయించుకుంటానని అన్నారు. తన సోషల్‌మీడియా ఖాతాలో ఈ వ్యాఖ్యలు పోస్టుచేసారు. నామాటలు గుర్తుపెట్టు కోండి. మోడీ మూడోసారి ప్రధాని అయితే నేను గుండు గీయించుకుంటాను అని అన్నారు. ఎగ్జిట్‌పోల్స్ తప్పు అని నాల్గవ తేదీ రుజువు అవుతుందని, మోడీ తిరిగిప్రధాని కాలేరని, ఢిల్లీలోని మొత్తం ఏడుస్థానాలు ఇండియా కూటమి గెలుస్తుందని ఆయన అన్నారు. ఎగ్జిట్‌పోల్స్‌కు మోడీభయం ఉంది అందుకే ఆయన ఓడిపోతారనిచెప్పలేదు. ఓటర్లు బిజెపికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ఓట్లువేసారని ఆయన అన్నారు. మరొక ఆప్‌నేత సంజయ్‌సింగ్ కూడా ఎగ్జిట్‌పోల్స్‌పై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. ఎగ్జిట్ పోల్స్‌లో అవకతవకలు జరిగాయని అసలు ఓటురు సెంటిమెంట్‌ను ప్రతిబింబించేలా లేవని విమర్శించారు. ఈ ఎగ్జిట్‌పోల్‌ను బిజెపి కార్యాలయంలో సిద్ధంచేసారని ఛలోక్తులు వేసారు. తమిళనాడులో బిజెపికి 34శాతం ఓట్లు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా అన్ని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆప్‌కి ఒక్కసీటురాదంటే ఎవరునమ్ముతారని అన్నారు. ఇండియా కూటమినేతలు పంచుకున్న జనతాకా ఎగ్జిట్‌పోల్ ప్రకారం తమ కూటమికి 295కి పైగా స్థానాలు వస్తాయని సంజయ్ సింగ్ అన్నారు.



ఆదివారం అసోంలో వరదముంపు తీవ్రస్థాయికి చేరిన దృశ్యం

# శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

## 30వేల మంది దర్శనం

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ

### ఆరువేల రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 2 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్ప దోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ ఎస్వి నాగేశ్వరరావు వివరించారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 4440 మంది కాగా రాహు కేతు దోష నివారణ పూజలు ఆరు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 81 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 18 జరిగాయి. అర్చనలు 82, గోపూజలకు 65మంది దీపారాధన 13 హోమాలు 8జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బసకోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. వాటికి సంబంధించి కూడా సమాచారంలేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జన సందడి

# తిరుమల కొండలను మింగేస్తున్న అనకొండలు

### శుభ్రమైన మంచినీరు, ఆహార భద్రతా ప్రమాణాలు కరవు

### ఇవో తోపాటు పాలకవర్గం మొద్దునిద్ర

### కొండపై దందాకు త్వరలో బుద్ధిచెప్పనున్న దేవదేవుడు

### మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**అమరావతి, జూన్2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల కొండలను మింగే అనకొండలు తయారయ్యాయని, జగన్ రెడ్డి అండ్ కో తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. తిరుమల దేవస్థానంలో దోపిడీకి అడ్డూఅదుపు లేకుండా పోతోందని ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు సరఫరా చేస్తున్న నీరు, ఆహారం పూర్తిగా అపరిశ్రుభంగా ఉన్నాయన్నారు. కనీస ఆహార భద్రతా ప్రమాణాలను పాటించటం లేదని ధ్వజమెత్తారు. టిటిడి ఈవో ధర్మారెడ్డి మొద్దనిద్ర పోతున్నారని, హెల్త్ ఆఫీసర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తమ మొద్దునిద్ర వీడాలన్నారు. కేంద్ర హోంశాఖ నియమించిన కమిటీ విషయాలను బయటపెట్టేవరకు టిటిడి అధికారులు ఏం చేస్తున్నారోతెలియటం లేదన్నారు. లక్షలాది మంది దేశవ్యాప్తంగా స్వామివారిని దర్శనం చేసుకునేందుకు వస్తున్నారని, వీరికి కనీసం నాణ్యమైన, శుభ్రమైన మంచినీరు, ఆహారం కూడా అందించలేని పరిస్థితిలో టిటిడి ఉన్నదంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. తిరుమల కొండపైన భక్తులకు నీరు సరఫరా చేసే జలాశయాలు గోగర్భం, ఆకాశగంగ, కుమార ధార, పసుపుధార జలాశయాలను ఎన్నిసార్లు పరిశుభ్రం చేశారో? తెలపాలన్నారు. ఈ నీటికి రక్షణ ఉందా? అని ప్రశ్నించారు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారా,? అని కేంద్ర హోంశాఖ పరిశీలించే వరకు మీకు జ్ఞానోదయం కలగలేదా? అని నిలదీశారు. కోట్లాది రూపాయలను దుబారా చేస్తున్నారు గానీ, భక్తులకు సరైన



నాణ్యమైన శుభ్రమైన మంచిను అందించటానికి ఖర్చుపెట్టలేరా అని ప్రశ్నించారు. టిటిడి వార్షిక బడ్జెట్ రూ.4వేల కోట్లు ఖర్చుపెడుతన్నారని, మరి భక్తులకు రూ.4కోట్లు కూడా ఖర్చుపెట్టలేరా అన్నారు. జీతాలు తీసుకోవటం, విఐపిల సేవలో తరించటం తప్పించి సామాన్య భక్తుల సమస్యలను, కష్టాలను గాలికి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుమల కొండపై ప్లాస్టిక్ నిషేధం పేరుతో మంచినీటి మాఫియా కొనసాగుతోందని అన్నారు. ఒకనీటి సీసా రూ.60 కి అమ్ముకుని భక్తుల రక్తం పీలుస్తున్నారని, అడిగే నాథుడే లేరన్నారు. తిరుమల కొండపై ఏ హోటల్‌లోనూ ధరల పట్టిక కన్పించదని, హోటళ్లన్నీ వైఎస్సార్సీ మాఫియా చేతుల్లో నడుస్తున్నాయని ఆరోపించారు.

అన్నప్రసాదం నాణ్యతా ప్రమాణాలు లేవని, గతంలో అన్నదాన సత్రంలో నాసిరకం భోజనాలు పెడుతున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేసినా, వీడియోలు వైరల్ చేసినా అధికారుల్లో చలనం లేదన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు నాణ్యతలేని వస్తువులను కొనుగోలుచేయటం వల్లే అన్నదానంలో భోజనాలు, ప్రసాదాలు నాసిరకంగా ఉంటున్నాయని అన్నారు. హిందూ ధార్మిక క్షేత్రంలో ఉన్న అద్దె గదులు దుర్గంధభరితంగా ఉన్నాయన్నారు. ఇవన్నీ స్వామివారు చూస్తున్నారని, కొండపై జరుగుతున్న దందాకు ఏదోఒక రోజు స్వామివారు తగినవిధంగా బుద్ధిచెబుతున్నారని. ఇప్పటికైనా అధికారులు మేల్కొని భక్తులకు నాణ్యమైన మంచినీరు, ఆహారం అందించాలని , సామాన్య భక్తులు ఉండే గదుల్లో సౌకర్యాలు కల్పించాలని టిడిపి డిమాండ్ చేస్తోందన్నారు.

## సోనియా, మీరాకుమారి, సుష్మాస్వరాజ్‌కు

# తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం

### ఆవిర్భావ వేడుకల్లో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ చరిత్ర పుటల్లో సోనియాగాంధీ, మీరా కుమారి, సుష్మాస్వరాజ్‌లకు ప్రత్యేక స్థానం ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంలో ఈ ముగ్గురు మహిళా నేతల కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది అంటే అందులో మొట్టమొదటి త్యాగం... సాహసం సోనియా గాంధీ గారిది. ఆనాడు యుపిఏ చైర్‌పర్సన్ ఉక్కు సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వారు ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.

బాబూ జగ్జీవన్‌రామ్ కూతురు మీరా కుమారి అప్పుడు లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారని, ఒక మహిళగా కన్న తల్లిగా పిల్లలను కోల్పోతే ఒక ఆవేదన ఎట్లుంటదో తెలిసిన అమ్మగా... మీరాకుమారి ఆ రోజు సంపూర్ణమైన సహకారాన్ని అందించారన్నారు. తెలంగాణ బిల్లును లోక్‌సభలో ఆమోదించడంలో అత్యంత కీలకమైన బాధ్యతను పోషించా రన్నారు. ఆనాడు బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ ఆనాడు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా సంపూర్ణ సహకారం అందించారన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదించటంలో రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో తన సంపూర్ణ సహకారాన్ని అందించారన్నారు. ఈ ముగ్గురు మహిళా నేతలు చేసిన త్యాగాలు, అందించిన సహకారం తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఆడబిడ్డల సాక్షిగా సోనియా గాంధీకి, మీరా కుమారికి, సుష్మాస్వరాజ్‌కు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ చరిత్ర పుటల్లో మీ త్యాగానికి, మీరు తీసుకున్న గొప్ప నిర్ణయాలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు.



# వెలుగుల రేడుకు ఆరాధనలు



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి మొమెంటో అందచేస్తున్న ఆలయ ఇఒ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, జూన్ 2, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సూర్యోపాసనను పండితులు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, అరుణ పారాయణ, ద్వాదశ సూర్యోపాసన, ఆదిత్య హృదయం పఠిస్తూ వెలుగుల రేడు దినకరుని పూజించారు. అలాగే శ్రీచక్ర నవావరణార్చన, కుంకుమపూజ, శాంతికళ్యాణం, చండీహోమం తదితర నిత్యఆర్జిత సేవలు యథావిధిగా నిర్వ హించారు. ఆక్రమంలో ఆలయంలో పలువిభాగా లను ఆలయ ఈవో కెఎస్ రామారావు పర్య వేక్షించారు.

**దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు:** దుర్గమ్మను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్‌రెడ్డి, ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఒ కెఎస్ రామారావు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా ఆదివారం దుర్గమ్మ ఆలయంలో విద్యాధరపురంకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం బృందం కుప్పా కృష్ణవేణి నేతృత్వంలో శిష్యబృందం చైత్ర, పూర్వజ, శ్రీహాస, రోషిక, తన్వీ, కావ్య, హేమశ్రీ, యిశ్విత, సంహిత, తపస్వి, నాగ తేజస్వీ'లు కీర్తనలకు అనుగుణంగా నృత్యాభినయంతో ఆహుతుల మన్ననలందుకున్నారు.



వంట షెడ్డులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆలయ ఇఒ

# కె-సెట్ 2024 ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ప్రభంజనం

### అన్ని విభాగాల్లో 100లోపు 92 ర్యాంకులు.. 1000లోపు 399 ర్యాంకులు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** విద్యారంగ అగ్రగామి నారాయణ మళ్లీ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కె-సెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో కదంతొక్కారు. కె -సెట్ స్టేట్ 1, 2, 2, 2, 2, 3, 3, 4, 4, 4, 4, 6, 6, 7, 7, 9, 9, 10, 10 వంటి 10లోపు 19 అత్యుత్తమ ర్యాంకులతో 100లోపు 92 ర్యాంకులు కైవసం చేసుకుని నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అలాగే వివిధ కేటగిరీల్లో రెండు విభాగాల్లో 1000 లోపు 399 అత్యుత్తమ ర్యాకులు కైవసం చేసుకున్ని నంబర్ 1 స్థానం కైవసం చేసుకుందని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్లు డ్టార్ పి సింధూర నారాయణ, పి శరణి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ నారాయణ విజయప్రస్తానం నిరంతరాయంగా కొనసాగు తోంద న్నారు. గతక ఒన్ని సంవత్సరాలుగా కె-సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ మరియు మెడికల్ విభాగాల్లో స్టేట్ టాప్ ర్యాంకులు కైవసం చేసకొని చరిత్ర నెలకొల్పామన్నారు. నారాయణ కాలేజీలు నెలకొల్పిన అనతికాలంలోనే పీయూ, జేఈఈ-మెయిన్, అడ్వాన్స్‌డ్, కోమెడ్-కె వంటి పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే జాతీయస్థాయిలో నిర్వహించే నీట్‌కి అత్యుత్తమ ప్రణాళికతో బోధన అందిస్తున్నట్లు తెలిపారు. తద్వారా నీట్‌లోనూ దిబెస్ట్ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయాలను సాధించడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తో, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, ఎక్స్‌పర్ట్‌చే రూపొందించిన స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువాటి టెస్ట్‌లు, వారిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు వారు చెప్పారు. అలాగే నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె పునీత్ మాట్లాడుతూ కర్ణాటకలో ఇంతటి ఘనవిజయం సాధించినందుకు సంతోషం వ్యక్తం చేశరు. విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విధంగా కర్ణాటకలోని అన్ని ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో నారాయణ విద్యా ర్థులు టాప్ ర్యాంకులు కైవసం చేసుకునేలా జాగ్రత్తలు వహిస్తున్నట్టు తెలిపారు. ఇక ముందు అధిక స్థాయి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపం చంలో నిలబడేందుకు పోటీ తత్వం అలవర్చుకునేలా ఆలోచనా ధోరణుల్లో మార్పు రావాలని సింగరేణి ఉద్యో గులు, కార్మికులకు సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యలయంలో ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మనం పనిచేస్తూ యంత్రాలను కూడా పనిచేస్తేనే సంస్థను ముందుకు తీసుకెళ్లగలమని, లేకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. అందరూ పనిచేయడంతోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలో అత్యధికంగా 37,500 కోట్ల రూపాయల టర్నోవర్‌తో సరికొత్త రికార్డు నమోదైందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా బొగ్గును ఉత్పత్తిని పెంచాలని చెప్పారు. బొగ్గు బ్లాక్‌ల విస్తరణ, కొత్త వాటిని ప్రారంభించాల్సి ఉందన్నారు. కేవలం బొగ్గుకే పరిమితం కాకుండా విద్యుత్, ఇనుము, రాగి తదితర ఉత్పత్తులను చేపట్టాల్సి న పరిస్థితి తప్పదని తెలిపారు.

# వర్షంలో తడుస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు

# వీక్షించిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్, సిఎం రేవంత్‌రెడ్డి

### జైతెలంగాణ నినాదాలతో మార్మోగిన ట్యాంక్‌బండ్

### ఫ్లడ్‌లైట్ల వెలుగులతో సాగరతీరం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:** ట్యాక్‌బండ్‌పై తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ముందుగా రాష్ట్ర గవర్నర్ సిపి. రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జ్యోతిని వెలిగించి లాంఛనంగా పదేళ్ళ పండుగను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,



టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, ఎంపి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్లూరి వెంకట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపి రవిగుప్త, కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి,, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కిక్కిరిసిన ప్రజల మధ్యంలో గవర్నర్, సిఎంలు కలియ తిరుగుతూ ప్రజలకు అభివాదం చేశారు. ఆనంద సంతోషాలతో జరుపుకున్నారు. కళాకారుల ప్రదర్శనలు అందరిని అలరించాయి. చెంచులు, బీంసా కళాకారులు, కొండకొనల్లో వెండి వెన్నెలు పంచుతున్న కళాకారులు అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చారు.

రేణుక బృందం లంబాడ నృత్యాలు నిర్వహించారు. పదేళ్ళ పండుగ సంబురాలు అద్భుతంగా సాగాయి. 70 నిమిషాల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ పదేళ్ళ సంబురాలను చూడటానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఓ వైపు నగరంలో వర్షం పడుతున్నా కూడా వేడుకలను తిలకించేందుకు ప్రజలు అత్యధికంగా రావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిటకిటలాడాయి. వీక్షకుల కోసం ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేశారు. వర్షంలో తడుస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన గవర్నర్ రాధాకృష్ణణ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీక్షించడం విశేషం. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ళను తిలకించారు. ముందుగా మద్దూరి డ్యాన్స్, గోండ్ల గుస్సాడి, చెంచు, కోయ గిరిజన కళాకారూపాలు, అదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు బైండ్ల కళాకారులు భారత, రామాయణ ఇతిహాసాలు ప్రదర్శించారు. వీరంతా సొంతంగా వారి ఆహార్యాన్ని తీర్చిదిద్దుకుని ముస్తాబై వచ్చి ప్రదర్శనలు నిర్వహించారు. డప్పు కళాకారులు లయబద్ధంగా విన్యాసాలు నిర్వహించారు. కల్చరల్ కార్నివాల్ విచిత్ర వేషధారణలు కళాకారులు వారి అనందానికి ఉత్సాహాన్ని అందించారు.

చివరగా పోలీసుబ్యాండ్ మాజిద్ 7వ బెటాలియన్, 8వ బాటాలియన్ దశరథరామిరెడ్డి నిర్వహించారు. తెలంగాణకు నృత్యనీరాజనం నృత్య కార్యక్రమం అద్భుతంగా సాగింది. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్‌బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వరకు భారీ ఫ్లాగ్‌వాక్ నిర్వహించారు. ఫ్లాగ్ వాక్‌లో 5వేల మంది పాల్గొనగా ఈ కార్యక్రమం జరుగుతున్నంతసేపు 'జయ జయహే తెలంగాణ' ఫుల్‌వర్షన్ గీతం విడుదల చేశారు. కార్యక్రమం ముగింపుగా పది నిమిషాల పాటు హుస్సేన్‌సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా ఫైర్‌వర్క్స్ ఆకర్షణగా నిలిచింది.

## రాష్ట్ర గీతం రూపకర్త అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి ఘన సత్కారం

రాష్ట్ర గీతం రూపకర్త కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిలను రాష్ట్ర గవర్నర్ సిపి. రాధాకృష్ణణ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

**మనువడితో కాసేపు..**

కాగా ట్యాంక్‌బండ్‌పై జరుగుతున్న తరుణంలో సిఎం రేవంత్ రెడ్డి తన మనుమడితోసరదాగా గడిపారు. ఈ సందర్భంగా గవర్నర్ రాధాకృష్ణణ్‌కు పరిచయం చేశారు.

**పోలీసుల వలయంలో ట్యాంక్‌బండ్**

ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మూడంచెలుగా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. గవర్నర్, సిఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరు కావడంతో భద్రతను కట్టుదిట్టంచేశారు.

# పసికూనపై వెస్టిండీస్ గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో పపువా న్యూగునియా ఓటమి

**గయానా,జూన్ 2:** టి20 ప్రపంచకప్ టోర్నీలో రెండో మ్యాచ్‌గా జరిగిన పపువాన్యూగునియా వెస్టిండీస్ జట్లమధ్య మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన పసికూన పపువాన్యూగునియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 136 పరుగులుచేసి వెస్టిండీస్‌కు 137 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన వెస్టిండీస్ బ్యాటర్లు విజృంభించి ఐదు వికెట్ల నష్టానికి ఆరు బంతులు మిగిలి ఉండగానే 137 పరుగులుచేసి విజయం సాధించారు. వెస్టిండీస్‌లో రస్సెల్ అల్జారీ జోసెఫ్‌లు చెరో రెండు వికెట్లతో చేసారు. భారీ స్కోరు చేయలేకపోయినా గౌరవప్రదమైన స్కోరును పపువాన్యూగినియా అందుకుంది. టాస్ గెలిచినవిండీస్ కెప్టెన్ రోవ్‌మన్‌పావెల్ బలింగ్ ఎంచుకున్నాడు. విండీస్ బౌలర్లు గునియా జట్టును ఆరంభంలోనే దెబ్బతీసారు. ఓపెనర్ టోనీ ఉఆ రెండుపరుగులకే ఔట్ కాసేపటికే లిగా సయాకా ఒకే ఒక్కపరుగుచేసి వెనువెంటనే పెవిలియన్ వీడారు. వెంటవెంటనే 50 పరుగులుకు నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈ దశలో బౌఅర్థసెంచరీ పూర్తిచేసుకోవడం, ఛార్లెస్ ఎమిని 12తో కలిసి ఐదో వికెట్‌కు 44 పరుగులు సాధించడంతో విండీస్ ధాటికి కొంతవరకూ తట్టుకోగలిగింది. తర్వాత బ్యాటింగ్‌లోకివచ్చిన వెస్టిండీస్ ఆడుతూ పాడుతూ విజయం సాధించింది.




8లో

## ప్రత్యేక అలంకరణలో నూకాంబిక అమ్మవారు

- 50 వేల గాజులతో భక్తులకు దర్శనం
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ




నగరానికి విచ్చేసిన వైసిపి రాజ్యసభ ఎంపి, ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి ఆదివారం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు - ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 3 జూన్, 2024


## ఎగ్జిట్ పోల్స్‌తో కూటమిలో ఉత్సాహం

- అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్


8లో

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

- అధ్యక్షా... అనేదెవరో..? - మరికొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు
- మంగళవారంతో ఉత్కంఠకు తెర
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

8లో



## సర్వేల్లో కూటమి అనుకూల ఓటింగ్ సరళి స్పష్టం

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భీమిలి కూటమి అభ్యర్థి, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

8లో




## రాష్ట్ర స్థాయి ప్రో ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీలు

గోడపత్రిక, ట్రోఫీని ఆవిష్కరించిన మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు


8లో



## విశేషంగా స్వర్ణపుష్పార్చన

**సింహాచలం, జూన్ 2, ప్రభాతవార్త :**

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామి వారికి ఆదివారం స్వర్ణపుష్పార్చనను విశేషంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ కల్యాణమండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవింద రాజస్వామి ,శ్రీదేవి, భూదేవిను వేంజిపచేశారు. అనంతరం 108 స్వర్ణ సంపెంగపుష్పాలతో అర్చకు లు స్వామికి ఆష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. పూజలో పాల్గొన్న ఉభయ దాతలకు స్వామి ప్రసాదం ,శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఉత్తర నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కెకె రాజు


8లో

## అభ్యర్థుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల తరలింపు

పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున


10లో

## మందు బాబులకు మందు దొరికిందోచ్

-మూడ్రోజుల నిషేధంతో మద్యం దుకాణాల వద్ద మందుబాబుల క్యూ


8లో

## ఏ నియోజకవర్గం ఓట్లు ... ఎక్కడ లెక్కిస్తారంటే?


8లో

## టిడిపి కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ

- పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తదితర నేతలు


8లో

## దొంగలకు అర దండాలు

- మే నెలలో 83 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు - రూ.53,40,340 సొత్తు అపహరణ
- 86 మంది నేరస్థులు అరెస్ట్ - రూ.37,63,170 చోరీ సొత్తు స్వాధీనం - చాట్‌బాట్, సీఈఆర్‌ల ద్వారా330 సెల్‌ఫోన్లు రికవరీ - మీడియా సమావేశంలో క్రైమ్స్ డిసిపి వెంకటరత్నం వెల్లడి


8లో

## నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



- ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాసరావు
- వైఎస్ మూర్తి ఆడిటోరియంలో మీడియా సమావేశం

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- పీఎంపాలెం సీఐ రామకృష్ణ

8లో

## ఎన్నికల కౌంటింగ్‌కు మూడంచెల భద్రత


8లో

- సున్నితమైన ప్రదేశాలలో 5 ప్రత్యేకమైన పికెట్ ఏర్పాటు
- స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద 3 ప్రత్యేక చెక్‌పోస్టులు
-144 సెక్షన్ అమల్లో ఉన్నందున జనం గుమిగూడరాదు
-ఫలితాలు వచ్చేంత వరకు అల్లర్లు జరగకుండా ప్రత్యేక గస్తీ
- ముఖ్యమైన నేతలకు షాడో టీమ్‌లు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జాయింట్ సిపి ఫకీరప్ప

# కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చిన టీడీపీ నేతలు

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారు. మంగళవారం జరగబోయే ఓట్ల లెక్కింపులో పాల్గొనబోయే ఏజెంట్లకు తగిన సూచనలు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఉమ్మడి విశాఖ జిల్లా , అనకాపల్లి , అరుకు , విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఉన్న 34 నియోజకవర్గాల నుంచి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్లే ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవిరావు, రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ పిఎస్ నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, పిఎంజి బాబు, చోడవరం నియోజకవర్గం బిజెపి పరిశీలకులు ఈర్లే శ్రీరామమూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయం కార్యదర్శి మొదలవలస రమేష్, విజయనగరం జిల్లా మీడియా కోఆర్డినేటర్ బిఎస్వీవీ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్లకు కెకె రాజు ఆధ్వర్యంలో శిక్షణ

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో వైసీపీ తరుపున ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ల శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, జివిఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాధం పేడాడ రమణికుమారి పీలా వెంకటలక్ష్మి, మాజీ వుడా చైర్మన్ రవిరాజు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కంటిపాము కామేశ్వరి సారిపిల్లి గోవింద్ రెయ్యి వెంకటరమణ, సాడి పద్మారెడ్డి వావిలపల్లి ప్రసాద్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు రవిరాజు, మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు , కౌంటింగ్ ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త:

మంగళవారం మనందరికీ ప్రత్యేకమైన రోజు ... నేతల తలరాతలు మార్చే రోజు, అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల గుండెల్లో రైళ్లను పరుగెత్తిస్తున్న రోజు, ఇంచుమించు రెండు నెలల పాటు హోరాహోరీగా బరిలో తలపడి, మాటల తూటాలతో హోరెత్తించారు. విజేతలు ఎవరో...పరాజితులు ఎవరో తేలేది అరుదైన రోజు మరికొద్ది గంటల్లో ఓటరు తీర్పు వెలువడే బిగ్ డే తమ నియోజకవర్గంలోని ఏ కాలనీ, ఏ ఆపార్ట్మెంట్, ఏ గ్రామం ఎవరివైపు మొగ్గు చూపాయోనని ఉత్కంఠను రేపుతున్న రోజూ. గెలుపెవరిదో ఓట మెవరిదో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఉన్న అభ్యర్థుల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడి ఉత్కంఠకు తెరపడనుంది, ఏఈపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఏమిటో వెల్లడి కానుంది.

**సర్వం సిద్ధం**

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది ఏపీలోని 175 అసెంబ్లీ 25 లోక్సభ స్థానాలకు మరి కొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది ఉదయం 8గంటలకు పోస్టల్ సర్వీస్ ఓట్ల లెక్కింపు అనంతరం 8.30 గంటలకు ఈవీఎంలలోని ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో విశాఖ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలైన ఓట్లను లెక్కించను న్నారు. అసెంబ్లీ లోక్సభ స్థానాలకు పో7లైన ఓట్లను వేర్వేరుగా లెక్కిస్తారు. ఒక్కో బల వద్ద మూడు కుర్చీలు వేశారు సూపర్వైజర్, సహాయ సూపర్వైజర్, సూక్ష్మ పరిశీలకులకు వీటిని కేటాయిస్తారు. వేదిక మీద వుండే ఆర్ఓ, ఎన్నికల పరిశీలకులు ఏఆర్ఓలు, అభ్యర్థులకు కనిపించే విధంగా 14 టెబుళ్లను ఏర్పాటు చేశారు. జిల్లాలో అసెంబ్లీ లోకసభ నియోజకవర్గాలకు 196 టేబుళ్ల ఏర్పాటు 140రౌండ్ల లో లెక్కింపు పూర్తి అవుతుంది. ఫలితాలు వెల్లడి కావడానికి మరి కొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉండడంతో అభ్యర్థులు ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానుల్లో క్షణక్షణానికి ఉత్సంఠ నెలకొంది మే 13న పోలింగ్ ముగిసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా స్ట్రాంగ్రూమ్ల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) భద్రపర్చారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వాటిని కంప్యూటర్లలో నిక్షిప్తం చేసేలా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు 176 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు కౌంటింగ్ వద్ద 144సెక్షన్ అమల్లో ఉంది.

**పోస్టల్ బ్యాలెట్...**

జిల్లాలో సర్వీస్ ఓటర్లతో కలిపి 25,681 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వస్తాయని భావించగా అసెంబ్లీ నియోజకవర్గాలకు 23,981 లోక్సభ నియోజకవర్గానికి 22,454 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. పార్లమెంటు పరిధిలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియను మూడు రౌండ్లలో నిర్వహిస్తారు. జిల్లాలోని అసెంబ్లీకు వచ్చేసరికి పార్లమెంట్తో కలిపే అన్ని ఏర్పాట్లుచేశారు. అదనంగా పెందుర్తి నియో జకవర్గానికి సంబంధించి మరొక మూడు రౌండ్లు పార్లమెంట్ పరిధిలో పెరుగుతాయి. అసెంబ్లీలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఐదు హాళ్లలో 22 టేబుళ్లు ఏర్పాటు చేసిన 15 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేస్తారు.

# ఏ నియోజకవర్గం ఓట్లు ... ఎక్కడ లెక్కిస్తారంటే?

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏయూలోని న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్సులో గ్రౌండ్ ఫ్లోర్లోని రూమ్ నెం. 5లో నిర్వహిస్తారు. పార్లమెంట్ ఓట్ల లెక్కింపు అదే బిల్డింగ్లో ఉన్న రూమ్ నెం.7లో లెక్కిస్తారు. తూర్పు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ న్యూ క్లాస్ రూమ్ కాం ప్లెక్స్లోని మొదటి అంతస్తు రూమ్ నెం.9 లోనూ అక్కడి పార్లమెంటు ఓట్లు లెక్కింపు రూమ్ .నెం.10లోను నిర్వహిస్తారు. దక్షిణ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కంప్యూటర్ సైన్స్ బ్లాక్లోని ఈ-క్లాస్ రూమ్లోనూ, పార్లమెంట ఓట్ల లెక్కింపు ప్రక్రియ అదే బ్లాక్లోని కంప్యూటర్ ఆర్గనైజేషన్ అండ్ ఆర్కిటెక్చరల్ ఎంబెడెడ్ సిస్టం ఐటీ ల్యాబ్ లోని మొదటి అంతస్తు రూమ్ నెం.ఎస్ఎఫ్-2లో జరగనుంది ఉత్తర నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్లోని మొదటి అంతస్తు రూమ్ నెం 1 లోనూ , పార్లమెంటు ఓట్ల లెక్కింపు అదే బిల్డింగ్లోని మొదటి అంతస్తు రూమ్ నెం. 5లో నిర్వహిస్తారు. పశ్చిమ నియోజకవర్గం ప్రక్రియ ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ బ్లాక్ సెమినార్ హాల్లో పార్లమెంటు ఓట్ల లెక్కింపు అదే బ్లాక్ లోని రూమ్ నెం. 3లో జరుగుతుంది. గాజువాక నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కెమికల్ ఇంజనీరింగ్ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ మొదటి అంతస్తులోని సెమినార్ హాల్లో నిర్వహిస్తారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో విశాఖ పార్లమెంటు కు పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయనగరం జిల్లాలోని లెండి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుంది.

# మందుబాబులకు మందు దొరికిందోచ్

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఈ నెల 3,4,5 తేదీల్లో మద్యం విక్రయాల్ని ప్రభుత్వం నిషేధించింది. ఈ నేపథ్యంలో మూడ్రోజులు పాటు మందు దొరక్కపోతే ఎలాగనే పోరాటంతో టూ మద్యం ప్రియులు ఆదివారం ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద క్యూ కట్టారు. ఏ బ్రాండ్ ఉన్నా ఇవ్వే యాలంటూ ఫోన్ పే చేసేశారు ఒక వ్యక్తికి మూడు బాటిళ్లు కంటే అధికంగా మద్యం విక్రయించే అవకాశం లేకపోవడంతో మిత్రబృందాల్ని తీసుకువెళ్లి కేసులకు కేసులు బీర్లను దేశేట్టుకుంటున్నారు. పనిలో పనిగా వ్యాపారస్తులు కూడా ఇదే అదనుగా మద్యం కొనుగోలు చేసి సోమ మంగళ, బుధవారాల్లో బాటుగా విక్రయించుకునేందుకు తహతహలాడుతున్నారు. నేతలు కూడా తమ అనుయాయుల్ని పంపి సీసాలను బ్లాక్ చేయిస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి మందుబాబులు బార్ల వైన్షాపుల వద్ద బారులు తీరారు.

# ఎగ్జిట్ పోల్స్కూటమిలో ఉత్సాహం

అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీన వెలువడనున్న ఫలితాలలో రాష్ట్రంలో టీడీపీ జనసేన, బిజెపి కూటమి విజయం సాధించడం ఖాయమని వెల్లడి చేసిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఏపీ కూటమిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం అనకాపల్లి లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమిదే విజయం అని చెప్పాయన్నారు. అలాగే నేషనల్ ఎగ్జిట్ పోల్స్ కూడా అటు కేంద్రంలో కూడా ఎన్ డి ఏ కూటమే విజయం సాధిస్తుందని పేర్కొన్నాయని గుర్తు చేశారు. అయితే వైసీపీ వారు మాత్రం తమ సొంత సర్వేలతో తృప్తి పడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి హ్యాట్రిక్ సాధిస్తుందని అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధించడం వల్ల రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగానే విజయం సాధించిన వెంటనే అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తోపాటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్రం సహకారంతో కృషిచేయడం లేకుండా కృషి చేస్తానని ఆ విధంగా ప్రజల ఋణం తీర్చుకుంటానని సీఎం రమేష్ హామీ ఇచ్చారు.

# ప్రత్యేక అలంకరణలో నూకాంబిక అమ్మవారు

అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారు ఆదివారం విశిష్ట రీతిలో భక్తులకు దర్శనమిచ్చారు. వైశాఖ మాసం ఏకాదశి రేవతి నక్షత్ర సందర్భంగా అమ్మవారికి భక్తులు సమకూర్చారు 50 వేల గాజులతో ప్రత్యేక అలంకరణ చేశారు. దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకుని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్లో ఉన్న భక్తులకు తాగునీరు , తదితర సౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారుల తెలియజేశారు. ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక జారీ ద్వారా వెయ్యికోట్ల సేకరణ

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త

ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్అనేది తదేశంలో అతిపెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ సంస్థ.ఇది సురక్షితమైన బాండ్స్ సామాజిక జారీ ద్వారా వెయ్యికోట్లు సేకరించనుందని ఐఐఎఫ్ఎల్ సమస్తఫైనాన్స్ ఎండి, సిఇఓ వెంకటేష్ తెలిపారు.మూలధన వృద్ధి, ఎస్జిపిలుఎంపిపిజి ఆసాధారకోసం ఇది ఉపయోగపడుతుం దన్నారు. బాండ్స్ 10.50 శాతం ఆఫర్ చేస్తున్నాయన్నారు. అధిక సంరక్షణ అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జారీ సోమవారం మొదలవుతుందని, జూన్ 14తో ముగుస్తుందని తెలిపారు.

# ఎన్నికల కౌంటింగ్కు మూడంచెల పటిష్ట భద్రత

విశాఖ క్రైమ్,జూన్ 2, ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో విశాఖ నగరంలోని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు విశాఖ జాయింట్ సిపి ఫకీరప్ప తెలిపారు. ఆదివారం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల కౌంటింగ్ సెక్యూరిటీ ఏర్పాట్ల వివరాను ఆయన వెల్లడించారు. మూడు అంచెల పటిష్ట భద్రతను ఏర్పాటుచేసామన్నారు. మొదటి అంచెలో కేంద్ర బలగాలు, రెండవ అంచెలో రాష్ట్ర సాయ్ధి దళం, ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ బలగాలు, మూడవ అంచెలో ఏసిపి, ముగ్గురు సిఐలు, ముగ్గురు ఎస్సైలు, 15 మంది కానిస్టేబుల్స్, 15 మంది ఎఆర్ పిసిలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.న ముగ్గురు ఆర్ఐలు ప్రతిరోజు 3 అంచెల బందోస్తును తనిఖీచేస్తారన్నారు. మొత్తం 7 నియోజకవర్గాల అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల ఈవిఎంలు భద్రపరిచిన 14 స్ట్రాంగ్రూమ్లన్నింటికి ఒక అడిషనల్ ఎస్పీ హోదా అధికారిని నియమించడమయ్యిందన్నారు. అదనంగా 4వ లేయర్ను కూడా ఏర్పాటు చేసి 5 మోటార్ ద్విచక్రవాహనాలతో 10 మంది సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నా మన్నారు. సున్నితమైన ప్రదేశాలలో ఐదు ప్రత్యేకమైన పికెట్లు ఎటువంటి అల్లర్లు జరగకుండా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ల వద్ద వాటి చుట్టూ సిసిటివి కెమెరాల సర్వేలెన్స ఏర్పాటు చేసి వాటిని పరిశీలంచడానికి కలెక్టరేట్, కమిసనరేట్లో ఒక ప్రత్యేక విభాగం ఏరాటు చేయడమైందన్నారు.కౌంటింగ్/స్ట్రాంగ్రూమ్లకు వచ్చే మార్గాలన్నీ, ముఖ్యకూడళ్ళు అని సిసిటివి పర్యవేక్షణలో ఉండేట్లు చర్యలు చేపట్టామన్నారు. నిరంతరం పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్ను స్ట్రాంగ్ రూమ్ల వద్ద ఏర్పాటు చేయడమయ్యిందన్నారు. స్ట్రాంగ్రూమ్ల వద్దకు అనధికార ప్రవేశాలు నిరోధించడానికి 3 ప్రత్యేక చెక్పోస్టలను ఏర్పాటు చేసామన్నారు. కౌంటింగ్ డే నాడు ఎటువంటి అల్లర్లు జరగకుండా సిటీ మొత్తం 137 పికెట్స్ను ఏర్పాటు చేసి 79 పెట్రోలింగ్ పార్టీలను నియమించడమైందన్నారు. ఆ రోజు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రతి నియోజకవర్గానికి ఒక క్యూ ఆర్టీను నియమించామన్నారు. 3వ అంచె నుండి ఏ ఒక్కరు తమ వాహనాలను లోపలకు తీసుకుని రాకుండా బయటే అభ్యర్థులు, గవర్నమెంట్ అధికారులు, మీడియా వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్కింగ్ స్థలాల్లో మాత్రమే వారి వాహనాలను పార్క్ చేసుకుని వెళ్ళాలన్నారు. కౌంటింగ్ ఏరియా నుండి 2 కిమీ పరిధిలోపల రెడ్జోన్గ ప్రకటించడమైందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉండటం వల్ల నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదన్నారు. కౌంటింగ్ జరుగుతున్నప్పుడు లేదా తుది ఫలితాలు వెలువడిన తర్వాత ఎటువంటి విక్టరీ ఊరేగింపులు లేదా ర్యాలీలు, బాణసంచాకాల్చడం నిషేధించడమైనదన్నారు. 230 ఇబ్బందికరమైన వాళ్ళు, 650 రౌడీషీటర్స్/హైపర్ఆక్టివ్పర్సన్స్/గొడవలకు, తగువులకు ముందుండే వారిని గుర్తించి వారిని బైండ్ఓవర్ చేయడమైందన్నారు. బైండోవర్ చేసిన వ్యక్తులు నిబంధనలు ఉల్లంఘించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బైండోవర్ చేసిన సమయంలో ష్యూరిటీగా ఇచ్చిన బాండ్ మొత్తం నగదురూపంలో గవర్నమెంట్కి చెల్లించవలసి ఉంటుందన్నారు. మీడియాకి ప్రత్యేకించి ఇచ్చిన పాస్లు ఉన్నవారిని మాత్రమే లోపలకి అనుమతిస్తామన్నారు. ముఖ్యమైన పార్టీ నేతలు/అభ్యర్థులకు షాడో టీంలను ఏర్పాట్లు చేయడమైనదన్నారు. కౌంటింగ్ డే రిజల్ట్ ప్రకటించిన అర్థరాత్రి వరకు అల్లర్లు/ గొడవలు లేదా దాడులు జరగకుండా ప్రత్యేక గస్తీ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులు ఆఫీసులు, ఇండ్ల వద్ద సిసిటివి కెమెరా ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించడమైనదన్నారు. అలాగే వారి ఇండ్లకు, ఆఫీసులకు వచ్చే మార్గములలో కూడా సిసిటివి కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. సోషల్ మీడియాలో అతస్యప్రచారాలు కానీ, ఫేక్ న్యూష్ కానీ ప్రేరేపించిన ప్రకటనలు చేసిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

# దొంగలకు అరదండాలు

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

విశాఖ నగరంలో పోలీసులు దొంగల వేట గావించి నేరస్తులకు బెండు తీశారు. ఈ ఏడాది మేలో నమోదైన డెకాయిటీ, దోపిడీ, ఇళ్ళ చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించధానికి పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ సిపి ఫకీరప్ప ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి దాదాపు నేరస్తులను కనిపెట్టారు. ఈ మేరకు ఆదివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స డిసిపి వెంకటరత్నం వీటికి సంబంధించిన వివరాలను తెలియచేసారు. ఈ ఏడాది మేలో నగరంలో మొత్తం 83 ఆస్తి నేరాలు నమోదైనట్టు డిసిపి తెలిపారు. ఈ నేరాల్లో సుమారు రూ.53,40,340లు విలువైన సొత్తు దొంగిలించబడిందని చెప్పారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 86 మంది నేరస్తులను అరెసుటచేసి వారి నుండి రూ.28,23,200లు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేధించిన 57 కేసుల్లో 1 డెకాయిటీకేఉ, 1 దోపిడీకేసు, 4 పగటిపూట ఇల్లు బద్ధలు కొట్టడం, 13 రాత్రి హౌస్లు పగులగొట్టడం, 4 స్నాచింగ్లు, 17 వాహనాల దొంగతనం, 17 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా, మే నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 193 సిసి కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. అఆగే క్రైమ్ పోలీసులు 139 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. మె నెలలో, సెంట్రల్ జైలు నుండి 31 మంది ఆస్తి నేరస్తులు విడుదలయ్యారనీ, జైలు నునంచి విడుదలైన వ్యక్తులై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అలాగే చాట్టాట్/ సీఇఆర్ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈనెలలో రూ.49.5లక్షలు విలువచేసే 330 ఫోన్లను రికవరీ చేసామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.3.94 కోట్లు విలువచేసే 2628 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.

# ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

విశాఖ క్రైమ్, జూన్ 2, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించడమైనదని ట్రాఫిక్ ఏడిసిపి జి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, ఈస్ట్ నార్త్ భీమిలి నియోజకవర్గం వర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఇంజనీరింగ్ కళాశాల న్యూ క్లాస్ రూమ్ బిల్డింగ్ నందు సౌత్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం లను ప్రిన్సిపల్ బిల్డింగ్ నందు, గాజువాక నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం లను కెమికల్ ఇంజనీరింగ్ బిల్డింగ్ నందు వెస్ట్ నియోజకవర్గానికి చెందిన ఈవీఎం లను ఇన్స్ట్రుమెంటేషన్ బిల్డింగ్ నందు పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్ లను న్యూ క్లాస్ రూమ్ బిల్డింగ్ దగ్గరలో భద్రపరచడం జరిగిందన్నారు. అక్కడే కౌంటింగ్ నిర్వహించబడునని చెప్పారు. ఇంజనీరింగ్ గ్రౌండ్ ను పార్కింగ్ కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ గ్రౌండ్ను ఆరు సెక్టార్లుగా విభజించడం జరిగిందనీ మొదటి సెక్టార్ను గాజువాక నియోజకవర్గానికి మూడువ సెక్టార్ను పెందుర్తి నియోజకవర్గానికి నాలుగవ సెక్టార్ ను ఈస్ట్ నార్త్ భీమిలి , సౌత్ నియోజకవర్గాలకు ఐదవ సెక్టార్ను ఉన్నతాధికారులకు ప్రెస్ వారికి ఆరవ సెక్టార్ను పార్లమెంటరీ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ సిబ్బందికి కేటాయించడం జరిగిందన్నారు. హెలిపాడ్ గ్రౌండును పోలీస్ సిబ్బందికి , అధికారులకు లాజిస్టిక్స్ వాహనాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈస్ట్, నార్త్, భీమిలి, సౌత్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ సిబ్బందికి కేటాయించడం జరిగిందన్నారు. హెలిపాడ్ గ్రౌండ్ను పోలీస్ సిబ్బందికి , అధికారులకు లాజిస్టిక్స్ వాహనాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈస్ట్ , నార్త్, భీమిలి, సౌత్ నియోజకవర్గానికి కౌంటింగ్ సిబ్బంది, పోటీ చేసిన అభ్యర్థుఉలు వారి ఏజెంట్లు మద్దిలపాలెం ఆర్చ్ వైపు నుంచి వచ్చి గ్రౌండ్లో పార్క్ చేసుకొనవలెను వెస్ట్ గాజువాక పెందుర్తి, నియోజకవర్గం నకు సంబంధించిన పోటీ చేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు కౌంటింగ్ సిబ్బంది త్రీటౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వైపు నుంచి వచ్చి ఇంజనీరింగ్ గ్రౌండ్ మెయిన్ గేట్ద్వారా లోపలకి వెళ్లి పార్కు చేసుకోవాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు వారి ఏజెంట్లు కౌంటింగ్ సిబ్బంది అందరూ సంబంధిత అధికారులచే ధ్రువీకరించబడిన గుర్తింపు కార్డులతో రావలెనన్నారు. వారు మద్దిలపాలెం జంక్షన్ వద్ద త్రీటౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద తనిఖీ చేసే పోలీస్ సిబ్బందికి చూపించి కౌంటింగ్ సెంటర్ కి రావాలని సూచించారు. మిగతా సాధారణ వాహనదారులు కు ప్రజలకు త్రీటౌన్ పీ ఎస్ జంక్షన్నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఎటువంటి అనుమతి లేదన్నారు. ఎవరికి కేటాయించిన సెక్టార్ లో వారు ఒక క్రమ పద్ధతిలో ద్విచక్రవాహనాల ఒకవైపు కారులను ఒకవైపుపార్కు చేసుకోవాలని మెయిన్ రోడ్డు బై ఎవరు పార్కింగ్ చేయరాదన్నారు. ఇంజనీరింగ్ గ్రౌండ్లో పార్కింగ్ చేసిన అనంతరం వెస్ట్ నియోజకవర్గానికి వర్గానికి చెందిన వారందరూ గర్ల్స్ హాస్టల్ దగ్గర ఉన్న గేటు ద్వారా నడుచుకుంటూ కౌంటింగ్ సెంటర్ కి చేరుకోవాలనిగాజువాక పార్కింగ్ ప్లేస్ దగ్గరలో గల మెట్ల ద్వారా నడుచుకొని కౌంటింగ్ సెంటర్కి వెళ్ళవలెనన్నారు పెందుర్తి నియోజకవర్గానికి చెందిన వారందరూ పెందుర్తి పార్కింగ్ స్థలానికి దగ్గరలో గల మెట్ల ద్వారా కౌంటింగ్ సెంటర్ కి చేరుకోవాలని, ఈస్ట్ నార్త్, భీమిలి, సౌత్ , పార్లమెంటరీ నియోజకవర్గం హాస్టల్ బ్యాలెట్ కి సంబంధించినటుడవంటి వారందరూ న్యూ క్లాసులో బిల్డింగ్ జంక్షన్లు చేరుకోని అక్కడి నుంచి సంబంధిత కౌంటింగ్ సెంటర్ లకు వెళ్లాన్నారుయ్ ప్రెస్ వాళ్ళు పార్కింగ్ చేసిన అనంతరం ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ బిల్డింగ్ పక్కన గల మీడియా సెంటర్ అయిన టెకిప్ సెంట్రల్ కాంప్లెక్స్ కు నడుచుకుని వెళ్లాలన్నారు. సెక్టార్లకు సంబందించిఐన లేఅవుట్ మ్యాపును 3టౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ నందు మద్దిలపాలెం అర్చనందు వైవిఎస్ ఆడిటోరియం జంక్షన్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటిని గమనించి వారికి కేటాయించిన సెక్టార్లో వారు పార్కింగ్ చేసుకోనవలిసిందిగా కోరారు.

# సర్వేల్లో కూటమి అనుకూల ఓటింగ్ సరళి స్పష్టం

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

పోలింగ్ రోజు రాష్ట్రమంతటా కనిపించిన కూటమి అనుకూల ఓటింగ్ సరళి సర్వేల్లో స్పష్టంగా వెల్లడైందని మాజీ మంత్రి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న అనంతరం మాజీ మంత్రి నెల్లూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న కసితో ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఏపీ ఓటర్లు బస్సులు కార్లు, రైళ్లలో రాష్ట్రానికి పోటెత్తారని, ఈ రోజు పోలింగ్ సరళి చూసినప్పుడే ఈ రకమైన ఏకపక్ష ఫలితాలు వస్తాయని అర్థమైందని చెప్పారు. అయిదేళ్ల నిరీక్షణ మరో రెండు రోజుల్లో ఫలించబోతోందని పేర్కొన్నారు. దేశంలోని విశ్వసనీయత గల సర్వే సంస్థలన్నీ కూటమి ఘన విజయాన్ని ఊహించాయని 53శాతం ఓట్ సేర్తో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 25ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని అధికార పార్టీని గద్దె దించాలని ఈ స్థాయి కసి ప్రజల్లో ఎప్పుడూ చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి ఓటర్లు తరలి రావడం వల్లే రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 81.6శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి పూర్వవైభవం తీసకువస్తారన్నారు. ఎమ్మెల్యేలుగా తామిద్దరం భారీ మోజారిటీతో గెలుస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి ప్రో ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, జూన్ 2, ప్రభాతవార్త

విశాఖ మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు చేతుల మీదుగా రాష్ట్ర ప్రో ఓపెన్ కిక్ బాక్సింగ్ లీగ్ గోడపత్రిక ట్రోఫీని ఘనంగా ఆవిష్కరించారు. కిక్ బాక్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు టెంకి దుర్గ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి జీవీఎల్ నరసింహారావు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ కిక్ బాక్సింగ్ ప్రతిరోజు ఒక గంట ప్రాక్టీస్ చేయడం వలన ఆత్మ స్థైర్యంతో పాటు శరీర ఫిట్నెస్ కూడా బాగుంటుందని అన్నారు. క్రీడాకారులకు ప్రధాని మోది కేలో ఇండియా పథకం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో గెలుపొంది భారత దేశానికి మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ జూన్ 22,23 తేదీల్లో విశాఖ ఇందిరా ప్రియ దర్శిని మున్సిపల్ స్టేడియంలో జరగబోయే పోటీల్లో రాష్ట్రంలో గల 26 జిల్లాల నుంచి 500 మంది కిక్ బాక్సర్లు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు వాసుపల్లి సతీష్, దుర్గ గురుస్వామి గూటూరు శంకరావు, నాగేశ్వరరావు రిఫరీలు కోచ్లు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత తీర్పే కీలకమా..

**కొత్త ఓటర్లు 10.30 లక్షల మంది - సార్వత్రిక ఎన్నికల్లో భారీగా పెరిగిన యువత ఓట్లు**



విశాఖపట్నం,జూన్2, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కొత్త నమోదైన ఓట్లు కీలకం కానున్నాయి. అవును ఎన్నడూ లేని విధంగా కేవలం యువత 10.30 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వాళ్లంతా కొత్తగా ఓటు హక్కును నమోదు చసుకున్నావాళ్లే (18-19 ఏళ్ళ వయస్సు) ఉన్నారు. ఈ సంఖ్య రాజకీయపార్టీలో అలజడి నెలకొంది. మరోవైపు ఈ సారి ఎగ్జిట్పోల్ నిర్వహించేవారికి అంతుచిక్కని పరిస్థితి ఏర్పడింది. యువత కొత్తగా ఓటు హక్కు పొందినవారితోపాటు సీనియర్ ఓటర్లు కూడా వేరే రాష్ట్రం నుండి దేశం నుండి కూడా తమ స్వంతూరికి వచ్చి ఓట్లు వేయడం చూస్తే దేనికి సంక్షేతం అని ఓటర్లు ఆలోచిస్తూన్నారు. నిరుపేదలంతా ప్రభుత్వ పథకాలు తీసుకొని ఓటేసిన పార్టీకి ఎన్నిఓట్లు వస్తాయో సంక్షేమ పథకాలు ఇచ్చిన పార్టీకి ఓ లెక్క ఉందా.. ఆపై ఓటుకు నోటు ఇచ్చిన తరువాత ఆ లెక్క మారిందా. 2024 ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అనూహ్యంగా ఓట్ల పోలైన శాతం కూడా పెరిగింది. ఓట్ల పోల్శాతం పెరిగితే ప్రభుత్వానికి లాభంఉంటుందా లేదంటే ప్రతిపక్షానికి లాభం ఉంటుందా అని ఆలోచనలు చేస్తే ఎప్పుడూ కూడా ఓట్లు శాతం పెరిగితే ప్రతిపక్షం లాభం పడుతుందని ఒక నానుడి కూడా ఉంది. 2019లో భారీగా వైసీపీకి మెజారిటీ ఇచ్చినా ఎంతవరకూ ఆపార్టీ ప్రజల్లో మన్ననలు పొందిందని లేదంటే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి 175కి 175 అని ఆశ ఎంత నెరవేరడం సాధ్యమౌతుందా అనే విషయంలో కూడా ఓటర్లు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఓటరు తీర్పు ఏవిధంగా ఉంటుందో అనేది మరో కొన్ని గంటల్లోనే తేలనుంది.

# కౌంటింగ్కు హాజరయ్యే ఏజెంట్స్ నిబంధనలు పాటించాలి

**-ఆంక్షలు వివరించిన జాయింట్ సీపీ ఫకీరప్ప**




విశాఖక్రైమ్, జూన్ 2, ప్రభాతవార్త

కౌంటింగ్ హాల్ వద్ద ఏజెంట్స్ నిబంధనలు పాటించాలని మీడియా సమావేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప పేర్కొన్నారు. కౌంటింగ్ ఏజెంట్లను వారి గుర్తింపు కార్డు డిక్లరేషన్ను సమర్పించిన తర్వాత రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించడానికి అనుమతిస్తారన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు మొబైల్ ఫోన్, ఐ -ప్యాడ్ , ల్యాప్టాప్ లేదా ఆడియో లేదా వీడియో ను రికార్డు చేయగల ఎలక్ట్రానిక్ పరికరాన్ని కౌంటింగ్ కేంద్రం లోపల తీసుకెళ్లడానికి అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో కౌంటింగ్ ఏజెంట్ ఇతరు లు కౌంటింగ్ హాల్ వెలుపల వెళ్లడానికి అనుమతించబ దరని స్పష్టం చేశారు. సాధారణంగా ఫలితాలు వెలువడిన తర్వాతే బయటకు వెళ్లేందుకు అనుమతి స్తారన్నారు కౌంటింగ్ హాల్ లోపల క్రమశిక్షణతో ఉంటూ ప్రతి ఒక్కరూ రిటర్నింగ్ అధకారికి పూర్తి గా సహకరించాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు పోల్ ముగిసిన తర్వాత పోలింగ్ ఏజెంట్కు ప్రిసైండింగ్ అధికారి అందించిన పెన్ను పెన్సిల్, సాదాకాగితం, నోట్ ప్యాడ్ డూప్లికేట్ 17సి (ఓట్ల ఖాతా) కాపీని కౌంటింగ్ హాల్ లోపల వారి ఉపయోగం రిఫరెన్స్ కోసం బయటకు తీసుకొని వెళ్లకూడదని స్పష్టం చేశారు కౌంటింగ్ కేంద్రం వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ వెబ్ కాస్టింగ్ చెయ్యరాదన్నారు. అభ్యర్థి ప్రధాన ఏజెంట్ తాత్కాలికంగా లేనప్పుడు ప్రత్యామ్నాయ ఏజెంట్ అన్ని కౌంటింగ్ టేబుల్ ల వద్దకు వెళ్లడానికి రిటర్నింగ్ ఆఫీసర్ అనుమతి తీసుకోవాలన్నారు ఏజెంట్ కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించే ముందు తనిఖీ చేయు అధికారము రిటర్నింగ్ అధికారికి ఉంటుందని అందుకు ఏజెంట్ సహకరించవలెనని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఇచ్చిన అన్ని ఆదేశాలను ఏజెంట్లు అమలు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి తన ఆదేశాలను ఉల్లంగించినచో కౌంటింగ్ హాల్ నుంచి బయటకు పంపించుదురని స్పష్టం చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం


**పీఎంపాలెం సీఐ రామకృష్ణ**



విశాఖక్రైమ్ , జూన్ 2, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమని పీఎంపాలెం సీఐ రామకృష్ణ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజున శాంతిభద్రతలకు సహకరించాలని ఎటువంటి అల్లర్లు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎటువంటి ర్యాలీలు విజయోత్సవాఆలు చేపట్టేందుకు అవకాశం లేదని నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. పీఎం పాలెం పోలీసు స్టేషన్ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.కౌంటింగ్ సమయంలో గానీ కౌంటింగ్ పూర్తయిన తర్వాత గానీ అల్లర్లకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఇప్పటికే నేరస్తులను గుర్తించడానికి కార్డన్ సెర్చ్ నిర్వహించామని అన్నారుయ్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నందున రాజకీయ పార్టీల సమావేశాలు జనాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. ఎలాంటి అవాంఛీనయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత కోసమే పోలీసులు ఉన్నారని పోలీసులకు సహకరించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో పిఎంపాలెం పీఎస్ పరధిలో 37ఎక్సయిజ్ కేసులు నమోదు చేమని తెలిపారు. అలాగే 7మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కేసులు నమోదు చేసి రూ. 22లక్షలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. 267పొలిటికల్ వ్యక్తులకు 43మంది రౌడీ సీటర్స్ కు బైండోవర్ చేసినట్లు సీఐ రామకృష్ణ చెప్పారు.

# నీటి గుంతలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాఖ క్రైమ్, జూన్ 2, ప్రభాతవార్త

నిర్మాణంలో ఉన్న మల్టీ వెవెల్ పార్కింగ్ లో గల నీటి గుంటలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక జ్ఞానాపురం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 8వెనక గల రైల్వే స్థలంలో ఐదు అడుగుల మేరకు నీరు చేరి గుంటలా ఏర్పడింది. అయితే స్థానిక ఎర్నమాంబ ఆలయం చుట్టుపక్క ప్రాంతాల్లో చిత్తు కాగితాలు ఏరుకునే ఓ గుర్తు తెలియని వ్యక్తి గుంటలో పడి శవమై తేలాడు ఈ మేరకు స్థానిక సచివాలయం మహిళా పోలీస్ లావణ్య ప్రియకు సమాచారం అందడంతో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ అక్కడికి చేరుకుని పరిశీలించారు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు కంచరపాలెం హెడ్ కానిస్టేబుల్ రామారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అభ్యర్థుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల తరలింపు

### పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం,జూన్2 ప్రభాతవార్త

విశాఖపట్నం లోక్‌సభ నియోజవర్గ పరిధిలో పోలైన పోస్టల్ బ్యాలెట్లను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధి లోని ఈసీఈ బ్లాక్ నుంచి ఆయా అసెంబ్లీ ని యోజవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఫెసి లిటేషన్ కేంద్రాల ద్వారా ఉద్యోఉలు వేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఎన్నికల అనంతరం ఏ యూలోని ఈసీఈ బ్లాక్‌లో భద్రపరిచారు. జూన్04వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అను గుణంగా ఆయా ఓట్లను అసెంబ్లీ నియోజవర్గాల వారీగా అభ్యర్థుల స్థానానికి పోలైన ఓట్లను కూడా ఆదివారం ఉదయం అక్కడ నుంచి ఇక్కడికి తీసుకొచ్చారు. ఎన్నికల కమిషనర్ నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకొని అభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. మొత్తం ప్రక్రియను నిబంధనల అనుసరించి వీడియో గ్రఫీచేశారు. అదేవిధంగా సర్వీస్ ఓటర్లు పంపించిన ఈటీపీబీఎస్ పోస్టల్ బ్యాలెట్లు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకోగా ఇంత వరకు ఖజానాలో పోలీసుల సమక్షంలో భద్రపరిచారు. వాటిని అభ్యర్థుల సమక్షంలో ఏయూలోని స్ట్రాంగ్‌రూమ్‌కు ప్రత్యేక వాహనం ద్వారా తరలించారు. అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీళ్లువేశారు.

## ఘనంగా ఐఎన్ఎస్ మైసూర్ 25వ వార్షికోత్సవం



విశాఖపట్నం,జూన్2 ప్రభాతవార్త

తూర్పు నౌకాదళం యొక్క ఫ్రంట్ లైన్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ మైసూర్ యొక్క 25 వ వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశీయంగా రూపొందించిన నిర్మిం చబడిన ఈ నౌక ఢిల్లీ క్లాస్ డిస్ట్రా యర్లలో రెండవది, దేశానికి గొప్ప సేవను అందించింది. ఐఎన్ఎస్ మైసూర్ తన అద్భుతమైన కెరీర్ మొత్తంలో పలు కీలక మిషన్లు కార్యకలాపాలలో పాల్గొంది. ప్రశంసలు గౌరవాలను అందుకుంది. ఈ నౌక ఇండియన్ ఆర్మీకి చెందినమద్రాస్ రెజిమెంట్‌తో అనుబంధంగా ఉంది. రెండు సేవల మధ్య బంధాన్ని బలోపే తం చేస్తుంది. ఈ మైలురాయిని గుర్తుచేసుకోవడానికి, నౌకలో రక్తదాన శిబిరానికి సుమారు 250 మంది పాల్గొన్నారు. మైసూర్ బృందానికి శుభాకాంక్షలు, మైటీ మైసూర్ సిబంది నిర్భయంగా కొనసాగుతూ విజయం తోపాటు కీర్తిని సాధించారు.

## కౌంటింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్

### పరిశీలకుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి




విశాఖపట్నం,జూన్2 ప్రభాతవార్త

ఈ నెల నాలుగో తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన సిబ్బందిని కేటాయిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కౌంటింగ్ అబ్జర్వర్లు, పోలీసు కమిషనర్ డా.ఎ.రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారుల సమక్షంలో కలెక్టరేట్ వీసీ హాలులో ఆన్లైన్ విధానంలో కలెక్టర్ ఈ ప్రక్రియను నిర్వహించారు. రిజర్వ్‌తో కలిపి 1045 మందికి ర్యాండమైజేషన్ నిర్వహించగా లెక్కింపు ప్రక్రియను అవసరమైన 857 మంది సిబ్బందిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజవర్గాల వారీగా కేటాయించారు. వారిలో కౌంటింగ్ సూపర్ వైజర్లు 267మంది. కౌంటింగ్ అసిస్టెంట్లు 309 మంది ఉండగా మైక్రో అబ్జర్వర్లు 281 మంది ఉన్నారు. వీరందరికీ జూన్ 4వ తేదీ ఉదయం మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎవరు ఏ టేబుల్‌కు వెళతారో ఆయ టేబుళ్లకు కేటాయిస్తారు.

## కూటమిదే విజయం

### - కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు



విశాఖపట్నం,జూన్2 ప్రభాతవార్త

కూటమిదే విజయం అని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కూటమిగెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో అద్భుత స్పందన ఉంది. చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ప్రధాని మోదీ కలయికను ప్రజలు ఆమోదం తెలిపారు. ఉత్తరాంధ్రలో ఐదు ఎంపీ స్థానాలు కూటమికి వస్తాయి. ఈ రాష్ట్రానికి చంద్రబాబు కావాలి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అనేక ఉత్తరాంధ్ర సమస్యల వెన్నంటే చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ప్రకృతి వనరులను కాపాడే వ్యక్తి కనుకె ప్రకృతి కూడా చంద్రబాబు ఆహ్వానిస్తోందని చెప్పారు. కేంద్రంలో మోదీ సహకారం తోరాష్ట్రంల అభివృద్ధి అవుతోందని పేర్కొన్నారు. ఒక సమస్యకార్యకర్తను లోకేష్, చంద్రబాబులు ప్రోత్స హించారని తెలిపారు.

## మాధవుడు ప్రబోధించిన గీతా జ్ఞానమే త్రైత సిద్ధాంతం



ఆనందపురం, జూన్ 2, ప్రభాతవార్త

మాధవుడు ప్రభోదించిన గీతా జ్ఞానమే త్రైత సిద్ధాంతం అని ప్రబోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కె త్రినాధరావు చెప్పారు. మండలంలోని వేములవలస గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా త్రినాధరావు మాట్లాడు తూ జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకోవడం వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుందని వివరించారు. అదే సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు శ్రీనివాస్, వి భవాని సంతోష్ లక్ష్మి, భారతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

ఆనందపురం, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-2012 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండలంలోని గుడిలోవ వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చదవుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకొని జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఒకరి కొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు ఇతోధికంగా సాయపడాలని అందరూ నిర్ణయించారు అనంతరం వీడ్కోలు చెప్పుకున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న పంచాయతీరాజ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వై.ఎరుకునాయుడు



పాడేరు,జూన్2,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వై.ఎరుకునాయుడు దంపతులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి పంచాయితీరాజ్ జిల్లా అధ్యక్షుల ఎరుకునాయుడు దంపతులు పేరిట అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలను అర్చకులు అందజేసారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎరుకునాయుడు దంపతులను పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు,పాడేరు మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి ఆలయంలో మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఇంటింటా పింఛన్ల పంపిణీలో 84.92 శాతం పూర్తి

### ఎంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలో ఇంటింటా పించన్ల పంపిణీలో ఆదివారం రాత్రి ఏడు గంటలకు 84.92 శాతం పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. 1,306 మందికి ఇవాల్సి ఉందన్నారు, వారిలో 1,109 మందికి పించన్ల సొమ్ములు రూ.30,89,000లు నగదుని పించన్లదారులకు సచివాలయ వెల్ఫేర్, పంచాయతీ కార్యదర్శులు అందించారన్నారు.

## రంపచోడవరం ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వెళ్లకండి

### వారపు సంతలో ప్రచారం : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త




మంగళవారం రంపచోడవరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు వద్ద ఎవ్వరూ వెళ్ళవద్దని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు మండలంలో గల అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నారు. అనుమతులు ఉన్నవారు మాత్రమే వెళ్ళాలన్నారు.జూన్ ఆరో తేదీ వరకూ 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. బాణసంచా పేల్చడం, గెలుపు సంబరాలు చేసుకోరాదన్నారు. పోలీస్‌చెక్ పోస్టులు కూడా నాలుగో తేదీన ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఎన్నికల నిబంధనలపై ఆదివారం జెడ్డంగి గ్రామ వారపుసంతలోప్రవేటు వాహనంలో మైక్ ద్వారా జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుమూల గ్రామాల్లో కూడా ఈప్రచారం సాగింది. ఓట్ల లెక్కింపు పరిస్థితిని ఇళ్ళలో ఉండి టివిల్లో చూడాలని ప్రజలను ఎస్ఐ రఘునాధరావు కోరుతున్నారు.

## జీవాధారం మోమోరియల్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త



బలిజిపాడు గ్రామంలో ఆదివారం జరిగిన మఠం జీవాధారం మోమోరియల్ క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ కూంట్రు కాంతం ప్రారంబించారు. నిర్వహకులు కూంట్రు అర్జున్ మాట్లాడుతూ ఈపోటీల్లో 40 టీమ్‌లు పాల్గొంటున్నాయని అన్నారు. మొదటిరోజు జరిగిన పోటీల్లో ఎర్రంపాడు..వంచంగి, వట్టిగడ్డ..కొండలింగంపర్తి, తంటికొండ..మాలయపాకల, బలిజి పాడు..రత్నాలపేట జట్లు మద్య పోటీ సాగింది. పది ఓవర్లుతో జరిగిన ఈపోటీల్లో వంచంగి, వట్టిగడ్డ, తంటికొండ, బలిజిపాడు జట్ల విజయాన్ని సాదించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కూంట్రు కాంతం, కూంట్రు అర్జున్, మిరియాల నల్లబ్బాయి, కూంట్రు మాణిక్యం, మఠం శేఖర్‌బాబు, కె.కన్నయ్య, బి.చంటి బాబు, డి.ఇశ్రాయేలు, డి.ఆనంద్, కె.ధర్మరాజు, యూత్‌సభ్యులు, గ్రామస్థులు పాల్గొని క్రీడాకారులకు సహాకారాన్ని అందించారు.

## సబ్సిడీపై వరి విత్తనాలు అమ్మకానికి సిద్ధం

### మండల వ్యవసాయాధికారి పి.రమేష్ నాయుడు

రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త




జెడ్డంగి రైతుబరోసా కేంద్రంలో ఉన్న వరి విత్తనాలు సబ్సిడీపై గిరిజన రైతులకు అందించనున్నామని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్ నాయుడు తెలియజేస్తున్నారు. మండలానికి 240 క్వింటాళ్ళ విత్తనాలు ఉన్నాయన్నారు. 30 కిలోలు విత్తనాల ధర రూ.1,197లు ధర కాగా, గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై రూ. 120లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదారు పాసు పుస్తక జిరాక్సు కాఫీలను రైతు బరోసా కేంద్రంలోగల వ్యవసాయశాఖ సహాయకులకు అందించి పొందాలన్నారు. ఇతర రైతులకు కూడా ఐదు శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఇంకా మిగతా రకాల విత్తనాలు వస్తాయన్నారు. విత్తన మొలకశాతాన్ని కూడా పరీక్షిస్తామన్నారు. యంటియు 1318 ఈవిత్తన రకం పంట 150 రోజుల్లో ఒక హెక్టారుకి 87.500 కిలోల పంట దిగుబడికి వస్తుందన్నారు. దోమ, అగ్గితెగుళ్ళను తట్టుకొంటుందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయాల వ్యవసాయ సహాయకులు ప్రవీణ్, ప్రదీఫ్, రామరాజు పాల్గొన్నారు.

## 1992-93 సంస్కృత పాఠశాల పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

సింహాచలం జూన్ 2ప్రభాతవార్త



శ్రీవరాహలక్ష్మినృసింహస్వామివారి సంస్కృత పాఠశాల 1992 -93, 10వ తరగతి విధ్యార్థులు ఆదివారం స్వామి కల్యాణ మండపంలో కలిశారు.సుమారు 30 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా సుమారు 30 మంది విద్యార్థులు 1992-93 ఆ సమయంలో విద్యను భోదించిన ఉపాధ్యా యులుకి సన్మానించి జ్ఞాపకం అందజేశారు. అనంతరం ఒకరికి ఇకరు పలకరించుకుంటూ ఎంతో ఆనందంగా నడిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి గోపాల్, బోర. ప్రసాద్‌రెడ్డి, సుజాత, దామోదర రెడ్డి, నాగరాజుకుమారి, సత్యవతి, చందన తదితరలు పాల్గొన్నారు.

## పాడేరు డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కాలేజీ గైనిక్ విభాగం అధిపతిగా డాక్టర్ తమర్భ నరసింగరావు నియామకం

పాడేరు,జూన్2,ప్రభాతవార్త



పాడేరు డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కాలేజీ గైనికాలజీ విభాగ అధిపతిగా డాక్టర్ తమర్భ నరసింగరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో త్వరలో మెడికల్ కాలేజీ గైనిక్ విభాగం అధిపతిగా డాక్టర్ నరసింగరావు బాధ్యతలు స్వీకరించనున్నారు.ఇప్పటి వరకూ పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో గైనిక్ విభాగం అధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ తమర్భ నరసింగరావు ఆ విధుల నుంచి తప్పుకోనున్నారు.గైనిక్ విభాగంలో మంచి ఖ్యాతి సంపాదించిన డాక్టర్ నరసింగరావు సేవలను ప్రభుత్వం గుర్తించి త్వరలో ప్రారంభం కానున్న డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కాలేజీలో గైనిక్ విభాగం అధిపతిగా నియమించారు.డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కాలేజీ గైనిక్ విభాగ అధిపతిగా నియమితులైన డాక్టర్ నరసింగరావు ప్రస్తుత పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి భర్త విధితమే.

## నవ్వులు పండించిన వినోదాల విందు

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీక్లబ్ విశాఖపట్నం, హైదరాబాద్ నిర్వహించే వినోదాల విందు కార్యక్రమం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ముందుగా ఎస్ శైలజ (గురువు) శిష్యులు అక్షిత, నికేతని, ఐశ్వర్య, మంజులచే శాస్త్రీయ నృత్యం జరిగిం ది. ఈ కార్యక్రమంలో భాగంగా కామెడీస్కిట్స్, సినిమా షూటింగ్, దోమతెర, ఎస్ఐ గారికి ఫోన్, మినిస్టర్ మరిడయ్యా, నెక్లస్, ఇంద్రధనుసు ఉసచీర, పపర్‌బాయ్, జాతకాలు, వాడితో మాట్లాడకు తదితర లఘునాటికలు ప్రదర్శించారు.ఈ లఘునాటికల్లో ఎం.వి.సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, దేవిడ్‌రాజు, కుమారి, భానుప్రకాష్, శివజ్యోతి,ఇమందిఈశ్వరరావు, నాయుడుపోర్ట్ శేష, కుమారి మల్లికా, నాగగణేష్ పాల్గొన్నారు. అనంతరం కళాకారులకుఅతిధులు నందూరి రామకృష్ణ, తిలక్‌పట్నాయక్, మాల్యాద్రి సూర్య దాడిసత్యనారాయణ, పూర్ణచంద్రరావు చేతుల మీదుగా శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నటుడు ఎం.వి.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా జరిగింది.

## నామ సంకీర్తనతో ఆధ్యాత్మిక చైతన్యం



జగదాంబ,జూన్ 1, ప్రభాతవార్త

విశాఖ నగర పరిధిలో గల రాజీవ్‌నగర్ కుసుమహరనాథ ఆశ్రమంలో నామసంకీర్తన, భక్తిగీతాలాపన ఆధ్యాత్మిక ఉత్సవం ఘనంగా జరిగింది. ముందుగా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీకుసుమహరనాథ దివ్యమంగళ మూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కె.నాగేశ్వరరావు, ఎంవిరాజశేఖర్, కలకత్తాప్రసాద్, కుసుమనాని కృష్ణ ఆధ్యాత్మిక సంకీర్తనలు భక్తిగీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ఎంవిరాజశేఖర్‌భక్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భూమిమీద నివసించే ప్రతి జీవికి నామసంకీర్తనతోనే ఆధ్యాత్మికచైతన్యం కలుగుతుందన్నారు. భగవన్నామసంకీర్తనలు గానం చేస్తు పొందినటువంటి మానవ జన్మను సార్థకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు, శివసీతారాం భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నప్రసాదవితరణ చేసారు.

## దివ్యాంగుల విద్యార్థులను భవిత కేంద్రంలో చేర్పించాలి

### జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త గీత

ఆనందపురం, జూన్ 2, ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాల గల పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయయకర్త బి గీత కోరారు సమగ్ర శిక్ష, సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో 202402025విద్యా సంవత్సరానికి గాను ప్రత్యేక అవసరాల గల పిల్లలను గుర్తించే కార్యక్రమం మండలంలోని చురుగ్గా జరుగుతోంది ఈసందర్భంగా గీత మాట్లాడుతూ మండలంలోని వి విధ గ్రామాలలో ఇంత వరకూ 40మంది పిల్లలను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేశామని చెప్పారు. గుర్తించిన పిల్లలు అవసరాలను బట్టి వారికి సర్వ శిక్షా అభియాన్ పథకం ద్వారా వీల్ చైర్స్ ట్రై సైకిళ్ళు వినికిడి పరికరాలు అందించడం జరుగుతుంది అని చెప్పారు. భవిత కేంద్రంలో చేర్పించిన పిల్లలకు ఫిజియోథెరిఫీతో పాటు విధ్యను నేర్పిస్తారని వివరించారు. అవసరమైన వారికి రవాణా భత్యం ఎస్కార్ట్ భత్యంను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహిత విద్యా విభాగం ఉపాధ్యాయులు కలమట శ్రీనివాసరావు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



ఆనందపురం, జూన్ 2, ప్రభాతవార్త

ఈనెల 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఆదివారం మండలంలోని వెల్లంకి బొడ్డపాలెం గ్రామాలలో సిఐటివి తిరుపతిరావు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లను తనిఖీ చేశారు. కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టించినా నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ కార్యకలాపాలు నిర్వహించినా బాణాసంచా కాల్చినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తిరుపతిరావు ఈసందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ సంతోష్, ఏఎస్ఐలు సత్యనారాయణ, పైడిరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెలోడీ క్రియేటర్స్ వార్షికోత్సవం

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త



నగరంలోగల అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోరియంలో మెలోడీ క్రియేటర్స్ సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ 24వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవాన్ని సెంచూరియన్ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. విశాఖ వాసుల హృదయాల్లో మెలోడి ఒక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు సంగీత ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకోవడం అభినందనీయమన్నారు. సినీ పరిశ్రమకు నందమూరి తారకరామారావు, గాయకుడిగా ఎస్పీబాలసుబ్రహ్మణ్యం తెలుగు చలనచిత్రపరిశ్రమకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఆలపించిన సినీ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అతిధులుగా పి.వెంకట్రావు, రమేష్‌చంద్‌జైన్, కొణతాలరాజు, ఉషాచీరాల, ఎం.మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మెలోడిక్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ, సంస్థకార్యదర్శి ఎంవిరాజశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ కదలివీరాస్వామి, వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన ప్రసాదానికి రూ. లక్ష విరాళం



సింహాచలం, జూన్ 2, ప్రభాతవార్త :

సింహాద్రినాధునికి నిత్యాన్నదాన ప్రసాదం నిమిత్తం రూ. 1,01,116/- లక్ష విరాళం అందజేసారు. ఎంవిపి కాలనీకి చెందిన నందూరి రామకృష్ణ ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళమిచ్చారు. ఆదివారం స్వామివారి దర్శనార్థం వచ్చిన దాతలు చెక్కు రూపంలో అధికారలు విరాళాన్ని అందజేశారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామి వారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డి.డి. రూపేణా విరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది.


## కల్వర్టులో బైకు దూసుకుపోయి .. ఇద్దరు యువకులు మృతి

కశింకోట,జూన్ 2,ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కశింకోట మండలం విస్సన్నపేట గ్రామం వద్ద కల్వర్టులో ద్విచక్ర వాహనం దూసుకుపోయింది. ఇద్దరు యువకులు అక్కడికక్కడే శనివారం రాత్రి మృతి చెందారు. కశింకోట సీఐ వినోద్ బాబు కధనం ప్రకారం విస్సన్నపేట గ్రామానికి చెందిన దోమరౌతు ఈస్వరరావు(32),తూరిబిల్లి భాస్కరరావు (33) లు సమీపంలో పరంటమ్మ లోవకు వెళ్ళి తిరిగి రాత్రి తమ గ్రామనికి ఇద్దరు వస్తుండగా కల్వర్టులో దూసుకుపోయింది.దీంతో అక్కడ పడి వున్నా రాళ్ల తగిలి అక్కడ అక్కడి మృతి చెందారు.ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందచేయడంతో సీఐ వినోద్ బాబు ఆదివారం ఉదయం వెళ్లి సంఘటన స్థలాన్ని పారశీలించి మృతిదేహాలను అనకాపల్లి ఆస్పత్రికి తరలించారు ఈశ్వరరావు వివాహతుడు కేసును సిఐ వినోద్ బబు ధర్యప్తు చేస్తున్నారు.

## కొయ్యూరు కనకదుర్గమ్మను దర్శించుకున్న గిడ్డి ఈశ్వరి



కొయ్యూరు, జూన్2, ప్రభాతవార్త

మాజీఎమ్మెల్యే, జరిగిన సార్వత్రిక ఎన్నికల పాడేరు అసెంబ్లీ టిడిపిఅభ్యర్థి గిడ్డి ఈశ్వరి ఆదివారం కొయ్యూరు కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం తొలిసారిగా ఆమె కొయ్యూరు విచ్చేయడంతో మండల టిడిపి నేతలు, అభిమానులు ఆమెను పలకరించి.... గెలుపు ఖాయమంటూ శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. మరలా మండలానికి రాష్ట్ర మంత్రి హోదాలో తిరిగిరావాలంటూ అభిమానులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతలు గొలిసింగి సత్యనారాయణ, తోటదొరబాబు, మేడిబోయిన సత్తిబాబు, మట్టపర్తిరాజుబాబు, మేడిబోయిన చిన్నా, రాజేంద్ర పాలెం సర్పంచ్ పీటాసింహాచలం, కొర్రు రామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, జలుమూరి గోవిందరావు, వాసంరాంబాబు, జిలకర్ర శ్రీను, మువ్వలరాజు, దుర్గ , తదితరులు పాల్గొన్నారు.


న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎన్ఎడి, పెందుర్తి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల, నాతవరం, రోలుగుంట, రావికమతం, అచ్చుతాపురం, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016

# ఆర్ఈసిఎస్ఎండి శ్యామలపై కోర్టు పిటిషన్ దాఖలు

## పిటిషన్ దాఖలు చేసిన పాలిటెక్నిక్ కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ బి.ఉమాశంకర్



కశింకోట, జూన్ 2, ప్రభాతవార్త

హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన ఆర్.ఈ.సీ.ఎస్ ఎం.డిగా రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్న విశాఖపట్నం జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం.శ్యామల పైన హైకోర్టులో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖాలు చేశానని, కళాశాల పూర్వపు ప్రిన్సిపల్ డాక్టర బి.ఉమా శంకర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోర్టు ఉత్తర్వులు చూపిస్తు ఉమా శంకర్ మాట్లాడారు. ఆనాటి ఎం.డీ రామ కృష్ణంరాజు, అధికారిక చైర్మన్ ఎం.శ్యామల, నిధుల దుర్వినియోగం, అక్రమ ఉద్యోగభర్తి వంటి విషయాలలో సహకరించని కారణంగా, అనధికార మౌఖిక ఆదేశాలలో నాకు సగం జీతం జారీ చేస్తున్న వారిని నేను ప్రశ్నించడంతో, నాపైన ఆర్థిక ఆరోపణలు మొదలయ్యాయి అని ఉమా శంకర్ తెలిపారు. విద్యా చట్టం ప్రకారం, ప్రైవేటు పాలిటెక్నిక్ వ్యవహారాలపై దర్యాప్తుకు ఆదేశించే అధికారం, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అధికారం సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వారిది కాగా. డిప్యూటీ రిజిస్ట్రార్ హోదా కలిగి సహకార శాఖకు చెందిన వీరు, వారికున్న పలుకుబడితో అదే డిప్యూటి రిజిస్ట్రార్ హోదా గల జిల్లా సహకార అధికారి వారితో సహకార చట్టం ప్రకారం దర్యాప్తు చేయించారని, ఆర్దిక పాలనా పరమైన అంశాలలో సంపూర్ణ అధికారం, చెక్కు పవర్ ఎం.డి ది అయినా అకడమిక్ విషయాలు పర్యవేక్షించే నన్ను బాధ్యుడిని చేస్తూ పక్షపాత నివేదిక సమర్పించేలా కుట్రలు పన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నివేదికను జనరల్ బాడీ సమావేశంలో చర్చించకుండా 19 ప్రిల్ 2021 నాడు నన్ను సస్పెండ్ చేశారని అన్నారు. అంతర్గత విచారణ పేరుతో నియమాలకు వ్యతిరేకంగా, ఆరోపణలకు నాకులుగా పేర్కొన్న నా కిందిస్థాయి ఉద్యోగుల అయిన ఇంగ్లీష్ లెక్చలర్ బి.జగన్మోహిని, విభాగాధిపతి సరగడం గణేష్ లను ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు కాకపోయినా విచారణ అధికారి, ప్రెజెంటింగ్ అధికారులుగా నియమించారని తెలిపారు. ఏ ఉద్యోగి వాంగ్మూలం ఆధారంగా నాపైన ఆరోపణలు నమోదు చేశారో, ఆ ఉద్యోగి స్వయంగా వైస్ ప్రిన్సిపల్ క్రీ శివ బలవంతంగా వాంగ్మూలం రాయించారు అని దర్యాప్తు సమయంలో అంగీకరించినా నాకు విచారణ సమయంలో, సంబంధిత అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఇవ్వలేదు అన్నారు. న్యాయవాది సేవలు ఉపయోగిం చుకునే అవకాశం కూడా ఇవ్వకుండా, నా పైన ఆరోపణలు వాస్తవం అని నిర్థారించి, అధికారం లేకపోయిన నన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ 6 జూన్ 22 వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. నాకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి నా నిజాయితీని నిరూపించుకోవలన్న సంకల్పంతో నాకు న్యాయం జరగాలని కోరుకుంటూ ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేశనన్నారు. నా నిజాయితీని గుర్తించిన హైకోర్టు న్యాయమూర్తి నన్ను ఉద్యోగం సెలవిచ్చి ప్రక్రియలో చట్టాల ఉల్లంఘన రాజ్యాంగంలోని సహజ న్యాయ సూత్రాలు ఉల్లంఘన జరిగిందని తొలగింపు ఉత్తర్వులకు మనుగడలో ఉండటానికి అర్హత లేదని వ్యాఖ్యానిస్తూ సదరు తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ 27 ఫిబ్రవరి 24న తీర్పు ఇచ్చారన్నారు. ఆ తీర్పు అమలు పరచాలని ఎండీ శ్యామలను వినతిపత్రం సమర్పించి అడిగిన, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన నేడి వరకు నన్ను విధుల్లోకి తీసుకోని కారణంగా శ్యామలపై కోర్టు దగ్గర కింద పిటిషన్ దాఖలు చేశానని మీడియాకు తెలిపారు.

# ముగిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ 'ధ్యాన సాధన శిబిరం'

చింతపల్లి(కొయ్యూరు), జూన్2, ప్రభాతవార్త



చింతపల్లి మండలంలోని బౌడశివాల యంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధ్యానసాధన శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ శిబిరానికి గుంటూరు, శ్రీకాకుళం, జంగారెడ్డిగూడెం, విశాఖపట్నం తదితర ప్రాంతాలనుండి విచ్చేసిన 27మంది సాధకులు ఈ ప్రాంత ప్రకృతిఅందాలకు, ప్రశాంతతకు మంత్రముగ్ధులయ్యారు. కాగా గ్రామంలో ఇటువంటి అరుదైన ఆధ్యాత్మిక కార్యక్ర మం ఏర్పాటుచేయడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేసారు. బెంగుళూరు యోగాటీచ ర్ జగదీష్‌జీ, కర్యయోగ కోఆర్డినేటర్ అరుణకుమారి, స్థానిక యోగాటీచర్ జలుమూరి వెంకటగిరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా ఆలయంలో ధ్యానసాధన శిబిరం నిర్వహణకు సహకరించిన ఆలయకమిటీ కాండ్రేగుల ఇంద్ర, ఇతరకమిటీసభ్యులకు, అర్చకులు ఇ.నరేష్‌కుమార్, గ్రామపెద్దలు దొర, బి.కృష్ణ, జి.దేముడు, డి.చంద్రబాబు, ఇతర గ్రామస్తులకు ఆర్ట్ఆఫ్‌లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### బౌడశివాలయానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వితరణ :

సుమారు రూ.10వేల విలువచేసే సౌండ్‌సిస్టంను బౌడశివాలయానికి ఆర్ట్ ఆఫ్‌లివింగ్ సంస్థ తరఫున సీనియర్ ఉపాధ్యాయులు జగదీష్‌శ్రీ, కర్మయోగ కోఆర్డినేటర్ అరుణకుమారి, స్థానిక యోగాటీచర్ జలుమూరి వెంకటగిరిబాబు వితరణగా అందజేయగా దీనిపై గ్రామపెద్దలు దొర, బి.కృష్ణ, జి.దేముడు, డి.చంద్రబాబు తదితర గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేసారు.

# సామాజిక చైతన్యానికి సాంస్కృతిక అంశాలు దోహదపడతాయి

గాజువాక, జూన్ 02, ప్రభాతవార్త



సమాజంలో ఉన్న దురాచారాలను పోగొట్టడానికి పాటలు, సాంస్కృతిక అంశాలు దోహదపడతాయని ప్రముఖ రచయిత కె.సత్యరాజు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆదివారం ఆయన ప్రసంగిస్తూ పాటల ద్వారా సమాజాన్ని ఎక్కువ జాగృత పరవచ్చని అన్నారు. పాటలలో దేశభక్తి గేయాలు, జానపద గేయాలు, సామాజిక చైతన్య గీతాలు, సాంప్రదాయ శాస్త్రీయ సంగీత గీతాలనే రకాలు ఉన్నాయని, వీటిని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాటల పోటీని నిర్వహించారు. సునీత, సమత, సంజన, సృజన, కుందన, అక్షయ, షణ్ముం, లిఖిత్ తదితరులు పాటల పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం దేశభక్తి గీతాలను పాడిన చేశారు. పాటల పోటీకి న్యాయ నిర్ణేతలుగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, రచయిత కె.సత్యరాజు, ప్రముఖ అంబేద్కరీయులు సిద్ధార్థ వ్యవహరించారు. అనంతరం చిన్నారులు గ్రామీణ ప్రకృతి దృశ్యాలపై చిత్రాలను వేసారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి సమన్వయ పరిచారు.

# ప్రజలకు అవగాహన సదస్సు కల్పించే విధంగా మైక్ ప్రచారం చేస్తున్న సి.ఐ డి.రమేష్

భీమునిపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తాళ్లవలస గ్రామంలో పోలీసు వారు ప్రచారం చేయనిది ఏమిటంటే ఈనెల నాలుగవ తేదీన కౌంటింగ్ దే సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు కల్పించే భాగంగా ప్రతి గ్రామంలో మైక్ అనౌన్స్‌మెంట్ చేసి ఆ రోజు ప్రజలు ఏ విధంగా ఉండాలని, చట్టం ఏ విధంగా ఉంది, 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేయరాదని, గ్రామల్లో బాణ సంచార కాల్చకూడదని, బహిరంగ మద్యపానం చేయకూడదని, వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, శాంతిభద్రతలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై పోలీస్‌వారు కోరారు.

# అలరించిన చిన్నారుల పద్యపఠనం పోటీలు

## పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో ఉత్సాహంగా విద్యార్థుల వేసవి విజ్ఞాన శిబిరం -ఆదివారం నిర్వహించిన పద్యపఠనం పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు -పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు

నక్కపల్లి, జూన్ 2, ప్రభాతవార్త



స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధి, కారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి చిన్నారులు, తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తు ది. దీనిలో భాగంగా ఆదివారం వివిధ పాఠశా లల విద్యార్థులకు పద్యపఠనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులుహాజరయ్యారు. అనంతరం పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు ఆచార్యులు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ పద్యపఠనం ఆవశ్యకతను వివరించారు. ధారణాశక్తికి పద్యపఠనం దోహదపడుతుందని, నైతికవిలువలను పెంపొందించు కోడానికి పద్యపఠనం దోహదపడుతుందని అన్నారు. ఆంగ్లమాధ్యమంలో చదువుకున్నప్పటికీ మన పూర్వీకుల తరాల నుండి వచ్చే ఆస్తి మన తెలుగు పద్యాలని వాటిని అందరు చదివి వానిలో ఉండే నీతిని గ్రహించి దైనందిన జీవితంలో అన్వయం చేసుకుంటే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుందని ఆచార్యులు వివరించారు. ఆదివారం నిర్వహించిన వేసవి శిబిరానికి 20 మంది హాజరయ్యారని గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు అన్నారు. ఈనెల 7వ తేదీన ముగింపు సమావేశంలో అన్ని పోటీలలో పాల్గొన్న వారికి ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

# అభ్యర్థుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల తరలింపు

## పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్టణం, జూన్ 2, ప్రభాతవార్త

విశాఖపట్టణం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో పోలైన పోస్టల్ బ్యాలెట్లను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈసీఈ బ్లాక్ నుంచి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఉద్యోగులు వేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఎన్నికల అనంతరం ఏయూలోని ఈసీఈ బ్లాక్ లో భద్రపరిచారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుగుణంగా ఆయా ఓట్లను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల సమక్షంలో విభజించి వాటిని ఆదివారం ఉదయం పటిష్ట భద్రత నడుమ ఆయా స్ట్రాంగ్ రూమ్‌లకు తీసుకెళ్లారు. ఎస్.కోట పరిధిలో విశాఖ లోక్ సభ స్థానానికి పోలైన ఓట్లను కూడా ఆదివారం ఉదయం అక్కడ నుంచి ఇక్కడికి తీసుకొచ్చారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకొని అభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. మొత్తం ప్రక్రియను నిబంధనల అనుసరించి వీడియో గ్రఫీ చేశారు. అదేవిధంగా సర్వీస్ ఓటర్లు పంపించిన ఈటీపీబీఎస్ పోస్టల్ బ్యాలెట్లు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకోగా ఇంత వరకు ఖజానాలో పోలీసుల సమక్షంలో భద్రపరిచారు. వాటిని అభ్యర్థుల సమక్షంలో ఏయూలోని స్ట్రాంగ్ రూమ్‌కు ప్రత్యేక వాహనం ద్వారా తరలించారు. అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీళ్లు వేశారు. పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ అమిత్ శర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె. ఫక్కీరప్ప, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవాంతరాలకు తావు లేకుండా ఓట్ల లెక్కింపు

## పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు విషయంలో ఈసీఐ ఆదేశాలను పాటించండి -ఫలితాల ప్రకటనకు సంబంధించిన ఫారం-21సి/21ఇలు మసటిరోజు ఈసీఐకి చేరాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

పాడేరు, జూన్2, ప్రభాతవార్త



ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎటు వంటి అవాంతరాలకు తావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంతరాలు కలిగించేందుకు ప్రయత్నించే వారిని నిర్థాక్షణ్యంగా బయటకు పంపడమే కాకుండా చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఈ నెల 4 వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమ ఏర్పాట్లను జిల్లాల వారీగా సమీక్షించారు. ఈవీఎంల కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే అదే రోజు ప్రతి ఈవీఎంకు సీల్ వేసి భద్రపర్చాలని, ఫలితాల ప్రకటనకు సంబందించిన ఫారం-21సి/21ఇ లు ఓట్ల లెక్కింపు దినానికి మరుసటి రోజే ఈసీఐకి చేరేలా చేపట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇండెక్సు కార్డులో ఎటు వంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఎంతో జాగ్రత్తగా ఆ కార్డును పూరించాలని, ఆయా కార్డులు అన్నీ ఈ నెల 8వ తేదీలోపు తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక ఏజంట్ ను నియమించుకునే అవకాశాన్ని కల్పించాలని, అయితే ఆర్వో టేబుల్ వద్ద అభ్యర్థి లేనప్పుడు మాత్రమే ఒక ఏజంట్ కు అవకాశం కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చే ఏజంట్ చేతిలో ఫారం-17సి, పెన్ను లేక పెన్సిల్ మరియు ప్లెయిన్ పేపర్ మాత్రమే ఉండేలా చూడాలని, అంతకు మించి ఏమి ఉన్నా అనుమతించవద్దన్నారు. అథారిటీ లెటర్సు కలిగిన పాత్రికేయులు అందరినీ మీడియా కేంద్రంలోకి అనుమతించాలని, వారు సెల్ పోన్ కలిగిఉన్నప్పటికీ ఏమాత్రము అభ్యంతరం తెలపద్దని, అయితే కౌంటింగ్ సెంటర్లోకి మాత్రం సెల్ ఫోన్‌తో వారిని అనుమతించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు అన్నీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, అందుకు తగ్గట్టుగా అగ్నిమాపక శాఖ నుండి ధృవీకరణ పత్రాన్ని తప్పని సరిగా పొందాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ప్రవేశం మరియు నిష్క్రమణ ప్రణాళికను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని, ఈ ప్రణాళికకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తప్పనిసరిగా ఉండాలన్నారు. అదే విధంగా ప్రవేశం మరియు నిష్క్రమణ ద్వారాలను తెలిపే సైన్ బోర్డులను అన్ని చోట్లా ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం మీద ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళిక బద్దంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం.విజయ సునీత మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లు ఎవ్వరికీ మొబైల్స్ గాని, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకువెల్లేందుకు అనుమతించడం లేదని, అరకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అరకు పార్లమెంటుకు సంబంధించి అరకు, పాడేరు సెగ్మెంట్ల కౌంటింగ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి రంపచోడవరం జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సిఇఒకు వివరించారు. అరకులో 304, పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్, పాడేరులో 318 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్, రంపచోడవరంలో 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓట్ల లెక్కింపుకు వరసగా 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగి నందున అరకులో 22 రౌండ్లు, పాడేరులో 23 రౌండ్లు, రంపచోడవరంలో 20 రౌండ్లు లెక్కింపు ఉంటుందని వివరించారు. ముందుగా పోస్టల్ బ్యాలేట్ల లెక్కింపు జరుగుతుందని అరకులో 3492, పాడేరులో 2546, రంపచోడవారంలో 4123 కలిపి మొత్తం 10,161 పోస్టల్ బ్యాలేట్లతో పాటు సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి పాడేరు రిటర్నింగ్ అధికారి జెసి భావన వశిష్ఠ్, డిఆర్ఓ బి.పద్మావతి, పలువురు ఎఆర్ఒలు, ఎస్డిసిలు పాల్గొన్నారు.

# ఏపీ కూటమిలో ఉత్సాహం నింపిన ఎగ్జిట్ పోల్స్ ...

## అనకాపల్లి పార్లమెంట్ బిజెపి ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్...

అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త



ఈ నెల 4న వెలువడనున్న ఫలితాలలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం సాధించడం ఖాయమని వెల్లడి చేసిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఏపీ కూటమిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయని అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమిదే విజయం అని చెప్పాయన్నారు. అలాగే నేషనల్ ఎగ్జిట్ పోల్స్ కూడా అటు కేంద్రంలో కూడా ఎన్‌డిఏ కూటమే విజయం సాధిస్తుందని పేర్కొన్నాయని గుర్తుచేశారు. అయితే వైసిపి వారు మాత్రం తమ సొంత సర్వేలతో తృప్తి పడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి హ్యాట్రిక్ సాధిస్తుందని అన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రం లోనూ ఎన్ డి ఏ కూటమి విజయం సాధించడం వలన రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగానే..విజయం సాధించిన వెంటనే అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తోబాటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్రం సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఆ విధంగా ప్రజల ఋణం తీర్చుకుంటానని సీఎం రమేష్ హామీ ఇచ్చారు.

# పిడుగుపాటుకు గురై మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన రేగం మత్స్యలింగం



అరకులోయ, జూన్ 2 ప్రభాతవార్త

అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ కేంద్రంలో పిడుగు పాటుకి గురై మృతి చెందిన గెమ్మెలి రంగారావు కుటుంబాన్ని ఆదివారం వైసిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం పరామర్శించారు. వాలీబాల్ క్రీడా మైదానంలో వాలీబాల్ ఆటను చూస్తున్న సమయంలో పిడుగుపాటుకు హుకుంపేట మండలంకు చెందిన గెమ్మెలి రంగారావు, గెమ్మెలి సాయి అనే ఇద్దరి యువకులు గురి కాగా వారిలో ఒక యువకుడు అక్కడి కక్కడే మృతి చెందిగా, మరొకరు స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి విదితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న హుకుంపేట మండల జడ్పిటిసి, వైసీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం తక్షణమే ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన కుటుంబాన్ని, అలాగే చికిత్స పొందుతున్న యువకుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా పోస్టుమార్టం కార్యక్రమాన్ని దగ్గరుండి జరిపించి, పిడుగు పడి మృతిచెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు తన వంతుగా కొంత ఆర్థిక సహాయం చేశారు.

# పుస్తక పఠనంపై అవగాహన

గొలుగొండ, జూన్ 2, ప్రభాతవార్త



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులను ఆహ్లాద పరిచి పోటీ తత్వం పెంపొందేలా గే ఆటలు లెమన్ అండ్ స్పూన్ గేమ్ నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 22 మందికి పైగా పాల్గొన్నారు.

# మరో 24 గంటల్లో తేలనున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థుల రాజకీయ భవిష్యత్

## ఉత్కంఠలో వైసిపి-కూటమి అభ్యర్థులు - పాడేరు ఎమ్మెల్యే పీఠం ఎవరికి దక్కేనో..? - పోలింగ్ శాతం పెరగటంతో అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్ - గెలుస్తామంటూ ఎవరికివారే మేకపోతు గాంభీర్యం - గెలిస్తే మత్స్యరాస విశ్వేశ్వరరాజు రాజకీయ భవిష్యత్ - కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరికి అదృష్టం వరించేనా? - ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో కూడా ఉత్కంఠ

పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగి సుమారు 23 రోజులు వ్యవధిలో ఎన్నికల ఫలితాలు రానున్నాయి. అయితే ఎన్నికల ఫలితాలు ఏ విధంగా వస్తాయో ఓటర్లు ఏ అభ్యర్థి వైపు మొగ్గ చూపారో లేదా ఏ పార్టీపై మొగ్గ చూపారో నంటూ నరాలు తెగెలా ఉత్కంఠతో అభ్యర్థులతో పాటు ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లులలో సైతం టెన్షన్..టెన్షన్‌గా ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. మరో గంటల వ్యవదిలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలు తేలనుంది. ఓటర్లు ఎవరికి అధికారం కట్టబెట్టనున్నారో తేలనుంది. అయితే గత ఏడాది కంటే ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు, అరకు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెరగటంతో అభ్యర్థుల్లో సైతం ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో నంటూ వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే అభ్యర్థులు మాత్రం పైకి మేకపోతు గాంభీర్యంగా ప్రదర్శిస్తున్నా లోలోపల ఓటర్లు ఎవరి కొంపముంచారో నంటూ నరాలు తెగే ఉత్కంఠతో మాత్రం ఈ ఇరవై రోజులు టెన్షన్ వాతావరణంలో మాత్రం ఉన్నారనేది నగ్నం సత్యం. ఈ ఎన్నికల్లో అధికార వైసిపి-టిడిపి, జనసేన, బిజెపి కూటమి మద్యేనే పోటీ ఉంటుందని అనుకున్నా తృతీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ లేదా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు మాత్రం ఈ ఎన్నికల్లో మాకున్న ప్రజా బలం చూపుతామంటూ ఎన్నికల ఫలితాల్లో తమ సత్తా చాటనున్నామని ఆయా పార్టీల అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులు స్పష్టం చేస్తున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలు మైదాన ప్రాంతాల్లో ఏలా ఉన్నా అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో మాత్రం వైసిపి, టిడిపి కూటమి అభ్యర్థుల మద్యే తీవ్ర పోటీ నెలకొని ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఆర్ జిల్లా పాడేరు డివిజన్‌లో ఏజెన్సీ 11 మండలాల పరిధిలో ఉన్న పాడేరు, అరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల మరోఎత్తుగా చెప్పవచ్చు. ముందుగా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి వస్తే..

### పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2014

ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా గిడ్డి ఈశ్వరి పోటీ చేసి పాడేరు ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం రాజకీయ పరిణామాల కారణంగా వైసిపి నుంచి ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికే 2019 ఎన్నికల్లో పాడేరు టిడిపి టిక్కెట్ ఇచ్చి ఎన్నికల బరిలో పార్టీ అధిష్టాణం దించింది. అయితే అప్పుడు వైఎస్ జగన్ ప్రభంజనంలో ఈశ్వరి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల్లో రాజకీయ పరిణామాల మద్య టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థిగా పాడేరు టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్ గిడ్డి ఈశ్వరికి కేటాయించారు. మూడవ సారి పాడేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గిడ్డి ఈశ్వరి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో గిడ్డి ఈశ్వరి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే వైసిపి పై ప్రజా వ్యతిరేకత ఉందని టిడిపి మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలను అలాగే జిఒ నెంబర్3 పునరుద్దరణ, డిఎస్సీ పై సిఎంగా తొలి సంతకం, మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ఇలా అనేక ఆకర్షనీయమైన పథకాలు మేనిఫెస్టోలో పొందు పరచడంతో కూటమి అభ్యర్థిగా పాడేరు ఎమ్మెల్యే గెలుపొందుతానని ధీమాతో గిడ్డిఈశ్వరి ఉన్నారు. అయితే పోలింగ్ శాతం పెరగటంతో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో ఎటూ తేల్చుకోలేని స్థితిలో ఉన్నా ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని మాత్రం గిడ్డి ఈశ్వరి మాత్రం ధీమాతో ఉన్నారు. అంతేకాకుండా పాడేరులో టిడిపికి పూర్వవైభవం తీసుకువచ్చి పాడేరులో టిడిపి జెండా ఎగురవేసి కంచుకోటగా చేయాలనే తపనతో ఉన్నారు. ఇందులో భాగంగా గిడ్డి ఈశ్వరి గెలుపుకోసం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసారు. దీంతో పార్టీ కేడర్ సహకారంతో నియోజవర్గ ప్రజలు మద్దతుతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎన్నికల కౌంటింగ్ మరి కొన్ని గంటల వ్యవధి ఉండటంతో గెలుపు ధీమాతో ఉన్న గిడ్డి ఈశ్వరి కూడా ఫలితాలపై ఉత్కంఠతో టెన్షన్ ..టెన్షన్‌తో ఉన్నట్టు తెలుస్తోంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఎన్నికల బరిలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో పాడేరు టిక్కెట్ ఆశించినా వైసిపి అధిష్టాణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి టిక్కెట్ కేటాయించారు. దీంతో విశ్వేశ్వరరాజు గత ఎన్నికల్లో నిరాశకు గురయ్యారు. అయితే ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అధిష్టాణం సిట్టింగ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి టిక్కెట్ ఇవ్వకుండా పాడేరు వైసిపి టిక్కెట్ మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు కేటాయించారు. దీంతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యరాస విశేశ్వరరాజు ఎన్నికల ప్రచారంలో పార్టీ కేడర్‌ను భాగస్వామ్యం చేస్తూ ఎన్నికలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నవరత్నాలు అమలు అలాగే వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన నవరత్నాలు సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాలంటీర్లు, సచివాలయం వ్యవస్థ లబ్దిదారులు ఇంటికే పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు పాడేరు ఎమ్మెల్యేగా తన విజయానికి దోహదపడతాయని గట్టి నమ్మకంతో అభ్యర్థి విశ్వేశ్వరరాజు ఉన్నారు. ఈ ఎన్నికలు వైసిపి అభ్యర్థి విశ్వేశ్వరరాజుకు రాజకీయ భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలుగా చెప్పవచ్చు. ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజు గెలిస్తే తన జాతకం మారనుందనే చెప్పాలి. వైసిపి అభ్యర్థి విశ్వేశ్వరరాజు తనకు 15 వేల నుంచి 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తాననే ధీమాతో ఉన్నా అధిక శాతం ఓటర్లు పోలింగ్ శాతం ఉండటంతో లోలోపల ఫలితాలపై టెన్షన్‌లోనే ఉన్నట్టు తెలుస్తోంది. మత్స్యరాసవిశ్వేశ్వరరాజుకు గత ఎన్నికల్లో టిక్కెట్ రాలేదని ఈ ఎన్నికల్లో టిక్కెట్ రావడంతో ప్రజల్లో కొంత సానుభూతితో పాటు గిరిజన ప్రాంతంలో వైసిపికి గిరిజనుల్లో మంచి ఆధరణ ఉండటంతో ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ఓటర్లు వైసిపికే ఓటు వేసారని ఈ ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందుతాననే ధీమాతో మత్స్యరాస విశ్వేశ్వరరాజు ధీమాగా ఉన్నారు. పాడేరు కోటలో వైసిపి మళ్లీ పాగా వేయనున్నామనే నమ్మకంతో పార్టీ కేటర్ ఉన్నారు. వైఎస్ జగన్ మళ్లీ సిఎంను చేయాలనేలక్ష్యంతో పాడేరు నియోజకవర్గ ఓటర్లు వైసిపికి ఓటు వేసినట్టు గట్టి విశ్వాసంతో వైసిపి అభ్యర్థి ఉన్నారు. వైసిపి కేడర్ అయితే పాడేరులో వైసిపి గెలిచినట్టేనంటూ ధీమాతో పాటు ఊహల్లో ఉన్నారు. అయితే వైసిపి అభ్యర్థి విశ్వేశ్వరరాజు కూడా కౌంటింగ్ మరి కొన్ని గంటలకు ఉండటంతో ఉత్కంఠతో ఫలితాలు ఏవిధంగా వస్తాయోనంటూ టెన్షన్‌తోనే ఉన్నారు. అయితే ఫలితాలు ఏవిధంగా రానున్నాయో వేచిచూడాల్సిందే. ఇదిలా ఉండగా వామపక్షాలు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శతక బుల్లిబాబు, బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుర్లఅప్పారావు, కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంతల సుబ్బారావు ఎన్నికల బరిలో ఉన్నారు. వీరంతా కూడా ఫలితాలపై ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు ఎవరికి అధికారం కట్టబెడతారోనంటూ టెన్షన్‌గా ఎన్నికల ఫలితాలపై అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే నియోజకవర్గ ఓటర్లు మార్పు కోరుకుంటారా లేదా అధికార పార్టీ అభ్యర్థికే పట్టం కడతారా లేదా కూటమి టిడిపి అభ్యర్థికే పట్టం కడతారో నరాలు తెగినంత ఉత్కంఠ అయితే మాత్రం పాడేరు నియోజకవర్గం ప్రజల్లో పార్టీ నేతల్లో ఉంది. పాడేరు అసెంబ్లీ బరిలో స్వాతంత్ర్య అభ్యర్థులు బరిలో ఉన్నా వారి సామాజిక వర్గం ఓటర్లు అంతా ఓట్లు వేస్తే గెలుపు ఖాయం అంటూ వారిలెక్కల్లో వారున్నారు. మొత్తం మీద మరో 24 గంటల్లో పాడేరు ఎమ్మెల్యే ఎవరో తేలనుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ ..టెన్షన్ ఉండగా ఫలితాలపై ఓటర్లు ఆశక్తిగా ఎదురుచూస్తున్నారు. పాడేరు నియోజకవర్గ ఓటర్లు ఎవరికి పట్టం కట్టనున్నారో మంగళవారం ఎన్నికల ఫలితాల్లో తేలనుంది. ఎవరికి ఎమ్మెల్యే పీఠం దక్కనుందో చూడాల్సిందే. పాడేరు అసెంబ్లీ లో 16 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు.

### భిన్నంగా పాడేరు నియోజకవర్గ ప్రజల తీర్పు:

అసెంబ్లీ ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గ ప్రజలు తీర్పు భిన్నంగా ఉంటూ వస్తుంది. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును బట్టి అంచన వేయవచ్చు. 1983 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం వేసిన పాడేరు నియోజకవర్గ ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తమర్భ చిట్టినాయుడు ఎమ్మెల్యేగా గెలిపించారు. అలాగే 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనంలో బహుజన సమాజ్‌పార్టీ తరపున పోటీ చేసిన లకే రాజారావును ఎమ్మెల్యేగా గెలిపించి ఇక్కడ ప్రజలు భిన్నంగా తీర్పుచెప్పారు. పాడేరు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీకి పాడేరు కంచుకోటగా ఉండేది. 1967 నుంచి ఇప్పటి వరకు ఐదుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందగా 1985, 1994, 1999 ఎన్నికల్లో టీడీపీ మూడు సార్లు ఎమ్మెల్యే పదవులను కైవసం చేసుకుంది. అప్పట్లో కాంగ్రెస్ కంచుకోటను టీడీపీ బద్దలు కొట్టిందనే చెప్పాలి. 2009 ఎన్నికల్లో పి.బాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొందటంతో కాంగ్రెస్ కోటను కాపాడినట్టయింది. ఎమె ్మల్యేలుగా గెలుపొందిన వారిలో భగత కులస్తులేకాగా ఒక్క బాలరాజు మాత్రం వాల్మీకి సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం. ఈ నియోజకవర్గంలో భగత సామాజిక వర్గం ఓట్లు ప్రథమ స్థానంలో ఉండగా ద్వితీయ స్తానంలో కొండదొర సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారు. గత ఎన్నికల్లో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన పి.బాలరాజు గెలుపొందారు. రెండవ సారి ఎన్నికల బరిలో బాలరాజు ఉన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గిడ్డి అప్పలనాయుడు కుమార్తె గిడ్డి ఈశ్వరి మాజీ మంత్రి బాలరాజుపై విజయం సాధించారు. ఆఎన్నికల్లో గిడ్డి ఈశ్వరి పార్టీ పరంగా నిర్వహించిన సమైఖ్యాంధ్ర ఉద్యమం ఎంతగానో కలిసి వచ్చింది. వైసిపి తరుపున గిడ్డి ఈశ్వరి, కాంగ్రెస్ పార్టీ తరుపున అప్పటికి మంత్రిగా ఉన్న పసుపులేటి బాలరాజు, సిపిఐ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు, బిజెపి-టిడిపి అభ్యర్థిగా లోకులగాంధీ పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నా వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న గిడ్డి ఈశ్వరి పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే రాష్ట్ర పునర్వ్యభజతో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుకు రాష్ట్ర విభజనతో పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిలకు కలసివచ్చిందనే చెప్పవచ్చు. మరి 2019 ఎన్నికల్లో పాడేరు ప్రజలు రెండవ సారి వైసిపి అభ్యర్థికే పట్టం కట్టారు. ఈ 2024 ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు వైసిపికి మళ్లీ పట్టం కడితే మాత్రం నియోజకరవ్గంలో ఆయా పార్టీల మనుగడ ప్రశ్నార్థకమే. నియోజక వర్గ ప్రజలు తీర్పు ఏవిధంగా ఉంటుందో నంటూ అందరూ ఫలితాలపై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## న్యూరాలజీ విభాగంలో డా.రవిచంద్‌కు నాల్గవ ర్యాంకు

గరుగుబిల్లి, జూన్ 2, ప్రభాతవార్త



ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వైద్య విద్య సూపర్ స్పెషాలిటీ కోర్సులలో న్యూరాలజీ విభాగంలో జాతీయ స్థాయిలో డాక్టర్ శంబంగి రవిచంద్‌కు నాల్గవ ర్యాంకు సాధించాడు. పార్వతీపురం మన్యం జిల్లా మార్కొండపుట్టి గ్రామానికి చెందిన డాక్టర్ శంబంగి రవిచంద్ హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం ప్రముఖ విశ్వవిద్యాలయం బనారస్ హిందూ యూనివర్సిటీలో ఎండి జనరల్ మెడిసిన్‌ను పూర్తి చేశారు. మార్కొండపుట్టి గ్రామానికి చెందిన రవిచంద్ తండ్రి శంబంగి తిరుపతిరావు వ్యవసాయం చేస్తుండగా, తల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. జాతీయ స్థాయిలో న్యూరాలజీ విభాగంలో నాల్గవ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవ మహోత్సవం



దత్తిరాజేరు, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలోని పాచలవలస గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఆలయం పదవ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గుషిడి శ్రీనివాస్, జయలక్ష్మి దంపతులు గ్రామ పెద్దలతో అర్చకులు రవి గురుస్వామి మంత్ర ఉత్సవ పూజలు పాలాభిషేకం జలాభిషేకం, కుంకుమ పూజలు చేపట్టారు. భక్తులు అభిషేకాలు గోత్ర నామాలతో అమ్మవారికి పూజలు చేశారు. భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్.కోట వేసవి బ్యాడ్మింటన్ శిక్షణలో దుస్తులు పంపిణీ

శృంగవరపుకోట, జూన్ 2, ప్రభాతవార్త



ఎస్.కోటలోని కేంబ్రిడ్జి నారాయణ పాఠశాలలో జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో ఆదివారం ఉదయం క్రీడాకారులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.వి సత్యశేఖర్, ఎ.రమేష్, చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, తల్లిదండ్రులు చేతుల మీదుగా క్రీడా దస్తులు పంపిణీ జరిగింది. అనంతరం శిక్షణ శిబిరంలో జరుగుతున్న టోర్నమెంటులో ఫైనల్స్‌కు చేరుకున్న క్రీడాకారులు వారు ప్రదర్శిస్తున్న సత్యశేఖర్ తిలకించి, క్రీడాకారులకు స్పోర్ట్స్ ఇంజురీస్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు కోచ్ మహమ్మద్ అస్లాం, బి.హారిక, సి.మౌనికలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతులు

రామభద్రపురం, జూన్ 2, ప్రభాతవార్త

స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చెందిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని విద్యాశాఖాధికారి కె.మోహనరావు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు సంతృప్తికరం

విజయనగరం జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం జిలా యంత్రాంగం ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఎన్నికల సంఘం తరపున ఓట్ల లెక్కింపు పరిశీలకులుగా నియమితులైన డాక్టర్ దేబజిత్ ఖనికర్ అన్నారు. లెండీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం చేసిన కౌంటింగ్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థుల తరపున కౌంటింగ్ ఏజెంట్లు నిర్ణీత సమయానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని తద్వారా కౌంటింగ్ సకాలంలో ప్రారంభించేందుకు వీలవుతుందన్నారు. ఈ విషయమై ఆయా అభ్యర్థులను ముందుగా సమాచారం అందించి వారు సకాలంలో కౌంటింగ్ కేంద్రం చేరుకునేలా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి నూకరాజుకు సూచించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమాచార కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ మీడియాకు చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట లైజన్ అధికారి లక్ష్మీనారాయణ కూడా ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల పరిశీలకుడు

విజయనగరం, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి



కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా లెండి కళాశాలలో ఏర్పాటు చేసిన విజయనగరం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం అనుసరించనున్న పద్ధతులు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మి వివరించారు.

## జిల్లాలో 144 సెక్షన్ అమలు

విజయనగరం, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి

ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వ తేదీన జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఈ సెక్షన్‌ను విధిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఏ ఐదుగురు కంటే ఎక్కువమంది గుమిగూడ కూడదని, ఎవరూ ఎటువంటి ఆయుధాల ఉండకూడదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల కార్యకర్తలు కర్రలు, కర్రలతో కూడిన జెండాలను సైతం పట్టుకుని తిరగకూడదని స్పష్టం చేశారు. 4వ తేదీన డ్రైడేగా ప్రకటించడం జరిగింది. ఎక్కడైనా, ఎవరైనా మద్యం విక్రయించినా, సేవించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సరఫరా చేసే రెస్టారెంట్లు, హోటళ్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫలితాల రోజున ఊరేగింపులు, ప్రదర్శనలు చేయకూడదని, లౌడ్‌స్పీకర్లు, డిజెలను వినియోగించకూడదని, బాణసంచా కాల్చడాన్ని సైతం నిషేధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



పార్వతీపురం, జూన్ 2, ప్రభాతవార్త

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. ఎన్నికల లెక్కింపు జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. లెక్కింపు ఏర్పాట్లపై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ వివరించారు. ఉద్యాన కళాశాలలో నాలుగు శాసనసభ నియోజకవర్గాల ఇవిఎం ఓట్ల లెక్కింపుతో సహా అరుకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన మొత్తం పోస్టల్ బ్యాలెట్లు, నాలుగు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంటు ఇవిఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపునకు 8 కౌంటింగ్ హాల్ , పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఒక కౌంటింగ్ హాల్ వెరసి 9 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ రెండు రౌండ్లలో ముగుస్తుందని ప్రతి రౌండ్‌కు రెండున్నర నుంచి మూడు గంటల సమయం పడుతుందన్నారు. ప్రథమ చికిత్స, అగ్నిమాపక యంత్రాన్ని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కౌంటింగ్ అనంతరం పరిస్థితుల రీత్యా కొనసాగింపుపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. 158 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్లు నిరంతరం నిఘాలో ఉంటాయని ఆయన వివరించారు. అలాగే ఎస్పీ, ఏఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, 17 మంది సిఐలు, 24 మంది ఎస్.ఐలతో సహా ఐదు వందల మంది పోలీసు బందోబస్తు, ఒక కేంద్ర బలగంతో బందోబస్తు ఉందన్నారు. జిల్లాలో 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మద్యం విక్రయాలపై నిషేదం విధించడం జరిగిందని ఆయన తెలిపారు.

## గ్యాస్ లీక్‌తో అగ్ని ప్రమాదం

కురుపాం, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని మామిడిమానుగూడలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆదివారం గ్రామానికి చెంది బిడ్డిక సీమయ్య ఇంటిలో వంట గ్యాస్ లీకై ఇంటికి నిప్పంటుకుంది. దాంతో ఇంటిలో సామాగ్రి మొత్తం కాలిపోవడంతో సుమారు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం సంభవించిన సమయంలో ఎవరు ఇంటిలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాదితుడు కోరుతున్నారు.

## చంద్రబాబు సీఎం కావాలి : లలితకుమారి



శృంగవరపుకోట, జూన్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ఎస్.కోట నియోజకవర్గ కూటమి అభ్యర్థిని కోళ్ల లలితకుమారి ఆదివారం ఎస్.కోట పట్టణ కేంద్రంలో శ్రీ దుర్గమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర ప్రజలంతా క్షేమంగా ఉండాలని మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. అభివృద్ధి సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేసిన సీఎం చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అయితే ఆంధ్ర రాష్ట్రం మరింత ప్రగతి పథంలో దూసుకుపోతుందని దర్శనాల అనంతరం కోళ్ల లలితకుమారి అభిప్రాయపడ్డారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం : కెవిడి ఎంప్లాయీస్ ఉదారత

నెల్లిమర్ల, జూన్ 2, ప్రభాతవార్త



ఇటీవల బొండపల్లి మండల ం ముద్దూరు-తమటాడ గ్రామాల మధ్య జరిగిన ఆటో బోల్తా ప్రమాదంలో తీవ్ర ంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్ల మండలం భూపాలపురం గ్రామానికి చెందిన బాదితురాలు నైదాన వెంకటలక్ష్మికి మండలంలోనికి కొండవెలగాడ గ్రామానికి చెందిన కెవిడి ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు 60 వేల రూపాయిలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి ఈ మొత్తాన్ని ఆమె తల్లిదండ్రులకు అందజేశారు.

**పారసాం ఉపాధి వేతన దారులు రూ.33 వేలు**

ఆటో ప్రమాద బాధితురాలు వెంకటలక్ష్మికి నెల్లిమర్ల మండలం పారసాం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పదకం ఫీల్డ్ అసిస్టెంట్ తర్లాడ సత్తిబాబుతో పాటు ఆ గ్రామానికి చెందిన ఉపాధి వేతన దారులు కలిసి 33 వేల రూపాయిలను ఆ గ్రామ పెద్దల చేతుల మీదుగా వెంకటలక్ష్మి తల్లిదండ్రులకు అందజేశారు. అనారోగ్యం నుంచి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కూటమిదే అధికారం: జనసేన రాష్ట్ర పిఎసి సభ్యురాలు పడాల అరుణ

గజపతినగరం, జూన్ 2, ప్రభాతవార్త




రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోనికి రావడం ఖాయమని, దాదాపు ప్రధాన ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా ఇదే విషయానిన స్పష్టం చేశాయని మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర పిఎసి కమిటి సభ్యురాలు పడాల అరుణ అన్నారు. ఆదివారం ఆమె స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ముందు నుంచి అందరూ ఊహించినట్టు గానే ఎన్‌డిఎ కూటమి అధికారంలోని వస్తుందని భావించారని, అది నేడు నిజం కాబోతుందన్నారు రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసమే తమ అధినేత పవన్ కళ్యాణ్ టిడిపితో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. ఎంతో అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు నేతృత్వ ంలో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకువెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశలు ,ఆశయాలుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పడాల అరుణతో పాటు పార్టీ పార్వతీపురం నియోజక వర్గసమన్వయ కర్త ఆదాడ మోహన్,గజపతినగరం మండల కమిటి అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు,దత్తి రాజేరు మండల కమిటి అధ్యక్షుడు చప్ప అప్పారావు,పార్టీ సీనియర్ నాయకుడు శరత్,జిల్లా కార్యనిర్వాహక కమిటి సభ్యుడు మామిడి దుర్గా ప్రసాద్, యశ్వంత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్,జిల్లా నాయకులు వనక నరసింగరావు,గణేష్ పాల్గొన్నారు.

## ఎల్.కోట మోడల్ స్కూల్‌లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలు

లక్కవరపుకోట, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలోని ఎల .కోట మేజర్ పంచాయిలో గల మోడల్ స్కూల్‌లో 2024-25 సంవత్సరానికి గాను మిగిలి ఉన్న 7,8,9 తరగతుల సీట్లలో ప్రవేశాలకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. జూన్ 7లోపు దరఖాస్తులను నేరుగా స్కూల్‌కి అందజేయాలని జూన్ 9న కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులు పాఠశాలలో లభ్యం అవుతాయని తెలిపారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, జూన్ 2, ప్రభాతవార్త



ఈ నెల 4న ఎచ్చెర్ల శివాని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. 2000 మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి కౌంటింగ్ విధులకు కేటాయించామని అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ అధికారికంగా ప్రారంభమవుతుందని, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి తొలి ఫలితం, చివరగా పాతపట్నం ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కౌంటింగ్ కోసం 17 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశామని, 112 ఈవీఎంలను లెక్కించే టేబుళ్లు, 30 పోస్టల్ బ్యాలెట్ లెక్కించే టేబుళ్లు ఉంటాయన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం కాగా అరగంట తర్వాత ఈవీఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పోలీస్ సిబ్బంది, ఏపీఎస్పీ, ఐటిబిపితో కలిపి మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆర్ఓ, ఏఆర్ఓ, అబ్జర్వర్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కౌంటింగ్ జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన తర్వాత కౌంటింగ్ ముగిసే వరకు ఉండవచ్చు. అయితే ఒకసారి వెళ్లిపోతే మళ్లీ లోపలికి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఐదు వైద్య ఆరోగ్య శాఖ బృందాలు, రెరండు అంబులెన్స్‌లు, ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంచామన్నారు.

**మద్యం అమ్మకాలపై 24 గంటలు నిషేదం : జిల్లా ఎస్పీ రాధిక**

కౌంటింగ్ రోజున 24 గంటల పాటు మద్యం అమ్మకాలపై నిషేదం విధిస్తున్నట్లు సెక్షన్ 144 అమల్లోకి వస్తుందని ఎస్పీ రాధిక పేర్కొన్నారు. అభ్యర్థులు, పార్టీలు ఎవరూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని, ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ రోజున శివాని ఇంజనీరింగ్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించామని, కౌంటింగ్‌కి హాజరయ్యే సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు తమతో ఎలాంటి మొబైల్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకు రావద్దని స్పష్టం చేశారు. జిల్లాలో 55 పికెట్స్ ఏర్పాటు చేశామని, నియోజకవర్గానికి మూడు చొప్పున కా ్వట్ బృందాలు తిరుగుతాయని ఎక్కడైనా అలజడులకు పాల్పడిన వారిని ఈ బృందాలు అదుపులోకి తీసుకుంటాయని పేర్కొన్నారు. బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేదమని, ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో 4877 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, అదనపు ఎస్పీ ప్రేమ కాజల్‌లు విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలో నవధాన్యాల కిట్స్ తయారీ



కంచిలి, జూన్ 2, ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం గ్రామంలో ఆదివారం రైతుల సమక్షంలో నవధాన్యాల కిట్స్ తయారు చేయడం జరిగింది. కొబ్బరి తోటలకు ఆరు కేజీల విత్తనాలు చొప్పున 100 మందికి 60 కిట్స్ గూర్చి వరి రైతులకు 60 మంది రైతులకు ఒక కిట్టు 12 కేజీల చొప్పున తయారు చేయడం జరిగింది. 28 రకాల విత్తనాల ధాన్యాలు పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, తీగ జాతి పచ్చిరొట్ట విత్తనాలు అన్ని కలిపి రైతులకు కిట్‌లా తయారు చేసి ఇవ్వడం జరిగింది. ఆదివారం ఈ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎల్1ఎస్ శివానందం, కామరాజు, అంపురం యూనిట్ ఐసిఆర్‌పిఎస్ హాజరయ్యారు.



## రైల్వే స్టేషన్‌లో సమస్యలు పరిష్కరించాలి

కంచిలి, జూన్ 2, ప్రభాతవార్త

ఒక ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఖుర్దా డివిజన్, భువనేశ్వర్ ప్రధాన కార్యాలయం రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ హెచ్. ఎల్.లువాంగ్‌ను సోంపేట రైల్వే స్టేషన్ వినియోగదారుల సంఘం సభ్యులు బుడ్డెపు కామేష్‌రెడ్డి, బొండాడ పురుషోత్తం యాదవ్‌లు కలిసి సోంపేట రైల్వేస్టేషన్ సమస్యలు వివరించారు. సోంపేట రైల్వేస్టేషన్‌లో కోచ్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రైళ్లకు హాల్టులు కల్పించాలని, ఎల్‌టిటి విశాఖపట్నం-ముంబాయి రైలు విశాఖపట్నం నుంచి కాకుండా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించాలని, సోంపేటలో హాల్టు కల్పించాలని, మరుగుదొడ్లు, తాగునీరు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు.

# శ్రీకాకుళం వార్త



## నిబంధనలకు విరుద్ధంగా వెళితే చర్యలు తప్పవు



వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వెళితే చర్యలు తప్పవని పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని ఆయన చెబుతూ, ప్రస్తుతం 144 సెక్షన్ మరియు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఏ పార్టీ గెలిచినా ఆ పార్టీ తరపున ఆయా గ్రామాల్లో ఎటువంటి కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. అలాగే విజయోత్సవ ర్యాలీలు చేయకూడదని, జన సమూహంతో కూడుకున్న సభలు గాని సమావేశాలు గాని నిర్వహించకూడదని, అదే విధంగా జనాలు గుమిగూడి ఉండకూడదని అన్నారు. బాణాసంచా, టపాసులు కాల్చరాదని, డీజే సౌండ్స్‌తో కూడుకున్న ఊరేగింపులు అసలు పెట్టకూడదని ఆయన చెబుతూ ఎవరైనా నిబంధనలకు విరద్ధంగా వ్యవహరిస్తే పోలీస్ శాఖ చట్టపరమైన, కఠినమైన చర్యలు చేపడుతుందని సిఐ చంద్రమౌళి హెచ్చరించారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## సాగునీటి కాలువలకు పొంచి ఉన్న ముప్పు

ఆముదాలవలస (సరుబుజ్జిలి), జూన్ 2, ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలంలో గల పాలవలస గ్రామం సమీపంలో ఉన్న యరగాం-పురుషోత్తపురం సాగునీటి ప్రధాన కాలువ. చింతబట్టి పిల్లకాలువలకు ప్రమాదం పొంచి ఉందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. సాగునీటి కాలువ గట్టును బలహీనం చేస్తూ రాత్రి వేళ మట్టి దందాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. సాగునీటి కాలువ గట్టును నిబంధనల ప్రకారం తట్ట మట్టి కూడా తొలగించడానికి వీలు లేదు. అలాంటిది ఏకంగా గట్టును చిత్ర విచిత్రంగా తవ్వకాలు చేసి నామరూపాలు లేకుండా మట్టి దందా చేసే ముఠా చెరబడుతున్నారు. ఎచ్చెర్ల మండలానికి చెందిన ఓ వ్యక్తి ఈ దందాకు పాల్పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. పొలాల్లో మట్టి తవ్వకాలు చేపట్టినట్లు అందరికీ చూపిస్తూ సాగునీటి కాలువ గట్టును తొలగిస్తూ తవ్వకాలు చేస్తున్నాడు. ఈ దందా అంతా గత నెల రోజుల నుంచి రాత్రి సమయాల్లో జోరుగా సాగుతుంది. వాస్తవంగా ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి, గ్రావెల్, కంకర వంటివి రవాణా చేస్తే విశ్వసముద్రం అనే ప్రైవేట్ సంస్థకు తగిన పన్నులు చెల్లించాలి. ఈ సంస్థ ప్రభుత్వానికి తగిన సొమ్ము కట్టి లీజుకు తీసుకోవడంతో వారు పన్నులు వసూలు చేయడం జరుగుతుంది. ఈ సంస్థకు చెందిన సిబ్బంది పగటి వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు మునగవలస షెడ్ వద్ద కాపలా ఉంటూ పన్నులు వసూలు చేస్తున్నారు. రాత్రి వేళ సిబ్బంది కాపలా లేకపోవడంతో ఈ మట్టి దందాను నడుపుతూ తమ జేబులు నింపుకుంటున్నారు. ఇటీవల ఇలాంటి మట్టి దందా రాత్రి వేళ చేయడంతో మట్టి లారీ బైక్‌ను ఢీకొట్టడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మట్టి దందా చేసే వ్యక్తి రాజీ చేసుకుని మరలా అలాంటి మట్టి దందాను రాత్రి వేళ నడుపుతున్నందున వాహనదారులు హడలిపోతున్నారు. లారీలు స్పీడ్‌గా నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని వాపోతున్నారు. రాత్రి వేళ మట్టి దందా చేస్తే ఎటువంటి పన్నులు కట్టవలసిన అవసరం లేదని ఎచ్చెర్లకు చెందిన వ్యక్తి విశ్వసముద్రంలో ఉన్న ఓ వ్యక్తికి కొంత నగదు ముట్టజెప్పి యధేచ్ఛగా మట్టి దందాను నడుపుతున్నాడు. పన్నులు కట్టకపోయినా ఎవరికి ఎటువంటి నష్టం లేదు. కానీ సాగునీటి కాలువ గట్టును బలహీనం చేస్తున్నందున పంట పొలాలకు ముంపు తప్పదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా వంశధార శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సాగునీటి కాలువలను పరిశీలన చేసి దందా చేసే వ్యక్తికి జరిమానా విధించి కాలువ గట్టును చదును చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## మహాసింగిలో శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుక

కొత్తూరు, జూన్ 2, ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని మహాసింగి గ్రామ శివారున ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శ్రీకూర్మం దేవాలయ అర్చకులు గోపినంబాళ వరదాచార్యుల చేతుల మీదుగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. కళా ్యణ మహోత్సవం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదిలా ఉండగా ఈ ఆలయాన్ని ఒడిషా రాష్ట్ర పర్లాకిమిడి గజపతిరాజులు కట్టించి స్వామి వారి ధూప దీప నైవేద్యాల కోసం సుమారు 150 ఎకరాల భూమిని సైతం దేవుని మాన్యానికి దానం చేశారు. అయితే కాలక్రమేణా ఈ ఆలయం శిలావస్థకు రావడంతో కొత్తురు కర్లెమ్మ గ్రామ పెద్దలతో పాటు మరికొంత మంది కలిసి కొత్తగా ఆలయ కమిటీని ఏర్పాటు చేసి నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. ఆలయాన్ని నిర్మించారు కానీ వరహా లక్ష్మినరసింహ స్వామి వారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించడంలో కొంత అలసత్వం నెలకొందని చెప్పవచ్చు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయానికి సరైన రహదారి మార్గం కానీ కరెంటు సదుపాయం లేదు. విషయాన్ని తెలుసుకున్న స్వర్గీయ గోగుల చల్లంనాయుడు కుమారుడు గోగుల వరప్రసాదరావునాయుడు పెద్ద మనసు చేసుకుని దేవాలయానికి జనరేటర్‌ని విరాళంగా ఇవ్వడం వలన ఈ ఆలయ నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయని చెప్పవచ్చు. ఆదివారం జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సముద్రంలో మునిగి మైనర్ బాలుడు మృతి

సంతబొమ్మాళి, జూన్ 2, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు సము ద్రతీరంలో విషాదం చోటు చేసుకుంది. సారవకోట మండలం మద్రిపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబం విహార యాత్రకు భావనపాడు సముద్రతీరానికి వచ్చారు. ఈ క్రమంలో ఉపేంద్ర (17) మైనర్ బాలుడు సరదాగా స్నానం చేద్దామని సముద్రంలో దిగాడు. కొంత సమయం తీరం ఒడ్డున కేరింతలు కొట్టిన ఉపేంద్ర అలల ఉధృతికి నీట మునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న నౌపడ పోలీసులు, భావనపాడు మైరైన్‌పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై కిషక్షర్ వర్మ తెలిపారు.

## తైక్వాండో విద్యార్థులకు వితరణ

ఇచ్ఛాపురం, జూన్ 2, ప్రభాతవార్త



స్థానిక వైఎస్సార్ కళ్యాణ మండపంలో శిక్షణ పొందుతున ్న తైక్వాండో విద్యార్థులకు ఎమ్రాన్ బ్యాటరీ డీలర్ తాడి గణేష్‌రెడ్డి పౌష్టికాహారం అందజేశారు. సుమారు 50 మంది విద్యార్థులకు అందజేశారు. తైక్వాండో కోచ్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున ్న కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ అధికారి లింగం చిరంజీవిరావు పాల్గొన్నారు.

## ఏఐ విధానంలో జ్ఞాన భారతిలో బోధన



ఇచ్ఛాపురం, జూన్ 2, ప్రభాతవార్త

ప్రస్తుత విద్యాసంవత్సరంలో జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) విధానంలో నూతన విద్యాబోధన ఉంటుందని సెక్రటరీ జోహార్‌ఖాన్ చెప్పారు. జాతీయ విద్యావిధానం అనుసరించి మైక్రోసాఫ్ట్ టూల్స్ ద్వారా నర ్సరీ నుంచి 12వ తరగతి వరకు బోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు జోహార్‌ఖాన్ ఏప్రిల్ 18 నుంచి మే 1 వరకు బెంగుళూరులో శిక్షణ పొందారు. మే 28 నుంచి జూన్ 1 వరకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పరిపాలన సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. సిబిఎస్ఈలో హైబ్రీడ్ లెర్నింగ్ డిజిటల్ లిటరిసీ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్య అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, రషీదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

3-6pg10.qxd:3-6pg10.qxd 1/1/02 5:44 AM Page 1



# టి 20 వర్ల్డ్‌కప్ టోర్నీ ప్రత్యేకతలు ఇవే




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024, సీజన్ 9 అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన జట్లతో టీ 20 ఆతిథ్య దేశాలు అమెరికా, వెస్టిండీస్‌లో సందడి నెలకొన్నాయి. విశ్వ కప్‌ను అందుకునేందుకు జట్లన్నీ పోటీ పడుతున్నాయి. ఈ పోరు ఆదివారం ప్రారంభం కాగా నెల రోజు పాటు కానసాగనున్నాయి. కెనడాతో జరిగిన ఫస్ట్ మ్యాచ్‌లో అమెరికా విజయం సాధించింది. ఇక 2007 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నేతృత్వంలో ప్రపంచ కప్ టోర్నీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ 8 టోర్నీలు నిర్వహించారు. టీ 20 ప్రపంచ కప్ ప్రతీ ఎడిషన్ లోనూ కొత్త దనాన్ని అందిస్తున్నారు. ఈ సరి కూడా అలంటి ప్రత్యేకతలే కన్పిస్తున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 సందర్భంగా టోర్నమెంట్ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని మూడు కొత్త విషయాలను చూడనున్నాయి. ఈ సారి టీ 20 వరల్డ్ కప్ కూడా ప్రత్యేకం. ఎందుకంటే టీ 20 చరిత్రలో తొలిసారిగా అమెరికాలో ఇంత పెద్ద క్రికెటన టోర్నమెంట్ నిర్వహించడం విశేషం. అమెరికా క్రికెట్‌కు ఏ మాత్రం ప్రసిద్ధి కాదు. ఇతర క్రీడలు అక్కడ ఎక్కువగా ఆడతారు. అయితే అక్కడ కూడా క్రికెట్‌ను వ్యాప్తి చేయాలనే ఉద్దేశ్యంతో అమెరికాలో ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచ కప్ గురించి పెద్దగా తెలియని దేశంలో నిర్వహించడం క్రికెట్ ప్రపంచానికి పెద్ద విషయమే అని చెప్పుకోవాలి. అలాగే ఈ సారి జరిగే టీ 20 ప్రపంచ కప్ ఫార్మాట్‌లో ఇప్పటి వరకూ అతి పెద్ద ప్రపంచ కప్‌గా ఉంది. ఈ సారి టీ 20 వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి.

ఇంతకు ముందు ఇన్ని జట్లు టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొన లేదు. కానీ ఈ సారి అది జరుగుతోంది. పపువా న్యూ గినియా, అమెరికా, నేపాల్, కెనడా, ఉగాండా వంటి జట్లు కూడా ఈ సారి టీ 20లో భాగస్వాములయ్యాయి. ఇక ఇప్పటి వరకూ ప్రపంచంలోని పలు నగరాల్లో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఈ సారి మాత్రం భారతీయులు, పాకిస్థానీయులు అధికంగా నివసిస్తున్న ప్రాంతంలో ఈ రెంటి టీమ్‌ల మధ్య పోటీని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సారి టీ 20 ప్రపంచ కప్ సందర్భంగా న్యూయార్క్ లాంటి పెద్ద నగరంలో నిర్వహిస్తున్నారు. న్యూయార్క్‌లో ఎక్కువ సంఖ్యలో భారతీయులు, పాకిస్థానీయులు నివసిస్తున్నారు. అందుకే స్టేడియం మొత్తం పూర్తిగా నిండిపోతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఈ నెల 9వ తేదీన జరిగే ఉత్కంఠ భరిత మ్యాచ్ ఒక్కో టికెట్ 2 లక్షల రూపాయలకు విక్రయించడం ఇదో ప్రత్యేకత అయింది.

# ఆరంభం అమెరికా అదరహో!

## వరల్డ్‌కప్ ఫస్ట్ మ్యాచ్ 7 వికెట్ల తేడాతో విజయం

## ఐసిసి టి 20 చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డ్

## ఆతిథ్య దేశ జట్టు చేతిలో చిత్తుగా ఓడిన కెనడా

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్‌న కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ ఆరంభంలో అమెరికా అదరహో అనిపించింది. ఈ ఐసీసీ టోర్నీలో అరంగేట్ర ఎడిషన్‌లో తొలి మ్యాచ్‌లోనే గెలుపొందిన అమెరికా ఈ విజయంతో విశ్వ కప్ ఈవెంట్‌ను మొదలు పెట్టింది. ఇదే సమయంలో తమ అంతర్జాతీయ టీ 20 చరిత్రలో అత్యధిక పరుగుల టార్గెట్‌ను విజయవంతంగా ఛేదించి సరికొత్త రికార్డు సృష్టించింది. కెనడాతో శతాబ్దాలుగా కొనసాగుతున్న వైరంలో పై చేయి సాధించి అమెరికా క్రికెట్ హిస్టరీలోనే ఈ గెలుపును చిరస్మరణీంగా మార్చుకుంది. ఈ తొలి మ్యాచ్‌లో అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దలాస్ వేదికగా ఆతిథ్య అమెరికా జట్టు కెనడాను




చిత్తుగా ఓడించింది. డలాస్‌లోని గ్రాండ్ ప్రైయరీ స్టేడియంలో కెనడాతో జరిగిన టీ 20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన అమెరికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ఓపెనర్, భారత మూలాలు ఉన్న నవనీత్ ధాలివాల్ 61 పరుగులు, నికోలస్ కిర్టాన్ 51 పరుగులు చేసి అర్ధ శతకాలతో మెరవగా, కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్ట పోయి 184 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే ఈ లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే అమెరికా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ స్టీవెన్ టేలర్ డకౌట్ కాగా, కెప్టెన్ మొనాక్ పటేల్ కూడా 16 పరుగలకే నిష్క్రమించాడు. దీంతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా జట్టును వన్‌డౌన్ బ్యాటర్ ఆండ్రీ గౌస్ ఆదుకున్నాడు. 46 బంతులు ఎదుర్కొన్న ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ 7 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 65 పరుగులు సాధించాడు. గౌస్‌కు తోడైన వైస్ కెప్టెన్ అరోన్ జోన్స్ సంచలన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. కేవలం 40 బంతుల్లోనే 4 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో 94 పరుగులు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కోరే అండర్సన్ (3 నాటౌట్)తో కలిసి ఆఖరి వరకూ అజేయంగా నిలిచి సిక్సర్‌తో అమెరికాకు చారిత్రాత్మక గెలుపు అందించాడు. గౌస్, జోన్స్ సుడిగాలి ఇన్నింగ్స్ కారణంగా 17.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన అమెరికా, 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఇక కెనడా బౌలర్లలో కరీమ్ సనా, జెరేమీ గోర్డన్, నిఖజల్ దత్తా చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.




# టి 20 వరల్డ్ కప్‌లో భారత్ అత్యధిక రికార్డులు ఇవే

## 103 ఫోర్లు బాదిన ప్లేయర్‌గా కోహ్లీ

## అత్యధికంగా 23 క్యాచ్‌లతో డివిలియర్స్

ఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా ఆతృతగా ఎదురు చూస్తున్న ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభమైంది. అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో గత రికార్డులను అధికమించి సంచలనాలను సృష్టించాలని టీమిండియా జట్టు పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీన టీమిండియా న్యూయార్కులోని నాసావూ కంట్రీ ఇంటన్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఐర్లాండ్‌తో తలపడనుంది. అలాగే 9వ తేదీన ఇదే స్టేడియంలో దాయాది పాకిస్థాన్ జట్టుతో హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. కాగా ఇప్పటి వరకూ జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో ప్రతీ సీజనులో ఒకదాన్ని మించి మరిన్ని రికార్డులు నమోదవుతున్నాయి. అవి ఏమిటనేది చూస్తే గత టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అత్యధిక ఫోర్లు బాదిన ప్లేయర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. ఇప్పటి వరకూ 103 ఫోర్లు బాదాడు. అతడి తర్వాత స్థానాల్లో వరుసగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 91 పరుగులు, ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ 86 పరుగులతో ఉన్నారు. అలాగే వేగవంతమైన సెంచరీ విషయంలో టీ 20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ వీరుడు క్రిస్ గేల్ అత్యధిక వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. 2016లో ఇంగ్లండ్‌పై అతడు 47 బంతుల్లోనే సెంచరీ బాదాడు. అయితే నమీబియన్ క్రికెటర్ ద్నికోలె లాఫ్టీ ఈటన్ ఈ ఏడాది అద్భుతమైన ఘనత సాధించాడు. అతడు 2024 ఫిబ్రవరిలో నేపాల్‌పై 33 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఇది పురుషుల టీ 20లోనే ఫాస్టెస్ట్ సెంచరీ. దీంతో వరల్డ్ కప్‌లో అందరి కళ్లూ అతడిపైనే ఉండనున్నాయి. అలాగే అత్యధిక క్యాచ్‌లకు సంబంధించి దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీడివిలియర్స్ పేరిట టీ 20ల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకురికార్డు ఉంది. 23 క్యాచ్‌లతో ఉన్న అతడు రికార్డు బ్రేక్ చేయడానికి డేవిడ్ వార్నర్ (21)తో మరో మూడు క్యాచ్‌ల దూరంలో మాత్రమే ఉన్నాడు.

# తైవాన్ ఓపెన్‌లో భారత్‌కు పసిడి

**ఢిల్లీ:** తైవాన్ ఓపెన్‌లో భారత్ పసిడి పతకంతో మెరిసింది. భారత్ యువ జావెలిన్ త్రోయర్ డిపి మను తనదైన చాతుర్యంతో భారత్‌కు స్వర్ణాన్ని సాధించాడు. పురుషుల జావెలిన్‌త్రో ఈ వెంట్‌లో మను బరిసెను 81.58 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలిచిన మను తన ఆఖరి అవకాశంలో



అత్యుత్తమ ప్రదర్శన కనపరిచాడు. తొలుత ఈటెను 78.32 మీటర్లు విరిసిన ఈ 24 ఏండ్ల యువ అథ్లెట్ రౌండ్ రౌండ్‌కూ దూరాన్ని పెంచు కుంటూ పోయాడు. ఈ క్రమంలో తన అత్యు త్తమవ్యక్తిగత ప్రదర్శన అయిన 84.35 మీట ర్లను ఈసారి అందుకోలేకపోయిన మను టాప్‌తో మాత్రం స్వర్ణాన్ని సొంతం చేసుకున్నాడు.

# వరల్డ్ టాప్ 2ను మట్టికరిపించిన భారత్ గ్రాండ్ మాస్టర్

**ఢిల్లీ:** నార్వే క్లాసికల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రికార్డులు బద్దలు కొడుతున్నాడు. నార్వేలో జరుగుతున్న క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం 5వ రౌండ్ పోటీలో ప్రపంచ జాబితాలో సెకండ్ ప్లేస్ ఉన్న గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను




ప్రజ్ఞానంద్ ఓడించాడు. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ అతడిని చిత్తు చేసి మట్టి కరిపించాడు. తాజాగా ఇదే ఛాంపియన్‌షిప్‌లో వరల్డ్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న మాగ్నస్ కార్లసన్‌ను ఓడిండి సంచలనం సృష్టించాడు.

# క్రెడిట్ కార్డులపై కొత్త రూల్స్ ..

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రతి ఒక్కరూ ఏదో సంస్థకు చెందిన క్రెడిట్ కార్డు ఉండేలా చూసుకుంటున్నారు. దానికి వచ్చే రివార్డు పాయింట్లు, ఆఫర్లు, క్యాష్‌బ్యాక్‌ల కారణంగా వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. అయితే వాటిని వినియోగించే ప్రతి ఒక్కరూ ఆ క్రెడిట్‌కార్డులకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేకపోతే నష్ట పోయే అవకాశంఉంది. ఇటీవలచాలా బ్యాంకులు తమ క్రెడిట్‌కార్డులపై నిబంధనలు మార్చాయి.




కొన్ని అప్‌డేట్ చేశాయి. వచ్చే నెల అంటే జూన్ 21నుంచి ఈ బ్యాంకు క్యాష్‌బ్యాక్‌ను నిర్వహించే విధానంలో గణనీయమైన మార్పులు ఉండను న్నాయి. స్విగ్గీ యాప్‌లో క్యాష్‌బ్యాక్ స్విగ్గీ మనీ గా కనిపించే బదులు, ఈ క్యాష్‌బ్యాక్ ఇప్పుడు నేరుగా క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌పై ప్రతిబింబి స్తుంది. అంటే క్యాష్‌బ్యాక్ వచ్చే నెలలో మీ స్టేట్‌మెంట్ బ్యాలెన్స్‌ని తగ్గిస్తుంది. జూన్ 20 వరకు, క్యాష్‌బ్యాక్ మీ స్విగ్గీ యాప్‌లో యధా విధిగా చూపుతుంది. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు క్రెడిట్ కార్డు సేవలను ఉపయోగించే కస్టమర్లకు ఒకశాతం రుసుముతో పాటు వస్తు, సేవల పన్ను యుటిలిటీ బిల్లు సరఛార్జీ అదనంగా ఉంటుంది. ఒకే బిల్లింగ్ సైకిల్‌లో రూ.20వేల కంటే ఎక్కువ ఉంటే యుటిలిటీ బిల్లులను క్రెడిట్ కార్డులపై చేస్తే ఇది వర్తిస్తుంది. ఫస్ట్ ప్రైవేట్ క్రెడిట్ కార్డు, ఎల్ఐసి క్లాసిక్ క్రెడిట్ కార్డు, ఎల్ఐసి సెలెక్ట్ క్రెడిట్ కార్డులు ఈ యుటిలిటీ సర్‌ఛార్జ్ నుంచి మినహాయింపు పొందుతారు. ఎస్ బ్యాంకు వారి క్రెడిట్‌కార్డులలో ప్రైవేట్ రకాన్ని మినహాయించి వివిధ అంశాలను సవరించింది. ఎస్ బ్యాంకు క్రెడిట్ కార్డులలో కొన్నింటిలో ఇంధన కొనుగోళ్లకు సంబంధించిన రుసుములకు సర్దుబాట్లు ఉండవచ్చు. వాటిలో వార్షిక రుసుము తో పాటు జాయినింగ్ ఫీజు రద్దు విష యంలో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ మిన హాయింపునకు అర్హతల విషయంలో మార్పులు ఉండ నున్నాయి. అలాగే ఈ బ్యాంకు క్రెడిట్ కార్డులపై యుటిలిటీ బిల్లు చెల్లింపులకు సంభావ్యంగా కొత్త రుసుము ఉండవచ్చు. బ్యాంకు ఆఫ్ బరోడా జూన్ 26 నుంచి బ్యాంకు ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డులపై ఆలస్య చెల్లింపులను మరింత ఖరీదైనదిగా చేసింది. కస్టమర్‌లు చెల్లింపును కోల్పోయినా లేదా చెల్లించాల్సిన కనీస మొత్తం కంటే ఎక్కువ చెల్లించినా, వారి కి ఎక్కువ ఆలస్య రుసుము విధించబడుతుంది. సకాలంలో చెల్లింపులు చేయ డానికి, అదనపు ఛార్జీలను నివారించడానికి ఈ విధానాన్ని తీసుకొచ్చింది. చెల్లించని బకాయిలపై వడ్డీరేటు కూడా నెలకు 3.49 శాతం నుంచి నెలకు 3.57 శాతానికి పెంచింది.

# ఎన్నికలు, ఆర్బీఐ సమీక్షలే మార్కెట్లకు దిక్సూచి

## పిఎంఐ గణాంకాలు, ఆటో సేల్స్ కూడా కీలకమే

**ముంబై, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, ఆర్బీఐ సమీక్షలే ఈ వారం మార్కెట్లకు దిక్సూచిగా మారనున్నాయి. ఎన్నికల ఫలితాలతో పాటు ఉత్పత్తిరంగం, సేవలరంగ పిఎంఐ గణాంకాలు, ఆర్‌బిఐ ఎంపిసి సమీక్ష వివరాలు వంటివి కీలకంగా మారనున్నాయి. అలాగే యూరోజోన్ గణాంకాలతో పాటు అమెరికా ఉపాధి గణాంకాలు కూడా మరికొంత ప్రభావితం చేస్తాయి. ఆటోమొబైల్ అమ్మకాలు కొంతమేర ఆశాజనకంగా పెరగడంతో జూన్ మొదటి వారంలో ఆటో షేర్లుకూడా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణుల అంచనా. ఈక్విటీ మార్కెట్లు సగటున ఈ వారంలో కొంత మందగించాయి. నాలుగో త్రైమాసిక ఎన్నికల ఫలితాలు కీలకంగా పని చేసాయి. రెండు వారాల పాటు లాభాల్లో నడిచిన ఈక్విటీ మార్కెట్లు ఈ వారంలో కొంత మందగించాయి. నిఫ్టీ కంపెనీలకు ఈ ఆర్థిక ఫలితాలు ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు తమ పోర్టు ఫోలియోలను పటిష్టంగా ఉన్న రంగాలవైపు మళ్లిస్తున్నారు. ఆర్థిక ఫలితాలు భేషుగ్గా ఉన్న కంపెనీలవైపు దృష్టిసారించారు. జిడిపి వృద్ధి గణాంకాలు విడుదల అయ్యాయి. జిడిపి నాలుగో త్రైమాసికంలో 7.8శాతం ఉందని కేంద్రం ప్రకటించింది. పూర్తి కాలానికి 8.2శాతంగా ప్రకటించింది. ఇదే తీరు ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందన్న ధీమాతో ఇన్వెస్టర్లున్నారు. కీలకంగా ఆర్‌బిఐ పాలసీ, పిఎంఐ డేటా, ఆటో అమ్మకాలు వంటివి ఇన్వెస్టర్లకు పెట్టుబడుల పరంగా కొంత




భరోసా ఇస్తాయని జియోజిత్ ఫైనాన్షియల్ హెడ్ వినోద్‌నాయర్ చెపు తున్నారు. గత వారంలో బెంచ్‌మార్క్ సూచీలు అత్యధిక నష్టాలను భర్తీ చేసుకోగలిగాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 42.5 పాయింట్ల ఎగువన ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 75.71 పాయింట్ల ఎగువ న ముగిసింది. మార్కెట్లపరంగా 1978 స్టాక్స్ క్షీణిస్తే 1845 కంపెనీలు పెరి గాయి. మరో 92 కంపెనీలు స్థిరంగా నిలిచాయి.

# వాణిజ్యం

# ఆ లోన్ యాప్స్ యమ డేంజర్

**ముంబై, జూన్ 2:** ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణ విషయంగా మారింది. అలాగే పెరిగిన టెక్నాలజీకారణంగా వివిధయాప్స్ ద్వారా లోన్స్ తీసుకునే వారు కూడా పెరిగారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఇన్ స్టంట్‌లోన్ యాప్‌లు ఆర్థిక అవసరాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని కొంతమంది అనుకుంటున్నారు. యాప్‌లకు పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో ప్రజల అవసరాన్నే అవకాశంగా మార్చుకుని వివిధ యాప్స్ ముందుకు వచ్చాయి. అయితే మంది ఉన్న చోటే చెడు ఉన్నట్లు చాలా మంది ఈ యాప్స్ బారిన పడి మోసపో తున్నారు. కాబట్టి కొన్ని టిప్స్ తెలుసుకోవాలి. చట్టపరమైన ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లు వెబ్‌సైట్, సోషల్ మీడియా ఖాతాల వంటి ఆన్‌లైన్ ఉనికితో పాటు వివిధ ప్లాట్ ఫారమ్స్‌లో ప్రకటనలు ఇస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో లోన్ యాప్‌లు మోసాల బారిన పడకుండా ఉండటానికి, ఎల్లప్పుడూ ధ్రువీకరించిన యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌నకు సంబంధించిన ఇతర వివరాలను అంచనా వేయడానికి ప్రసిద్ధ మీడియా అవుట్‌లెట్‌ల నుంచి సమీక్షల కోసం తనిఖీ చేయడం మంచిది. మీరు లోన్ తీసుకునే యాప్ ఆర్‌బిఐ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌తో భాగస్వామ్యమైందని లేదా నేరుగా ఆర్‌బిఐ నియంత్రణలో ఉందని నిర్ధారించుకోవాలి. ఇలాంటి యాప్‌లు నియంత్రణకు కట్టుబడి ఉంటాయి. రుణదాతకు సంబంధించిన రిజిస్ట్రేషన్ స్థితిని నిర్ధారించడానికి ఆర్‌బిఐ వెబ్‌సైట్‌ను సందర్శించడం ఉత్తమం. లెండింగ్ యాప్‌లు తమ డేటాను యాక్సెస్ చేయడానికి రుణగ్రహీతల నుంచి తప్పనిసరిగా సమ్మతిని పొందాల్సి ఉంటుంది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కెమెరా, మైక్రోఫోన్, లొకేషన్, ఏవైనా ఇతర అవసరమైన సౌకర్యాలతో సహా కెవైసి విధానాల కోసం రుణ యాప్ రుణగ్రహీతల డేటాను ఒకసారి యాక్సెస్ చేయగలదు.




రీ పేమెంట్ నిబంధనలు, వడ్డీరేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు, ఆలస్య చెల్లింపు ఛార్జీలను ముందస్తుగా వెల్లడించే యాప్స్‌లో లోన్ తీసుకోవడం ఉత్తమం. అలాగే ఆర్‌బిఐ ప్రాతినిధ్యం వహించే బ్యాంకులు లేదా ఎన్‌బిఎఫ్‌సి పేరును వెల్లడించడానికి డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫారమ్‌లను తప్పనిసరి చేస్తుంది. ఫిన్‌టెక్ యాప్ లేదా ఇన్‌స్టంట్ లోన్ యాప్ ద్వారా రుణాలను అందించే ఏదైనా ఆర్థిక సంస్థ రుణం మంజూరు చేయడానికి ముందు రుణం తీసుకునే వారికి అన్ని వివరాలను అందించాలి. మంజూరైన రుణం తప్పనిసరిగా ఎలాంటి ఖాతాలతో సంబంధం లేకుండా రుణగ్రహీత బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయాలి.

# కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ ఐపిఒ!

**ముంబై, జూన్ 2:** ప్రభుత్వ రంగ బ్యాంకు కెనరా బ్యాంకు, ఇన్సూరెన్స్ ఆర్మ్ కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 14.50 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా తగ్గించే ప్రతిపాదనను ఆమోదించింది. కెనరా బ్యాంకు తన అనుబంధ సంస్థ కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో బ్యాంకు 14.50 శాతంవాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా స్టాక్ ఎక్ఛేంజీలో లిస్ట్ చేయడానికి ఆమోదం తెలిపినట్లు బ్యాంకు పేర్కొంది. ఇది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఇష్యూ పరిమాణం, సరైన సమయం, ఇష్యూ విధివిధా నాలు నిర్ణీత సమయంలో నిర్ణయిస్తామని బ్యాంకు తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి బ్యాంకు తన బీమా అనుబంధ సంస్థలో 51 శాతం వాటాను కలిగిఉంది. 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి, బీమావిభాగం రూ.113.31 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. మ్యూచువల్‌ఫండ్ సబ్సిడరీ పబ్లిక్‌ను తీసుకోవడం ద్వారా కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో 13శాతం ఈక్విటీ షేర్లను విక్రయించే యోచనలో బ్యాంకుఉంది. ప్రభుత్వ రంగ రుణదాత ఎక్ఛేంజీలకు ఫైలింగ్‌లో ఐపిఒ ద్వారా 13శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత ఐపిఒ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగంనుంచి ఆమోదం పొందాల్సి ఉంటుంది.

Canara HSBC LIFE INSURANCE

# ఫారం-16 లేనిదే ఐటిఆర్ కష్టమే!

**న్యూఢిల్లీ, జూన్ 2:** భారతదేశంలో జీతం పొందే వ్యక్తులతో పాటు నిర్ణీత ఆదాయం దాటిన వారు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం తప్పనిసరిగా అవసరంగా మారింది. ఇలా రిటర్న్ దాఖలు చేసే వారు కచ్చితంగా ఫారమ్ 16 అనే పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. ఫారమ్ 16 అనేది మీ యజమాని ద్వారా జారీచేసే టిడిఎస్ సర్టిఫికేట్‌లా పని చేస్తుంది. ఇది మీ జీతం ఆదాయం, చేసిన తగ్గింపులు, ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసిన మూలం వద్ద పన్ను మినహాయించిన టిడిఎస్ వివరాలను తెలుపుతుంది. అయితే ఉద్యోగులు కచ్చితంగా ఫారమ్-15 గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఫారమ్ 16 అనేది ఐటిఆర్‌ఫైలింగ్ అనుభవం కోసం గోల్డెన్ టిక్కెట్ గా పేర్కొంటూ ఉంటా రు. అయితే ఇది తప్పనిసరి కాదని పలు వురు నిపుణులు చెబుతున్నారు. ఒక ఉద్యోగికి యజమాని జారీ చేసిన ఫారం-16, జీతం, మూలం వద్ద మినహాయించిన పన్ను (టిడిఎస్), ఇతర సంబంధిత సమాచారం వంటి ముఖ్యమైన వివరాలను అందిస్తుంది. లాభదాయకంగా ఉన్నప్పటికీ ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఫారం -16ని కలిగి ఉండడం తప్పనిసరి కాదు. మీరు మీ ఆదాయాలతో పాటు పన్ను చెల్లింపుల కు సంబంధించిన ప్రత్యామ్నాయపత్రాలు,




సంబంధిత డేటాను సమీకరించడం ద్వారా మీ ఐటిఆర్‌ను ఫైల్ చేయడంతో కొనసాగవచ్చు. పేస్లిప్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్‌లు, ఇతర సంబంధిత ఆర్థిక రికార్డులను సేకరించడం ఆదాయం, పన్నులను గణించడంలో సహాయపడుతుంది. అదనంగా సంబంధిత ఆర్థిక సంవత్సరానికి వర్తించే పన్నురేట్లను ధ్రువీకరించడం చాలా అవసరం. పన్ను చెల్లింపుదారులు పన్ను మినహాయింపుల కోసం పెట్టుబడులు, అర్హత ఉన్న ఖర్చుల రికార్డులను నిర్వహించడం అత్యవసరం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) వంటి పథకాలకు విరాళాలు లేదా పన్ను ఆదా చేసే మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడులు ఆదాయపు పన్నుచట్టంలోని సంబంధిత సెక్షన్‌లకింద తగ్గింపులను అందిస్తాయి. ఫారమ్-16 లేని వారికి ఫారమ్ 26ఎఎస్ నుంచి పన్ను సమాచారాన్ని పొంద వచ్చు. ఫారమ్ 26ఎఎస్ ఒక సమగ్ర పన్ను ప్రకటనలా పని చేస్తుంది. పన్ను చెల్లింపుదారు తరపున ప్రభుత్వానికి చెల్లించే అన్ని పన్నులను కలిగి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.